# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక 13, | పేజీలు -12 | మంగళవారం - 11 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ఒక్కరోజే మూడు ఆలయాలకు అంబానీ భారీ విరాళాలు.. తిరుమలకు రూ.100 కోట్లు

రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ భారీ విరాళాలు



2లో

- తిరుమల అన్నప్రసాదం ట్రస్టుకు రూ.100 కోట్ల విరాళం
- 2 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా కొత్త వంటశాల

# బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ

## ఆ పార్టీ వ్యాలిడిటీ పీరియడ్ ముగిసిపోయిందని వ్యాఖ్య

- ★ కేసీఆర్ బాధతో కుమిలిపోతున్నారు... ఆయనను చూస్తుంటే సానుభూతి కలుగుతోంది
- ★ కేసీఆర్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదన్న సీఎం



హైదరాబాద్: బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ అని, దాని వ్యాలిడిటీ పీరియడ్ అయిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను రాజకీయ విమర్శల కోసం ఈ మాటలు చెప్పడం లేదని, ఒకప్పుడు తెలంగాణలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఎలా కనుమరుగైందో బీఆర్ఎస్ పరిస్థితి కూడా అలాగే మారుతుందని జోస్యం చెప్పారు. కేసీఆర్‌తోనే ఆ పార్టీ ప్రస్థానం ముగిసిపోతుందని అన్నారు. కేసీఆర్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని, ఆ బాధతోనే ఆయన ఇంటి నుంచి బయటకు రావడం లేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని ఆ పార్టీ అధినేతగా కేసీఆర్ ఇప్పటివరకు మిగతా.. 2లో



2లో

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్

- మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల బాధ్యతల స్వీకరణ
- కుటుంబ సభ్యులతో కలిసి సచివాలయానికి రాక
- ముస్లిం మత పెద్దల ప్రార్థనల అనంతరం ఛాంబర్‌లో బాధ్యతల స్వీకారం

## ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వక దాడి

### తిరుమల లడ్డూ వివాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు

- ఇది కల్తీ కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిజాలను వెలికితీసిందని వెల్లడి
- చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక
- పవిత్రమైన విషయాలతో ఆడుకున్న వారు భారీ మూల్యం చెల్లించాలన్న లోకేశ్

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందువుల విశ్వాసాలపై జరిగిన ఉద్దేశపూర్వక దాడి అని ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ వ్యవహారంలో నిజాలను బయటపెట్టిందని మిగతా.. 2లో




## భారత్‌కు కొత్త రాయబారిగా సెర్గియో గోర్.. ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న ట్రంప్



2లో

- భారత్‌కు కొత్త అమెరికా రాయబారిగా సెర్గియో గోర్ నియామకం
- ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరుకానున్న అధ్యక్షుడు ట్రంప్
- ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడిగా, కీలక అధికారిగా గుర్తింపు

## నేపాల్, బంగ్లాదేశ్‌లలో... భారత్ చుట్టూ ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

సరిహద్దులకు కొన్నికిలోమీటర్ల దూరంలో ఉగ్రస్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు



- ఆపరేషన్ సిందూర్ తర్వాత వేగవంతమైన కార్యకలాపాలు
- సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచిన నిఘా వర్గాలు

# పవన్ పనితీరు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ మంత్రివర్గ సమావేశం

- ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ.. పవన్ కల్యాణ్ పనితీరును ప్రశంసించిన సీఎం చంద్రబాబు
- మామండూరు అటవీప్రాంతం, ఎర్రచందనం డిపో సందర్శన వివరాలు పంచుకున్న పవన్
- పవన్ చొరవను ప్రత్యేకంగా ప్రస్తావించిన సీఎం చంద్రబాబు
- కేబినెట్ సమావేశంలో 70 అంశాలపై చర్చ
- పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం




అమరావతి: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు, సహచర మంత్రులు ప్రశంసలు కురిపించారు. పవన్ పనితీరు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని అభినందించారు. సోమవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలో జరిగిన క్యాబినెట్ భేటీలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం డిపోను సందర్శించిన వివరాలను పవన్ కల్యాణ్ నేటి మంత్రివర్గ సమావేశంలో పంచుకున్నారు. వైసీపీ నేత పెద్దిరెడ్డి ఆక్రమణలపై ఆధారాలతో వీడియోలు తీయించానని తెలిపారు. సందర్భంగా ఆయన చొరవను, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న తీరును సీఎం ప్రత్యేకంగా అభినందించారు. పట్టుబడిన ఎర్రచందనం దుంగలతో ఏవైనా పరికరాలు మిగతా.. 2లో

# అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

- సీఎం రేవంత్, కేసీఆర్, కేటీఆర్ సంతాపం
- తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం
- ఆయన మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి
- సాహితీ శిఖరం నేలకూలిందని ఆవేదన వ్యక్తం చేసిన సీఎం
- తెలంగాణకు తీరని లోటన్న మాజీ సీఎం కేసీఆర్
- అందెశ్రీ మరణం పట్ల సంతాపం తెలిపిన కేటీఆర్



హైదరాబాద్: ప్రముఖ కవి, తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రూపశిల్పి అందెశ్రీ ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన మరణవార్తతో తెలంగాణ సాహితీ లోకం దిగ్భ్రాంతికి గురైంది. అందెశ్రీ మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిగతా.. 2లో

## అమెరికాలో నారా లోకేశ్ పర్యటన.. సభ కోసం భారీ ప్లానింగ్

### డిసెంబర్ 6న డాలస్‌లో పర్యటించనున్న మంత్రి నారా లోకేశ్

- పదివేల మంది ప్రవాస తెలుగువారితో భారీ సభకు ఏర్పాట్లు
- సభా ఏర్పాట్లపై డాలస్ ఎన్నారై టీడీపీ సభ్యుల సమావేశం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అమెరికాలో పర్యటించనున్నారు. డిసెంబర్ 6వ తేదీన ఆయన డాలస్‌కు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా పదివేల మంది ప్రవాస తెలుగువారితో ఒక భారీ సభను నిర్వహించేందుకు ఎన్నారై మిగతా.. 2లో



2లో

## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

- నకిలీ మద్యం కేసులో ఇప్పటికే జైల్లో ఉన్న జోగి రమేశ్
- ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్న సిఐడీ
- అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో అవకతవకలపై ఆరోపణలు
- పెదన భూముల వ్యవహారంలోనూ అందిన ఫిర్యాదులు
- ఇప్పటికే బెయిల్ కోసం ప్రయత్నిస్తున్న జోగి రమేశ్



2లో

## అందెశ్రీ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందన

- ప్రముఖ కవి అందె శ్రీ మృతిపై ప్రధాని మోదీ సంతాపం
- ఆయన మరణం సాంస్కృతిక, మేధో ప్రపంచానికి తీరని లోటు అని వెల్లడి
- అందె శ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబించాయన్న ప్రధాని
- ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు గొంతుకగా నిలిచారని కితాబు

## తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టులో కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్

- ఎమ్మెల్యేల ఫిరాయింపులపై చర్యలు తీసుకోలేదని ఆరోపణ
- అత్యవసర విచారణ జరపాలని కోరిన బీఆర్ఎస్ న్యాయవాది
- విచారణకు మరింత గడువు కోరిన స్పీకర్ కార్యాలయం



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు మరోసారి సుప్రీంకోర్టుకు చేరాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జాప్యం చేస్తున్నారంటూ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్‌ను దాఖలు చేసింది. గతంలో అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించిన మూడు నెలల గడువులోగా స్పీకర్ నిర్ణయం

### అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...
## సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. విశాఖపట్నాన్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ ప్రాంతంలోని సహజ వనరులు, మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావరణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరిరక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధించడం వంటి కీలక అంశాలు ఉండాలని ఆయన సూచించారు. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణాళికా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వారు తమ విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## రేవంత్ రెడ్డి ఎన్ని డ్రామాలు ఆడినా.. జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటేయాలో ముందే నిర్ణయించుకున్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని నాటకాలు ఆడినా జూబ్లీహిల్స్ ఓటర్లు ఎవరికి ఓటు వేయాలో ముందే నిర్ణయించుకున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్యం, డబ్బును విచ్చలవిడిగా పంపిణీ చేస్తోందని ఆయన ఆరోపించారు. లక్షకు పైగా చీరలు, మిక్సీలను ఓటర్లకు ఎరగా వేస్తోందని అన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని వీడియో, ఫొటోల ఆధారాలను ఎన్నికల సంఘానికి అందజేసినట్లు తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరినట్లు చెప్పారు. సీ-విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు అధికార పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు అన్నారు. అధికార దుర్వినియోగంపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర బలగాలను మోహరించాలని కోరుతూ ఆయా బూత్‌ల వివరాలను సమర్పించినట్లు వెల్లడించారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశా, అంగన్వాడీ వర్కర్లను ఆయా చోట్ల నియమించాలని కోరామని అన్నారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నకిలీ ఓటరు కార్డులు తయారు చేశారని, ఇందుకు సంబంధించిన వీడియోలను ఎన్నికల అధికారికి ఇచ్చినట్లు తెలిపారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం నుంచి హామీ వచ్చినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో రేవంత్ రెడ్డి కాళ్లరిగేలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు

అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు న్యాయపరమైన చిక్కులు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సీఐడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జరిగిన అవకతవకలతో జోగి రమేశ్‌కు సంబంధం ఉన్నట్లు సీఐడీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, కోర్టు రిమాండ్ గడువును పొడిగిస్తుండటంతో ఆయనకు నిరాశే ఎదురవుతోంది. ఈ ఇబ్బందులు చాలవన్నట్లు, ఇప్పుడు భూముల వ్యవహారాలు కూడా ఆయన్ను చుట్టుముడుతున్నాయి. అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని, దీనిలో జోగి రమేశ్ పాత్ర ఉందని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు, పెడనలో జరిగిన భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి కూడా ఆయనపై సీఐడీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు వ్యవహారాలపై కూడా కొత్తగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు నకిలీ మద్యం కేసు, మరోవైపు భూముల అవకతవకల ఆరోపణలతో జోగి రమేశ్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి. అయితే, ఈ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని వారు మండిపడుతున్నారు.

## పవన్ పనితీరు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది

మొదటి పేజి తరువాయి

పట్టుబడిన ఎర్రచందనం దుంగలతో ఏవైనా పరికరాలు చేద్దామని చంద్రబాబు ప్రతిపాదించారు. సోమవారం సుమారు మూడున్నర గంటల పాటు సాగిన ఈ సమావేశంలో దాదాపు 70 అజెండా అంశాలపై కూలంకషంగా చర్చించారు. పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా, వివిధ సంస్థలకు భూముల కేటాయింపుపై సీఆర్‌డీఏ తీసుకున్న నిర్ణయాలను కూడా మంత్రివర్గం సమర్థించింది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు భూ కేటాయింపుల్లో ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు పచ్చజెండా ఊపింది. సమావేశం అనంతరం మంత్రులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు, ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో యంత్రాంగం అద్భుతంగా పనిచేసిందని కొనియాడారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలవడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్) ద్వారా నిరంతరం పర్యవేక్షించడం సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని, ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పేదలందరికీ ఇళ్లు అందించే బాధ్యతను మంత్రులు, ఎమ్మెల్యేలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నివాస స్థలం లేని వారి జాబితాలను సిద్ధం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు.

### అమెరికాలో నారా లోకేశ్ పర్యటన..
## సభ కోసం భారీ ప్లానింగ్

మొదటి పేజి తరువాయి

టీడీపీ విభాగం సన్నాహాలు చేస్తోంది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు డాలస్‌లోని ఎన్నారై టీడీపీ సభ్యులు నిన్న సమావేశమయ్యారు. వంద మందికి పైగా సభ్యులు హాజరైన ఈ భేటీలో, లోకేశ్ సభను విజయవంతం చేసేందుకు ఒక స్పష్టమైన కార్యచరణను రూపొందించారు. సభ నిర్వహణను సజావుగా పూర్తిచేసేందుకు పలు కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమ పర్యవేక్షణ కోసం ఒక స్టీరింగ్ కమిటీని, దానికి అనుబంధంగా భద్రత, భోజనాలు, స్వాగత ఏర్పాట్లు, వేదిక నిర్వహణ వంటి బాధ్యతల కోసం వేర్వేరు కమిటీలను ప్రకటించారు. ఈ కమిటీలలో పనిచేసేందుకు పలువురు సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. సమావేశానికి హాజరు కాలేకపోయిన వారు కూడా కమిటీలలో చేరవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు.

స్టీరింగ్ కమిటీ సభ్యులు వీరే:

సుధీర్ చింతమనేని, చంద్రశేఖర్ కాజా, నవీన్ యర్రంనేని, రామకృష్ణ గుళ్లపల్లి, కిషోర్ చలసాని, లోకేశ్ కొణిదల, దిలీప్ చంద్ర, పూర్ణ గరిమెళ్ల, అమర్ అన్నే, అనిల్ తన్నీరు తదితరులను స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియమించారు.

### తెలంగాణ స్పీకర్‌పై సుప్రీంకోర్టులో
## కోర్టుధిక్కార పిటిషన్ వేసిన కేటీఆర్

స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని, ఇది కోర్టు ఆదేశాలను ధిక్కరించడమేనని పిటిషన్‌లో పేర్కొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తరఫున ఈ పిటిషన్ దాఖలైంది. మరోవైపు, ఎమ్మెల్యేలపై విచారణకు సంబంధించి తమకు మరింత గడువు కావాలని కోరుతూ స్పీకర్ కార్యాలయం సైతం ఇప్పటికే సుప్రీంకోర్టులో అదనపు పిటిషన్ దాఖలు చేయడం గమనార్హం. ఈ క్రమంలో, తమ ధిక్కార పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనాన్ని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది మోహిత్ రావు కోరారు. తమ కేసు విచారణకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చీఫ్ జస్టిస్ గవాయ్... "నేను ఈ నెల 23న పదవీ విరమణ చేస్తున్నాను. ఆ తర్వాత నవంబర్ 24 నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు" అని వ్యాఖ్యానించారు. వాదనలు విన్న అనంతరం, ఈ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారం చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిటిషన్‌తో పాటు స్పీకర్ కార్యాలయం వేసిన అదనపు పిటిషన్‌పై కూడా సోమవారం విచారణ జరగడం ఖాయమైంది.

## కర్ణాటకలో సీఎం మార్పు?.. సిద్ధరామయ్యకు నో అపాయిట్మెంట్

ఢిల్లీ: కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవి మార్పుపై ఊహాగానాలు మళ్లీ ఊపందుకున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్ఠానంతో భేటీ కావాలని ప్రయత్నించినా, కాంగ్రెస్ సీనియర్ నేతలు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తి చేసుకుంటుండగా.. నవంబర్‌లో సీఎం మార్పు జరిగే అవకాశాలపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గత కొన్ని నెలలుగా అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. తాజా పరిణామాల్లో, సిద్ధరామయ్య ఢిల్లీకి వెళ్లినా, పార్టీ పెద్దలు అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం చర్చనీయాంశమైంది. అయినా కూడా, సిద్ధరామయ్య ఢిల్లీలో జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, కర్ణాటకలో జరిగిన ఓ సభలో సిద్ధరామయ్య మాట్లాడుతూ, తన ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం ఉందని, రాబోయే రెండున్నరేళ్లూ తామే అధికారంలో ఉంటామని, తదుపరి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌దే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, సిద్ధరామయ్య శిబిరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ఢిల్లీలో సమావేశమయ్యారు. ఆయన సోదరుడు, కొప్పల్ ఎంపీ రాజశేఖర్ హిట్నాల్ తన నివాసంలో విందు ఏర్పాటు చేశారు. ఇది పేరుకే విందు అయినా.. అంతర్గతంగా సిద్ధరామయ్య బల ప్రదర్శనగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

జూబ్లీహిల్స్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మంగళవారం ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఈసీ అధికారులు సిబ్బందికి ఈవీఎంలను, పోలింగ్ స్టేషన్లను కేటాయించారు. ఎన్నికల సిబ్బంది సాయంత్రం లోగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుంటారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈసారి డ్రోన్ల ద్వారా సెక్యూరిటీ మానిటరింగ్ ఉంటుందని కర్ణన్ తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఒక్కో పోలింగ్ ఏజెంట్ పాస్‌ను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఓటర్లు ఎవరికి పట్టం కడతారో ఈ నెల 14న తేలనుంది.

## బిహార్‌లో పోలింగ్ పర్సంటేజ్‌పై ఉత్కంఠ.. పెరుగుతున్న పోలింగ్ శాతం దేనికి సంకేతం..?

బిహార్: దేశ ప్రజల చూపంతా బిహార్ ఎన్నికల ఫలితాలపైనే ఉన్నాయి. నవంబర్ 6న 121 నియోజకవర్గాలకు జరిగిన తొలిదశ పోలింగ్‌లో రికార్డు స్థాయిలో 64.65శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇదే ఊపులో రెండో విడతలోనూ కొనసాగుతుందా..? అదే ఊపు సాగితే రాష్ట్ర రాజకీయ ముఖచిత్రంలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం, అది ప్రభుత్వాల తలరాతను ఎలా మార్చిందనే దానిపై ప్రస్తుతం ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. 2020 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ శాతం 55.68గా నమోదైంది. మూడు విడతలుగా పోలింగ్ జరిగింది. తొలి విడతలో 71 సీట్లలో పోలింగ్ జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బిహార్‌లో 17 అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. పోలింగ్ శాతం 5కంటే పెరిగినా... తగ్గినా కూడా అధికార మార్పిడి జరిగినట్లు బిహార్ ఎన్నికల చరిత్ర చెబుతోంది. బిహార్‌లో 1951లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. 39.5 శాతం పోలింగ్ నమోదు కాగా, కాంగ్రెస్ గెలిచింది. 1957లో 41.3 శాతం పోలింగ్‌తో కాంగ్రెస్ అధికారం నిలుపుకొంది. 1962లో 44.5 శాతం పోలింగ్‌తో తిరిగి కాంగ్రెస్ గెలిచింది. 1967లో 51.5 శాతం పోలింగ్ జరిగింది. ఆ ప్రకారం 7 శాతం పోలింగ్ పెరిగింది. జన్ క్రాంతి దళ్ సారథ్యంలో కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 1969లో 52.8 శాతంతో అస్థిర ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో 1972లో జరిగిన ఎన్నికల్లో 52.8 శాతం పోలింగ్ జరిగి కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఎమర్జెన్సీ నడిచింది. 1977లో 50.5 శాతం పోలింగ్‌తో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1980లో 57.3 శాతం పోలింగ్ జరిగి తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 1985లో 56.3 శాతం పోలింగ్‌తో కాంగ్రెస్ గెలిచింది. 1990లో 62 శాతం పోలింగ్ జరిగి జనతాదళ్ అధికారంలోకి వచ్చింది. లాలూ ప్రసాద్ ముఖ్యమంత్రి అయ్యారు. 1995లో 61.8 శాతం పోలింగ్ జరిగి ఆర్జేడీ తిరిగి అధికారం నిలబెట్టింది. 2000లో 62.6 శాతం పోలింగ్ జరిగి ఆర్జేడీ పదవిలో కొనసాగింది. 2005 లో 46.5 శాతం పోలింగ్ జరిగి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది రెండుసార్లు ఎన్నికలు జరిగాయి. ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగి రాష్ట్రపతి పాలనకు దారితీస్తే, అక్టోబర్ ఎన్నికల్లో నితీష్ కుమార్ సీఎం అయ్యారు. 2010లో 52.7 శాతం పోలింగ్ జరిగి ఎన్డీయే అధికారం నిలబెట్టుకుంది. 2015లో 56.7 శాతం పోలింగ్ జరిగింది. ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీయూ లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాయి. 2020లో 56.9 శాతం పోలింగ్ జరిగి ఎన్డీయే తిరిగి అధికారంలోకి వచ్చింది.

## బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ

మొదటి పేజి తరువాయి

ప్రజలను కోరకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. "ఆరోగ్య సమస్యల వల్ల ఆయన ప్రచారానికి రాలేకపోవచ్చు. కానీ, కనీసం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఒక ప్రకటన కూడా ఇవ్వడం లేదు. దీన్నిబట్టి కేటీఆర్, హరీశ్‌రావుపై ఆయనకు ఎలాంటి అభిప్రాయం ఉందో అర్థం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు. తన కళ్ల ముందే పార్టీ కూలిపోతుంటే కేసీఆర్ దుఃఖంతో కుమిలిపోతున్నారని, ఆయన్ను ప్రత్యర్థిగా కాకుండా సానుభూతితో చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుని బీజేపీకి అవయవదానం చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ సహకారం వల్లే బీజేపీ 8 సీట్లు గెలుచుకుందని, ఆ సీట్లే నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావడానికి ఉపయోగపడ్డాయని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలైందని కేసీఆర్ కుమార్తె కవితే స్వయంగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. 2004 నుంచి 2014 వరకు కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీయే రైతుల సంక్షేమానికి, హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేసిందని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌కు గోదావరి జలాలు రావడానికి నాటి సీఎల్పీ నేత పీజేఆర్ చేసిన పోరాటమే కారణమని గుర్తుచేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా హైదరాబాద్ మారడానికి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలే పునాది వేశాయన్నారు. ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో సంక్షేమం, అభివృద్ధిని కాంగ్రెస్ సమన్వయం చేసిందని పేర్కొన్నారు. ఈ చరిత్ర కేసీఆర్ చెరిపేస్తే చెరిగిపోయేది కాదన్నారు. ఆనాటి పదేళ్ల కాంగ్రెస్ పాలనను, కేసీఆర్ పదేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

### ఇది కల్తీ కాదు... హిందువుల విశ్వాసంపై
## ఉద్దేశపూర్వక దాడి

మొదటి పేజి తరువాయి

నిజాలను బయటపెట్టిందని లోకేశ్ తెలిపారు. "ఇది కల్తీ కాదు.. హిందువుల విశ్వాసంపై ఉద్దేశపూర్వకంగా చేసిన దాడి. మన నమ్మకాన్ని అపవిత్రం చేసే ప్రయత్నం. ఇది భరతమాత ఆత్మపై జరిగిన నేరం" అని ఆయన అభివర్ణించారు. దోషులు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరని, వారికి కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. పవిత్రమైన విషయాలతో చెలగాటమాడిన వారు తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ఎవరైతే పవిత్రతతో ఆడుకున్నారో వారు తగిన మూల్యం చెల్లించాలి... ఓం నమో వెంకటేశాయ" అని పేర్కొన్నారు.

## అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

మొదటి పేజి తరువాయి

తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**సాహితీ శిఖరం నేలకూలింది: సీఎం రేవంత్ రెడ్డి**

అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని రాసిన సమయంలో ఆయనతో జరిపిన సంభాషణలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందని, స్వరాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

తెలంగాణకు తీరని లోటు: కేసీఆర్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో తన పాటలతో, సాహిత్యంతో అందెశ్రీ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యమ కాలంలో ఆయనతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఆయన మరణం తెలంగాణకు తీరని లోటని పేర్కొన్నారు.

అందెశ్రీ మరణం పట్ల కేటీఆర్ సంతాపం..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం అందెశ్రీ మరణం పట్ల సంతాపం ప్రకటించారు. ఆయన మరణం తెలంగాణ సాహితీ రంగానికి, రాష్ట్రానికి పూడ్చలేని నష్టమని తెలిపారు. శోకసముద్రంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్

హైదరాబాద్: టీమిండియా మాజీ కెప్టెన్, తెలంగాణ మంత్రి అజారుద్దీన్ ఈరోజు తన శాఖల బాధ్యతలు స్వీకరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో, ముస్లిం మత పెద్దల ప్రార్థనల మధ్య ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయనకు కేటాయించిన మైనార్టీల సంక్షేమం, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా అధికారికంగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్‌కు పలువురు అధికారులు, నేతలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. గత నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. రాజ్‌భవన్‌లో ఆయన చేత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. అనంతరం నవంబర్ 4వ తేదీన అజారుద్దీన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ సంక్షేమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను అప్పగించారు. తాజాగా ఆయన ఈ శాఖల బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.

### నేపాల్, బంగ్లాదేశ్‌లలో... భారత్ చుట్టూ
## ఉగ్రవాద విస్తరణకు పాక్ కుట్ర

ఢిల్లీ: భారత్ చుట్టూ ఉగ్రవాదాన్ని విస్తరించేందుకు పాకిస్థాన్ కుట్రలు పన్నుతుందని భారత నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం భారత సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉగ్ర నివాసాలు, శిక్షణ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. బంగ్లాదేశ్, నేపాల్ సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉగ్ర స్థావరాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు భారత ఇంటెలిజెన్స్‌ను ఉటంకిస్తూ ఆంగ్ల మాధ్యమ వార్తా సంస్థలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ కార్యకలాపాలు మరింత వేగవంతమైనట్లు తెలుస్తోంది. ఉగ్రవాద శిక్షణ పొందే వారి కోసం బంగ్లాదేశ్, నేపాల్‌లోని పలు ప్రాంతాల్లో కొత్త శిక్షణ శిబిరాలు, నివాస సముదాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. సరిహద్దులోని రాష్ట్రాల్లో ఇటీవల ఉగ్రవాద సంస్థలకు చెందిన వారిని అరెస్టు చేయగా, వారి విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సరిహద్దు ప్రాంతాల్లో భద్రతను పెంచినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. పొరుగు దేశాల్లో విదేశీ నిధులతో ఏర్పాటవుతున్న పలు ప్రాజెక్టులపై కూడా నిఘా ఉంచినట్లు పేర్కొన్నాయి. లష్కరే తోయిబా, జైష్ ఏ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు నేపాల్‌లో తమ సంస్థలను విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. అల్-ఖైదా, ఐసిస్ గత ఐదు నెలలుగా బంగ్లాదేశ్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాయని తెలిపాయి. ఇందులో భాగంగా పాక్‌లోని పలు ప్రాంతాల నుంచి బంగ్లాదేశ్‌కు, నేపాల్‌కు నిరంతర వలసలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. ఆయా దేశాల్లో ఉగ్రవాద శిబిరాల నిర్మాణాలకు, నిర్వహణకు అవసరమైన నిధులను టర్కీ సమకూరుస్తున్నట్లు సమాచారం. ఢాకాలోని జమాత్-ఈ-ఇస్లామీ కార్యాలయం పునరుద్ధరణకు టర్కీ నిఘా సంస్థ నిధులు సమకూర్చినట్లు కూడా ఈ నిఘా వర్గాలు వెల్లడించాయి.

## ఒక్కరోజే మూడు ఆలయాలకు అంబానీ భారీ విరాళాలు.. తిరుమలకు రూ.100 కోట్లు

ఢిల్లీ: ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఆదివారం ఒక్కరోజే మూడు ప్రముఖ ఆలయాలను సందర్శించి, ప్రజాసేవ కార్యక్రమాల కోసం భారీ విరాళాలు ప్రకటించారు. తిరుమల, కేరళలోని గురువాయూర్, రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాలకు ఆయన రూ.165 కోట్లకు పైగా విరాళాలను ప్రకటించి వార్తల్లో నిలిచారు. వివరాల్లోకి వెళితే... ఆదివారం వేకువజామున సుప్రభాత సేవ అనంతరం ముఖేశ్ అంబానీ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో నిత్యం 2 లక్షల మందికి అన్నప్రసాదాలు తయారు చేసేందుకు వీలుగా, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కొత్త శాటిలైట్ కిచెన్ (వంటశాల) నిర్మాణానికి రూ.100 కోట్లు విరాళంగా ప్రకటించారు. ఈ కొత్త వంటశాలను అన్నప్రసాదం ట్రస్టుకు అంకితం చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమకు లభించిన మహాభాగ్యమని రిలయన్స్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. అనంతరం ఆయన రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయాన్ని సందర్శించారు. అక్కడ భక్తుల సౌకర్యార్థం యాత్రికుల సముదాయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. రానున్న మూడేళ్లలో పూర్తికానున్న ఈ ప్రాజెక్టు కోసం రూ.50 కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా తొలి విడతగా రూ.15 కోట్లను విరాళంగా అందజేశారు. అలాగే కేరళలోని గురువాయూర్ శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి తనవంతు సహాయం ప్రకటించారు. తొలి విడతగా రూ.15 కోట్ల చెక్కును ఆలయ అధికారులకు అందజేశారు. ఒకే రోజు మూడు ఆలయాల్లో అన్నదానం, వసతి, వైద్యం వంటి సేవా కార్యక్రమాలకు అంబానీ భారీగా విరాళాలు ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అందెశ్రీ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందన

ఢిల్లీ: ప్రముఖ కవి, జన వాగ్గేయకారుడు అందె శ్రీ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు అని అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని కార్యాలయం ఆయన సంతాప సందేశాన్ని విడుదల చేసింది. అందె శ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయని మోదీ కొనియాడారు. "అందె శ్రీ మరణం మన సాంస్కృతిక, మేధో ప్రపంచంలో పూడ్చలేని లోటు. ఆయన ఆలోచనలు తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తాయి. ఒక గొప్ప కవి, మేధావి అయిన ఆయన, ప్రజల పోరాటాలకు, ఆకాంక్షలకు, అకుంఠిత స్ఫూర్తికి గొంతుకగా నిలిచారు. ఆయన పదాలకు హృదయాలను కదిలించే శక్తి, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను ఏకం చేసే శక్తి, ప్రజల సాంఘిక హృదయస్పందనకి రూపం ఇచ్చే శక్తి ఉన్నాయి. ఆయన సామాజిక స్పృహను, సాహితీ సౌందర్యంతో మిళితం చేసిన విధానం అద్వితీయం. వారి కుటుంబసభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అంటూ మోదీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

### భారత్‌కు కొత్త రాయబారిగా సెర్గియో గోర్..
## ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న ట్రంప్

ఢిల్లీ: భారత్‌లో అమెరికా కొత్త రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా పాల్గొననున్నారు. సోమవారం జరగనున్న ఈ కార్యక్రమానికి ట్రంప్ హాజరవుతారని వైట్‌హౌస్ ఆదివారం ఒక ఈ-మెయిల్‌లో అధికారికంగా ధ్రువీకరించింది. ట్రంప్‌కు అత్యంత సన్నిహితులలో ఒకరిగా పేరున్న సెర్గియో, ఈ కార్యక్రమం ముగిసిన వెంటనే న్యూఢిల్లీలో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. కేవలం 38 ఏళ్ల వయసున్న సెర్గియో గోర్, భారత్‌లో అమెరికా రాయబారిగా పనిచేయనున్న అత్యంత పిన్న వయస్కుడిగా నిలవనున్నారు. గతంలో ఆయన వైట్‌హౌస్‌లో ప్రెసిడెన్షియల్ పర్సనల్ ఆఫీస్ డైరెక్టర్‌గా సేవలందించారు. ట్రంప్ పరిపాలనలో 4,000కు పైగా కీలక నియామకాలను పర్యవేక్షించిన బృందానికి ఆయన నేతృత్వం వహించారు. గత ఆగస్టులో ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' ద్వారా సెర్గియో నామినేషన్‌ను ప్రకటించారు. "ప్రపంచంలోనే అత్యధిక జనాభా ఉన్న ప్రాంతానికి, నా అజెండాను అమలు చేయగల, నేను పూర్తిగా విశ్వసించే వ్యక్తి ఉండటం ముఖ్యం. సెర్గియో ఒక అద్భుతమైన రాయబారి అవుతారు" అని ట్రంప్ ఆనాడు పేర్కొన్నారు. అక్టోబర్‌లో సెనేట్ ఆమోదం పొందిన తర్వాత సెర్గియో తన ప్రాధాన్యతలను స్పష్టం చేశారు. "భారత్ ఒక వ్యూహాత్మక భాగస్వామి. ఆ దేశ భౌగోళిక స్థానం, ఆర్థిక వృద్ధి, సైనిక సామర్థ్యాలు ఈ ప్రాంతంలో స్థిరత్వానికి మూలస్తంభం వంటివి. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని విస్తరించడం, వాణిజ్యాన్ని పెంపొందించడం, ఇంధన భద్రతను పటిష్ఠం చేయడం నా ప్రధాన లక్ష్యాలు" అని ఆయన తెలిపారు. నియామకం ఖరారైన వెంటనే సెర్గియో భారత్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. అంతకుముందు సెప్టెంబర్‌లో న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల సందర్భంగా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో కూడా ఆయన భేటీ అయ్యారు. ప్రధాని మోదీతో సమావేశం అనంతరం, "రాబోయే నెలల్లో భారత్‌తో మన సంబంధాలు మరింత బలపడతాయి" అని సెర్గియో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయన పదవీకాలంలో ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత పటిష్ఠమవుతుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

### అలా చేయకపోతే.. కంపెనీలు మూసేయాల్సిందే
## దగ్గుమందు మరణాలపై కేంద్రం అల్టిమేటం

ఇంటర్నెట్‌డెస్క్: 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల ఆయా రాష్ట్రాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటన కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఔషధ తయారీదారులకు కేంద్ర ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చింది. జనవరి ఒకటి నాటికి అంతర్జాతీయ ప్రమాణాలు పాటించాలని ఆదేశించింది. లేకపోతే కంపెనీలు మూసుకోవాల్సిందేనని హెచ్చరించింది. ఈ మేరకు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆదేశాలు జారీచేసింది. జనవరి ఒకటి నాటికి ఔషధ తయారీసంస్థలు గ్లోబల్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్‌కు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ తేదీలో ఎలాంటి పొడిగింపులు ఉండవని తేల్చిచెప్పింది. భారత్‌లో తయారైన కొన్ని దగ్గుమందుల వల్ల స్వదేశంతో పాటు విదేశాల్లో పిల్లల మరణాలు సంభవించిన సంగతి తెలిసిందే. భారత్ నుంచి ఎగుమతి అయిన ఈ మందుల వల్ల గాంబియా, ఉజ్బెకిస్థాన్, కామెరూన్ వంటి దేశాల్లో చిన్నారులు మృతి చెందిన ఘటనలు వెలుగుచూశాయి. ప్రభుత్వ నిబంధనల అమలులో నిర్లక్ష్యం, పాత తయారీ విధానాలు అనుసరిస్తోందంటూ భారత్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఔషధ తయారీసంస్థలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా కఠినమైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నట్లు నిర్ధరించుకోవాలి. 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ దగ్గు మందును తమిళనాడు లోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు విచారణాధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని దర్యాప్తులో భాగంగా గుర్తించారు. సరైన తయారీ పద్ధతులు అవలంబించడం లేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. శ్రేసన్ ఫార్మా అనుమతులను తమిళనాడు ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే.

## అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై నిరసన ఆందోళన



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కోర్టు ముందు అంబేద్కర్ విగ్రహం ముందు బీసీల ద్రోహి బీజేపీ యే షెడ్యూల్ 9 లో చేర్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై నిరసన ఆందోళన మహబూబాబాద్ జిల్లా కేద్రంలో తెలంగాణ బిజెపి కేంద్రమంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి పెరుగు కుమార్ డిమాండ్ నేడు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బీసీల నిజమైన ద్రోహి బిజెపి యే అంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్ర బీజేపీ సర్కార్ షెడ్యూల్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్ర బీజేపీ సర్కార్ షెడ్యూల్ 9లో చేర్చి అమలు చేయకుండా తెలంగాణ బీసీ సమాజాన్ని ద్రోహం చేస్తున్నారన్నారు కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండగా తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు తెలంగాణ సమాజం ముందు నాటకాలు ఆడుతూ బీసీలకు ద్రోహం చేస్తున్నారన్నారు ఇంతవరకు రిజర్వేషన్లపై మోడీ దగ్గర మాట్లాడని ఈ బీజేపీ ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్ కిషన్ రెడ్డి దున్నపోతు మీద వర్షం పడ్డట్టే బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బిజెపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు మోడీ వద్దకు బిజెపి ప్రజాప్రతినిధులు ఢిల్లీ వద్దకు వెళ్లి కొట్లాడాలి అన్నారు బీసీలకు మద్దతుగా తెలంగాణ బిజెపి నేతలు రాజీనామా చేసేవరకు బీసీల పోరాటం ఆగదన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇచ్చేవరకు బీసీల పోరాటం ఆగదన్నారు రానున్న కాలంలో రెండు కోట్ల బీసీ జనం మోడీ బిజెపి ప్రభుత్వంపై తిరగబడక తప్పదు అన్నారు ఈ కార్యక్రమంలో బిసి నేతలు రేషపల్లి నవీన్ మేక వీరన్న జలగం ప్రవీణ్ నక్క నాగార్జున గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ నిదిగొండ సత్యం తోట రమేష్ మేక వెంకటేష్ రాజు యాకయ్య వద్ది చరణ్ మారినేని తదితరులు పాల్గొన్నారు మోహన్ రావు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి,

.....జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా:మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లాలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చి సమస్యలు, వినతులు, పరిష్కారం నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ప్రజల సమస్యలను విని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు, కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి పరిష్కార మార్గం దిశగా సూచనలు సలహాలు దరఖాస్తుదారులకు అందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు,మహబూబాబాద్ పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన గుర్రం కృష్ణవేణి తను దివ్యాంగురాలని నిరుద్యోగంతోఆర్థికంగా ఆదుకోవాలని తను ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసి ఉన్నామని ఏదైనా ఉపాధి కల్పించాలని దరఖాస్తు చేసుకున్నారు,దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి చెందిన కొత్తపల్లి మల్లమ్మ, తన భూ సమస్య పరిష్కరించాలని దరఖాస్తు చేశారు, మరిపెడ మండలం బృహన్పూర్ గ్రామానికి చెందిన కోట దామోదర్ రెడ్డి, పంట రుణాన్ని మాఫీ చేయాలని దరఖాస్తు చేసుకున్నారు, పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన ఉమేష్ రెడ్డి తన గ్రామంలో అర్హత లేకున్నా కొంతమంది పెన్షన్లు తీసుకుంటున్నారని అట్టి వాటిని అరికట్టాలని దరఖాస్తు చేశారు,ఇలా తదితర సమస్యలపై ఈ సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు,మొత్తం దరఖాస్తులు (84 )వచ్చాయని వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత విభాగాలకు పంపడం జరిగిందన్నారు,ఈ ప్రజా వాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, వ్యవసాయ శాఖ అధికారులు విజయనిర్మల, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, హార్టికల్చర్ అధికారి జి.మరియన్న, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని సబిత, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీ రామ్ నాయక్, మెప్మా పిడి విజయ, ఎంప్లాయిమెంట్ అధికారిని రజిత, కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, వివిధ మండలాల డిప్యూటీ తాసిల్దారులు, మున్సిపల్ మేనేజర్లు, సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## బయ్యారం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలి

.....ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు




లోకల్ గైడ్ ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ బయ్యారం మండల నాలుగో మహాసభకు నిర్వహణలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నేతల డిమాండ్ చేశారు మరియు బయ్యారం మండలం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది 12 మందితో ఎస్.ఎఫ్.ఐ నూతన మండల కమిటీ, అధ్యక్ష,కార్యదర్శులుగా గోపిచంద్ ,నిఖిల్ ఎన్నికఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ బయ్యారం మండల ఇన్చార్జ్ గుండ్ల రాకేష్, జిల్లా నాయకులు కొడవండ్ల ఉదయ్ మండల నాయకులు వినయ్,ప్రకాశ్,ముఖేష్,అవినాస్,యాకన్న తదితరులు పాల్గొన్నారు

## పదవి పోయినా, ప్రజల పట్ల ప్రేమ మాత్రం యథాతథం

–తెల్లాపూర్ మున్సిపల్ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెల్లాపూర్ హెూదా పోయినా బాధ్యత పోదు, ప్రజల పిలుపు వినిపిస్తే చేతులు కట్టుకొని కూర్చోలేను అని తెల్లాపూర్ మాజీ సర్పంచ్ మల్లెపల్లి సోమీరెడ్డి తెలిపారు. తెల్లాపూర్, నల్లగండ్ల (రేడియల్ రోడ్ 7) మార్గంలో సీసీ రోడ్ను తన సొంత నిధులతో నిర్మించడమే తనకు భాగ్యమని చెప్పారు. ఇంతకు ముందు న్యూ ఎమ్ఐజీ నుండి సీఐఎస్ఎఫ్ వరకు సీసీ రోడ్ వేయించిన విషయం గుర్తు చేశారు. ప్రజల సౌకర్యం కోసం మరోసారి అదే నిబద్ధతతో ముందుకొచ్చానని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఈ చిన్న రహదారిలో 45 నిమిషాలపాటు ప్రజలు ట్రాఫిక్లో ఇరుక్కు పోతున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం చూస్తూ ఉండలేక పోయాను. తెల్లాపూర్ నుంచి ముప్పై నలభై మంది ప్రజలు నన్ను సంప్రదించగా, వారి స్వరం నా చెవుల్లో కాదు, నా హృదయంలో మార్మోగింది. అందుకే ఇది నా కర్తవ్యమని భావించాను అని అన్నారు. స్వార్థం కోసం కాదు, సేవ కోసం పని చేస్తున్నాను. అధికారంలో ఉన్నప్పుడే కాదు, ప్రజల హృదయంలో ఉన్నప్పుడే నిజమైన నాయకత్వం అని మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి సోమిరెడ్డి స్పష్టం చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

–గుర్తింపు కోసం పోలీసులు విజ్ఞప్తి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల లింగంపల్లి రైల్వే స్టేషన్ 6వ ప్లాట్ఫాం సమీపంలో నవంబర్ 9న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు 100 డయల్ ద్వారా స్పందించి అతడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ ఉదయం మృతి చెందాడు. అతను భిక్షాటన చేసే వ్యక్తిలా కనిపిస్తున్నాడు. ఎవరికైనా ఈ వ్యక్తి గురించి సమాచారం ఉంటే చందానగర్ పోలీసు స్టేషన్ ఎస్ఎచ్ఓకు తెలియజేయగలని విజ్ఞప్తి. సంప్రదించవలసిన ఫోన్ నంబర్ల 9490617118, 8712663184.

## డాక్టర్ అందెశ్రీ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన-

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు రవీందర్ యాదవ్ ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ గీత రచయిత డాక్టర్ అందెశ్రీ అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే "జయ జయ హే తెలంగాణ" గీతంతో కోట్లాది ప్రజల హృదయా లను తాకిన మహానుభావు డు డాక్టర్ అందెశ్రీ ప్రస్థానం రాష్ట్ర ప్రజలందరినీ శోకసముద్రంలో ముంచేసింద ని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. అందెశ్రీ కేవలం కవి మాత్రమే కాదు, తెలంగాణ సంస్కృతికి ప్రతీక, భాషకు బలం, ప్రజల మనసుకు అద్దం పట్టిన వ్యక్తి అని, ఆయన రచనలు తెలంగాణ అస్మితను, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాయని అభిప్రాయ పడ్డారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగిన సమయంలో అందెశ్రీ పద్యాలు, గీతాలు ప్రజలలో ఉత్సాహం నింపి, ఉద్యమానికి ఆధ్యాత్మిక శక్తినిచ్చాయని గుర్తుచేశారు. ఆయన గళం, ఆయన రచనలు ప్రజలలో తెలంగాణ భావజాలాన్ని మరింత బలపరిచాయని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. అందెశ్రీ మరణం సాహిత్య ప్రపంచానికి మాత్రమే కాదు, తెలంగాణ రాష్ట్రానికి కూడా తీరని లోటని అన్నారు. ఆయన వంటి సృజనాత్మక వ్యక్తిత్వాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు. సాహిత్యం, సంస్కృతి, కవిత్వం, గీతరచనల ద్వారా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అందెశ్రీ అని పేర్కొన్నారు. తెలంగాణ భాషా మాధుర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తిగా ఆయన ఎప్పటికీ గుర్తుంచు కుంటామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి అందెశ్రీ కవిత్వం మూలా ధారమని ఆయన అభివర్ణించారు. ఆయన మరణం వ్యక్తిగతంగా తనకూ పెద్ద దెబ్బ అని రవీందర్ యాదవ్ తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఈ తీవ్రమైన విషాదాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.డాక్టర్ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తెలంగాణ సాహిత్య చరిత్రలో అందెశ్రీ పేరు చిరస్మరణీయంగా నిలిచిపోతుందని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

## బీరంగూడలో వైభవంగా కార్తీక సోమవారం

-భక్తుల రద్దీ, ప్రత్యేక అభిషేకాలు, రుద్రహెూమం, మహా అన్నదానం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీ చాలా ఉన్నందున తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, మృత్యుంజయ సహిత శ్రీ రుద్రహెూమాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు, కమిటీ సభ్యులు, భక్తులు హెూమంలో పాల్గొని పూర్ణాహుతి సమర్పించారు.తదుపరి ఆలయ ప్రాంగణం లోని అన్నదాన సత్రంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు.కార్తీక సోమవారం సందర్భంగా భక్తులు ఆలయ మండపంలో దీపాలను వెలిగిస్తూ స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

## గణితంలో డాక్టర్ స్వప్న దాచేపల్లికి పీహెచ్డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని స్వప్న దాచేపల్లి డాక్టరేట్ కు అర్హత సాధించారు. మైక్రోపోలార్, నానో ఫ్లూయిడ్ సమస్యలపై వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణ యొక్క గణన పరిష్కారాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.గోవర్ధన్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వప్న అసాధారణ పరిశోధన గణిత శాస్త్ర రంగానికి, ముఖ్యంగా సంక్లిష్ట ద్రవ ప్రవాహ వ్యవస్థల కోసం గణన పద్ధతులను అభివృద్ధి చేయడంలో గణనీయమైన కృషిని సూచిస్తోందన్నారు. పారిశ్రామిక ప్రక్రియలు, బయోమెడికల్ ఇంజనీరింగ్, థర్మల్ మేనేజ్మెంట్ సిస్టమ్ లలో సంభావ్య అనువర్తనాలతో మైక్రోపోలార్, నానోఫ్లూయిడ్ల ప్రవర్తనపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుందని తెలియజేశారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. గీతం విద్యా నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన సంస్కృతిని పెంపొందించడమే గాక, ఈ విజయం భవిష్యత్తు పరిశోధకులను పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.

## వృత్యంతర శిక్షణ తోఉద్యోగావకాశాలు.....డీఐఈఓ

ఆన్ జాబ్ శిక్షణా కేంద్రాల తనిఖీ

జిలా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):ఇంటర్మీడియట్ ఒకేషనల్ జూనియర్ కళాశాలల్లో నిర్వహించబడే ఆన్ జాబ్ ట్రైనింగ్(ఓజేటీ) ద్వారా ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని జిలా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. సోమవారం నాడు వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి, నర్సంపేట మండలాల్లోని ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆన్ జాబ్ ట్రైనింగ్ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థుల హాజరు, వారి రోజువారీ నేర్చుకునే రికార్డులను పరిశీలించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ఒకేషనల్ విద్యార్థులు రెండు నెలల పాటు తప్పనిసరిగా వృత్యంతర శిక్షణ పొందాలని, వారి అనుభవాలను, రికార్డులను పరిశీలించి 100 మార్కులు కేటాయిస్తున్నారని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను సొంతం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఒకేషనల్ కళాశాలలు తమ విద్యార్థులను వృత్తి విద్యలో రాణించేలా కృషి చేయాలని, వారికి తగు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. డీఐఈఓ పర్యటనలో కళాశాల ప్రిన్సిపాళ్లు మనోహర్, సరిత కార్యాలయ సిబ్బంది కొలంబో తదితరులు పాల్గొన్నారు.



## మైత్రి నగర్ ఫేస్ 3 పార్క్ అభివృద్ధి కోరిన స్థానికులు

–అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన..మిద్దెల




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ ఫేస్–3 పార్క్ పరిస్థితిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. పార్క్లో ఇటీవల అధికారులు రెయిన్ వాటర్ (స్టోర్మ్) డ్రెయిన్ నిర్మించినప్పటికీ, దానిని ఓపెన్గా వదిలేయడంతో పాటు తవ్విన మట్టిని పార్క్లోనే వదిలిపెట్టారు.దీని వలన పార్క్లో చెత్త, మట్టి పేరుకుపోయి వాకింగ్ ట్రాక్ పూర్తిగా మూసుకు పోయింది. చిన్నపిల్లలు ఆడుకోవడానికి, వృద్ధులు నడవడానికి కూడా సౌకర్యం లేకుండా మారింది. పట్టణ ప్రాంతంలో విలువైన స్థలాన్ని ప్రజల అవసరాల కోసం పార్క్గా వదిలినప్పటికీ, ఇప్పుడు అది నిర్లక్ష్యానికి గురవుతోందని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ.. మైత్రి నగర్ ఫేస్–3 పార్క్లో తవ్విన మట్టిని వెంటనే తొలగించి, స్టోర్మ్ డ్రెయిన్ను సురక్షితంగా కవర్ చేయాలి, పార్క్ను వాకింగ్ ట్రాక్, బెంచీలు, పిల్లల ఆట స్థలాలతో అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, పౌరుల శ్రేయస్సు దృష్ట్యా అధికారు లు తక్షణ చర్యలు తీసుకుని ఈ పార్క్ను శుభ్రంగా, ఉపయోగకరంగా మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు దృష్టి కేంద్రీకరించాలి.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ఆమె ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు.పిర్యాదుపై చర్యలు తీసుకున్నట్లైతే సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయ్యనికి తెలియజేయాలని ఆమె కోరారు.ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా కేంద్రం నుండి కింది స్థాయివరకు జాప్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 94 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 31 ఫిర్యాదులు,రెవిన్యూ శాఖకు 63 ఫిర్యాదులు వచ్చాయి. ఈ రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ,ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదుళ్లను స్వీకరించారు.

## యాంటీ ర్యాగింగ్ పై ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు.

ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ .

యాంటీ ర్యాగింగ్ కమిటీ, ఎప్పటికప్పుడు మీటింగ్స్ నిర్వహించి విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి.



నల్లగొండ. (లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)నల్లగొండ పట్టణ కేంద్రంలో మెడికల్ కాలేజ్లో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులో జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, "ర్యాగింగ్ అనే విష సంస్కృతికి



దూరంగా ఉండాలి" అని, తమ తోటి విద్యార్థులతో సోదరభావంతో మెల్గొనాలని, సీనియర్లు, జూనియర్లు అని బేధం వీడనాడుతూ, "నేటి సీనియర్లు ఒకప్పుడు జూనియర్లు" అనే విషయం మరచిపోవద్దు" అని అన్నారు. తోటి విద్యార్థులపై ర్యాగింగ్కు పాల్పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ప్రొహిబిషన్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం, ర్యాగింగ్కు పాల్పడితే ఒకసారి కేసు నమోదైతే, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని చెప్పారు.ర్యాగింగ్ అనగా వ్యక్తులను, మానసికంగా లేదా శారీరకంగా అవమానపరచడం, భయపెట్టడం, భయం కలిగేటట్లు చేయడం, వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం, కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. సరదా కోసం చేసే ర్యాగింగ్ వల్ల అనర్థాలు జరుగుతాయని, చట్టాలు కూడా చాలా పటిష్టంగా ఉన్నాయని, ర్యాగింగ్ చేస్తే కేసులు నమోదు చేయబడతాయని చెప్తూ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తూ "ర్యాగింగ్ అనే భూతాన్ని కళాశాల నుండి తరిమేయాలని" సూచించారు.ఎంతో కష్టపడి చదివి మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకొని ర్యాగింగ్ అనే క్షణిక పాశవిక ఆనందానికి చేస్తే, కేసులు నమోదై, జైలు కి వెళ్తే వారి తల్లిదండ్రులు ఎంత బాధపడతారో కూడా గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్కు పాల్పడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్గొండ కె శివరాం రెడ్డి, ఎస్బి సిఐ రాము,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు అరెస్ట్...

4క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామం వద్ద జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడిలో పిడిఎస్ బియ్యం రవాణా చేస్తున్న జునుగారి సంజీవ్,చెండే మహేష్,కొట్రంగి రామయ్య అనే వ్యక్తులను అరెస్టు చేసి,4క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం,3ఎక్సెల్ బైక్ లను స్వాధీనం చేసుకుని,నిందితులను చింతలమానేపల్లి పోలీస్స్టేషన్ లో అప్పగించారు.ఈ సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్,ఎస్ఐ రాజు కంధూరి,కానిస్టేబుల్ లు మహ్మద్,విజయ్,రమేష్,హెూంగార్డు శేఖర్ లు పాల్గొన్నారు.

# పత్తి రైతును గోడు గోడున ఏడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వ అణాలోచిత నిర్ణయాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకుని, రాష్ట్ర పత్తి రైతులను కాపాడాలి.

ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్.

నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు దెబ్బతిన్న

పత్తి పంటను ప్రదర్శిస్తూ పి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా.

నల్లగొండ (లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)."మెంథా లాంటి అత్యంత ప్రమాదకరమైన తుఫాన్లతో




పాటు దీర్ఘకాలంగా కురిసిన వర్షాల వల్ల పత్తి పంట విపరీతంగా దెబ్బతిని రైతులు వలవల ఏడుస్తున్న తరుణంలో... కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సిసిఐ అనాలోచిత నిర్ణయాలు రైతులను గోడుగోడున విలపింప చేస్తున్నాయని, వీటిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకుని రాష్ట్ర పత్తి రైతాంగాన్ని కాపాడాలని" ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి డిమాండ్ చేశారు.వర్షాలకు, తుఫానులకు దెబ్బతిన్న పత్తి పంట చెట్లతో ఈరోజు పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముందు పి ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో పత్తి రైతులు ధర్నా నిర్వహించారు." రైతులకు మరియు కౌలు రైతులకు కిసాన్ యోజన యాప్ కింద పెట్టిన స్లాట్ సిస్టం నిరుపయోగ కరంగా ఉన్నందున దానిని వెంటనే దానిని వెంటనే రద్దు చేయాలి. ఎకరానికి 7 క్వింటాళ్లు కాకుండా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలి. తేమశాతాన్ని 8 శాతం నుండి 12 శాతం వరకు పెంచి 10 వేల రూపాయల వరకు మద్దతు ధర ఇవ్వాలి. రంగు మారిన, నాణ్యత లోపించిన ధాన్యాన్ని ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారో... పత్తి పంటను కూడా కేంద్ర ప్రభుత్వానికి చెందిన సిసిఐ అదే విధంగా కొనుగోలు చేయాలి.కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్కు అన్ని పత్తి మిల్లులో సిసిఐ తేమ సరిగ్గా నే ఉన్న కూడా నాణ్యత లేదని రిజెక్ట్ చేస్తున్నారని, ఆ విధంగా రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని మిల్లులకు ఆదేశాలను జారీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో ప్రజా పోరాట సమితి జిల్లా నాయకులు నాగిల్ల యాదయ్య, ఉయ్యాల లింగస్వామి గౌడ్, సోమ రామిరెడ్డి, తోకల రవీందర్ రెడ్డి, సోమ చంద్రారెడ్డి, వరకాంతం ప్రతాపరెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, కడారి బిక్షం యాదవ్, సోమ లింగారెడ్డి, గాదే శ్రీహరి, ఉంద్రాతి కృష్ణ, బోయ సృజన్ భరద్వాజ, ఎన్నమల్ల శివ లతోపాటు అనేకమంది పత్తి రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల ప్రజా పాలనలో సీఎం తో సాధ్యమైంది

- మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే.

గట్టు, లోకల్ గైడ్ :గద్వాల నియోజకవర్గం గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామంలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం





వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను 5 లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగిందన్నారు. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులతో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినదని, 1500లకు పైగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, పి ఏ సీ ఎస్ ఛైర్మన్ వెంకటేష్, నాయకులు మధుసూదన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపుల్లో ఎమ్మెల్యేను బదనాం చేస్తున్నారు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొంతమంది దళారులు కాంగ్రెస్ నాయకులం అంటు వారి పబ్బం గడుపుకోవడానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను బద్నాం చేస్తున్నారని పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం సీనియర్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బెల్లంపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని వైరల్ అవుతున్న అవినీతిపై ఎమ్మెల్యే కు ఎలాంటి సంబంధం లేదని అన్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీలోనే కాకుండా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో కూడా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవినీతి చోటు చేసుకోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో ఉన్న 34వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ ఇవ్వడంలో అవినీతి జరిగిందని,అన్ని వార్డులకు సమానంగా ఇవ్వలేదని,కొన్ని వార్డులకైతే మొత్తానికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదని ఇందుకు ప్రధాన కారణం పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఈ విషయంలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తిగా పేదవాళ్లకు చెందాలి కానీ,వీటిపై కూడా పలు ఆరోపణలు రావడం బాధాకరం అని,కాంగ్రెస్ కు చెందిన కొంతమంది నాయకులు 3లక్షలు రూపాయలు ఇస్తేనే డబుల్ బెడ్ రూం ఇండ్లు అలాట్మెంట్ చేయిస్తామని చెప్పడం,జిల్లా అధ్యక్ష పదవికి కూడా డబ్బులు ఇస్తేనే వస్తుందని మాట్లాడడం వలన ప్రజల్లో పార్టీ బదనామవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.పార్టీ పేరు చెప్పుకొని పబ్బం గడుపుకుంటున్న వ్యక్తులపై అధిష్టానం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పట్టణంలో రోడ్డు వెడల్పు చేయాలని నిర్ణయించడం అభివృద్ధిలో భాగమని కానీ ముందుగా చిరు వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా చిరు వ్యాపారస్తులను రోడ్డున పడేశారని,దీంతో వారి కుటుంబాలు ఉపాధి కోల్పోయాయని అన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే జోక్యం చేసుకోని చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని కోరారు.వాస్తవాలను తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు పేద ప్రజలకు న్యాయం చేయాలని,10రోజుల్లో ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని లేనియెడల పేదప్రజల పక్షాన బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు మత్తమారి సూరిబాబు.గెల్లి జయరాం యాదవ్,సిలువేరి సత్యనారాయణ,మహమ్మద్ అఫ్జల్,మేకల శ్రీనివాస్,పోతరాజుల శ్రీనివాస్,మత్తమారి శ్రీనివాస్,అన్వర్ ఖాన్,మంతెన మల్లేష్,మంతెన కొమురయ్య,బర్రె మధురయ్య,మహమ్మద్ ఓజీయార్,మహమ్మద్ రషీద్,ఆరేపల్లి రాజయ్య,రవి,బషీర్,మత్తమరి రాయమల్లు,ఆడెపు మహేష్,బైరి శ్రీనివాస్,పీక లక్ష్మణ్,పోషన్న,జంజిరాల మనోహర్,గంధం రమేష్,బాబురావు,బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# కవి అందెశ్రీ మృతి పట్ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి.

నల్లగొండ ( లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయహే తెలంగాణ" రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ గారి అకాల మరణం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాలు %ర% సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అందెశ్రీ తనకు అత్యంత ఆప్తుడని, ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తాను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు.స్వరాష్ట్ర సాధనలో, తెలంగాణ ప్రజల్లో జాతీయ చైతన్యం రగిల్చడంలో అందెశ్రీ కృషి చిరస్మరణీయమని తెలిపారు.ఆయన సాహిత్య సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ వనానికి,



సమాజానికి తీరని లోటుగా పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు..

# ప్రజాకవి అందెశ్రీ కి నివాళులు అర్పించిన సరిత



గద్వాల, లోకల్ గైడ్ :లాలాపేటలోని ప్రొ.జయశంకర్ ఇండోర్ స్టేడియంలో అందెశ్రీ పార్థివదేహానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా కళలకు, ఉద్యమాలకు వారు చేసిన సేవలు మరుపురానివన్నారు. 'జయ జయహే తెలంగాణ' గీతం ఉన్నంతకాలం అందెశ్రీ మన గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోతారన్న సరిత అన్నారు. ఆమె వెంట యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజావాణిలో 29 ఫిర్యాదులు స్వీకరణ

-అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై మరింత శ్రద్ధ

-చూపాలని సూచించిన కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 29 ఫిర్యాదులు అందాయి. వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ సి. నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి వేదిక ఎంతో ప్రభావవంతమైందని పేర్కొన్నారు. అధికారులు ప్రజల ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలి అని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 13 ఫిర్యాదులు, ఇతర శాఖలకు 16 ఫిర్యాదులు, మొత్తం 29 వినతులు అందాయి. సంక్షేమ హాస్టల్స్, గురుకులాలలో నాణ్యమైన ఆహారం అందించాలి. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్, గురుకులా లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ఆహార నాణ్యత పై ఎట్టి పరిస్థితులలోనూ రాజీ పడరాదని స్పష్టం చేశారు.బాల్యవివాహాలను అరికట్టేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రజలలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ఈ సందర్భంగా కలెక్టర్



బాల్యవివాహాలను ఆపండి అనే పోస్టర్‌ను విడుదల చేశారు. పత్తి, వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలిరైతుల సౌకర్యార్థం పత్తి, వరి కొనుగోలు కేంద్రాలను ఎక్కడా ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు అందే శ్రీ అకాల మరణం పట్ల సంతాపం.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ (లోకల్ గడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రముఖ ప్రజాగాయకుడు అందెశ్రీ అకాల మరణం పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు . అందెశ్రీ ని కోల్పోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తీరని లోటని ఆయన తెలిపారు. ఆయన తన రచనల ద్వారా సమాజంలో చైతన్యం కలిగించారని సుఖేందర్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ" ను రాసిన అందెశ్రీ మరణంతో సాహితీ లోకం శోకంలో ఉందన్నారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సానుభూతి వ్యక్తం చేశారు .

# వైభవంగా భవాని మాత రథోత్సవం



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల కేంద్రంలో ఆదివారం రాత్రి భవాని మాత రథోత్సవ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. అంతకు ముందు ఆలయంలో భవాని మాత మూల విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు, పుష్పాలంకరణ, వెండి ఆభరణాల తొడగింపు, నైవేద్యల సమర్పణలు జరిగాయి. రాత్రి మహా కుంభ అభిషేకం, ఉత్సవ మూర్తికి ప్రత్యేక పూజ, పల్లకి సేవ తదితర కార్యక్రమం జరిపించారు. అర్ధ రాత్రి అనంతరం అమ్మ వారి ఉత్సవ మూర్తిని రథంలో ప్రతిష్టించి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఊరేగించారు. గట్టుతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎస్ఐ. కే టీ మల్లేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు పెద్ద అంబూస తదితరులు పాల్గొన్నారు.

# ఎంజి యూనివర్సిటీలో ఏబీవీపీ సభ్యత నమోదు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షులు హనుమాన్ మాట్లాడుతూ...గత 76 సంవత్సరాల నుండి జాతీయ పునర్నిర్మాణమే ధ్యేయంగా సమాజంలోని యువతలో దేశభక్తి,జాతీయ భావం నింపడంలో విద్యార్థి పరిషత్ ముందుందని వారన్నారు.ఎల్లప్పుడూ విద్యార్థి సమస్యలు పరిష్కరించడంలో,విద్యార్థుల శ్రేయస్సే ధ్యేయంగా ఎబివిపి ముందుండి పోరాడుతుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి మోహన్,యూనివర్సిటీస్ కో-కన్వీనర్ మౌనేష్,ఉపాధ్యక్షులు విజయ్,సంపత్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలులో నిబంధనలు పాటించని అధికరులు



లక్షెట్టిపేట :లోకల్ గైడ్లక్షెట్టిపేట, నవంబర్ 10: ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి అమ్ముకునే అవకాశం లేకపోవడంతో అన్నదాతలు ఆవేదనకు గురవుతున్నారు. తాము చస్తే గాని పత్తిని కొనుగోలు చేయరా? ఇక్కడే ఆత్మహత్య చేసుకోవాలా? అని తమ దయనీయ పరిస్థితిని పట్టించుకునే వారే లేరంటూ మండిపడుతున్నారు. వాతావరణ ఆకస్మిక మార్పుల వలన తేమ ఏర్పడితే దానికి అన్నదాతను బలి చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్ధతు ధర కాకపోయినా కనీస రేటు ఎందుకు ఇవ్వడం లేదని ఆక్రోశం వెళ్ళగక్కుతున్నారు.ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వర్షానికి తడిసిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని, తేమ శాతాన్ని బట్టి రైతులకు సరైన న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. కానీ సీసీఐ అధికారులు రైతులను అధిక తేమ పేరుతో వేధిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

## బారులు తీరిన వాహనాలు...

గత కొన్నిరోజులుగా రైతులు మిల్లుకు తీసుకువచ్చిన పత్తిని అధిక తేమ పేరుతో తూకం వేయకపోవడంతో రోడ్డు పొడవునా పత్తి లోడ్ వాహనాలు బారులు తీరాయి. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన రైతులకు వ్యాన్ కిరాయి, వేచి ఉండే సమయం, కూలీని భరించడం తడిసిమోపెడు అవుతోంది. ఒకవైపు కొనుగోలు చేయకు మరో వైపు తమ నెంబర్ ఎప్పుడూ వస్తుందో తెలియక రైతన్నలు ఆకలి దప్పులతో మిల్లు వద్దనే పడిగాపులు కాస్తున్నారు.ఇదిలా ఉండగా తమ కంటే వెనుక వచ్చిన నెంబర్ లకు అధికారులు కాంటా చేస్తున్నారని, దళారుల ప్రమేయంతో ఇలా జరుగుతుందని ఆరోపిస్తున్నారు.

## మద్ధతు ధర పై పట్టింపేది??

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉంటే రూ. 8110 చొప్పున క్వింటాల్ కు చెల్లించాలి. ఒకవేళ తేమ శాతం 14 నుంచి 16 మధ్యలో ఉంటే అసలు సీసీఐ అధికారులు తమను పట్టించుకోవడం లేదని, ఒక వైపు వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ లు 12 కంటే తేమ శాతం ఎక్కువ ఉంటే కూడా కొనుగోలు చేయాలని చెప్పారని రైతులు అంటున్నారు. మంత్రి, కలెక్టర్ మాటలు ఆచరణలో ఎక్కడ కనిపించడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు దళారుల వలన 13 నుంచి 16 శాతం తేమ ఉందని, పత్తిని కొనుగోలు చేయమని చెప్పడంతో రైతులు బయట ప్రైవేట్ వ్యక్తులకు రూ. 6000 నుంచి రూ. 6500 వరకు తప్పనిసరి పరిస్థితిలో అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులకు అండగా నిలువాల్సిన సీసీఐ అధికారులు తమను పట్టించుకోవడం లేదని, పైగా ప్రైవేట్ వ్యక్తుల పత్తి కొనుగోలుకు సహకరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా కొందరు రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన వ్యక్తులు తెచ్చిన పత్తిని వెంటనే తూకం వేసి, సీసీఐ అధికారులు మిగతా రైతులను పడిగాపులు కాసేలా చేస్తున్నారని కొందరు రైతులు బాహాటంగా విమర్శిస్తున్నారు.తమకు చదువు రాకపోవడంతో తేమకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేయకుండానే సంతకం చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నట్లు మీడియాకు తెలిపారు. కాగా,ఈ విషయమై మార్కెట్ కమిటీ కార్యదర్శి రాజేశ్వర్ ను వివరణ కోరగా, కేవలం కొనుగోలు కేంద్రం ఓపెనింగ్ రోజు మాత్రమే తేమ శాతం 12 కంటే ఎక్కువ ఉంటే కూడా కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.ఇప్పుడు అలా కొనుగోలు చేయలేమని వెల్లడించారు. రైతులు ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు.

# అందె శ్రీ ఆకస్మిక మరణానికి సిపిఐఎం సంతాపాన్ని ప్రకటించింది.

సిపిఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి.



నల్లగొండ. ( లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి).ప్రముఖ కవి గీత రచయిత అందె శ్రీ ఆకస్మిక మరణం పట్ల సిపిఐఎం నల్లగొండ జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుంది అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి తెలిపారు . సోమవారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పలు పురస్కారాలు అందుకున్న అందెశ్రీ అనేక అభ్యుదయ గీతాలు ప్రజా సమస్యలపై చక్కటి పాటల రూపంలో ప్రజలకు అందించిన అందెశ్రీ మరణం ప్రజలకు తీరని లోటని తెలియజేస్తున్నాం తెలిపారు. వారి మరణం ముఖ్యంగా సాహిత్య రంగానికి తీరని లోటని తెలియజేస్తున్నాం అని తెలిపారు . పాలక ప్రభుత్వ విధానాల పైన అసమాన తల పైన శ్రామిక దోపిడీ పైన అనేక రచనలు చేసి పాటలు కట్టి ప్రజలను చైతన్యపరిచినటువంటి గొప్ప ప్రజా చైతన్యకుడని తెలియజేస్తున్నాం. ఆయన జీవితంలో చదువుకోకపోయినా గొప్ప అర్థాలు ఇచ్చే విధంగా ప్రజలకు తన సందేశం ఒక వాగ్గేయకారుడుగా తన పాట రూపంలో అనేక కవితలను రాసి గొప్ప సాహిత్యవేతగా ఎదగడం, ఆయనకు వచ్చిన అవార్డులు ఎంతో హుందాతనాన్ని సమాజంలో గౌరవాన్ని పొందిన వ్యక్తిగా మంచి పేరు రావడానికి ఉపయోగపడిందని తెలియజేస్తున్నాం. ఆయన ఈ కాలంలో గొప్ప జయ జయ ఓ గొప్ప గీతాన్ని ఇటీవల ఆవిష్కరించిన సందర్భంగా ప్రభుత్వం అవార్డు రివార్డు ఇవ్వడం కూడా చాలా సంతోషకరమైన విషయం తెలిసింది. కానీ ఆయన ఇంత తొందరగా ప్రజల్ని సమాజాన్ని వదిలి దూరం కావడాన్ని ఆయనకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నాం. వారి కుటుంబానికి సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర



ఖమ్మం : లోకల్ గైడ్ :ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం రేమిడిచెర్ల గ్రామానికి చెందిన గరికపాటి సరోజిని, తనకు రెండో లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌజింగ్ కి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని అన్నారు. స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి కొండి రేఖ, తాను ఇంటర్ చదివి, కంప్యూటర్ కోర్సు చేసినట్లు, అవుట్ సోర్సింగ్ లో ఉద్యోగం కొరకు దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం డిఆర్డీవో, పిడి మెప్మా, జిల్లా ఉపాధి అధికారులకు తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామం సర్వే నెం. 396లో స్మశాన వాటిక స్థల పరిష్కారం కోరుతూ కుల వివక్ష పోరాట సంఘం, ఖమ్మం జిల్లా కమిటీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ కి రాస్తూ పరిశీలించి సమస్య పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఏన్కూరు గ్రామానికి చెందిన నున్నా సావిత్రి, తన భర్త నున్నా వెంకయ్య పేర ఉన్నటువంటి వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా ఇతరుల పేర పట్టా చేశారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు భూమి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసీల్దార్ కు రాస్తూ నిబంధన ప్రకారం తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మధిర మండలం నాగవరప్పాడు కు చెందిన వాడకుప్పలా నాగార్జున రావు, తన పొలం సర్వే పూర్తి చేసి, సరిహద్దులను గుర్తించారని, గట్టురాళ్లను వేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మధిర తహసీల్దార్ కు రాస్తూ తగుచర్యకు కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన అమరనేని అప్పయ్య, తన కుమారుల నుండి మనోవర్తి కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా సంక్షేమ అధికారికి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాగ్గేయకారుడు, కవి అందెశ్రీ మృతికి ఎంవీఎన్ ట్రస్ట్ సంతాపం

నల్లగొండ (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రజా వాగ్గేయకారుడు, ప్రముఖ కవి, తెలంగాణా రాష్ట్ర గీత రచయిత అందె శ్రీ మృతికి ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కనపల్లి మీనయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.ఆయన మరణం తెలంగాణ పల్లె పాటలకు ప్రత్యేకంగా కవులకు, కళాకారులకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన రాసిన పాటలు, కవితలు ప్రజా ఉద్యమాలకు ఊతమిచ్చాయని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవాలు

–మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో వార్షికోత్సవాలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పిజెఆర్ ఎంక్లేవ్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిరియాల ప్రీతం హాజరై, ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంలో మిరియాల ప్రీతం మాట్లాడుతూ..ఈ దేవాలయం రోజు రోజుకు విస్తృత ప్రసిద్ధి చెందుతోంది అని, భక్తుల సంఖ్య పెరుగుతున్నది, ఆలయ కమిటీ అందిస్తున్న సేవలు, సౌకర్యాలు దీనికి కారణం అని తెలిపారు. ప్రసాద్ గురు స్వామి సేవలను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలతో వార్షి కోత్సవాలు ఉత్సాహ భరితంగా సాగాయి. స్థానిక భక్తులు, కమిటీ సభ్యుల కృషితో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం: లోకల్ గైడ్:వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలిధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలివ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎఫ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక





వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారం లోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు.ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎఫ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీ అండ్ జీ అక్రమ ఎస్సే సిగరెట్లపై కఠినమైన చర్యలు ప్రారంభం

ఐపీ డివిజన్ డైరెక్టర్ మి. యంగ్-హున్ కిమ్... వెల్లడి

జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):గ్లోబల్ బ్రాండ్ ఎస్సే తయారీ సంస్థ కేటీ అండ్ జీ , భారతదేశంలో నకిలీ, అక్రమంగా విక్రయించబడుతున్న ఎస్సే సిగరెట్లను అరికట్టేందుకు ప్రముఖ న్యాయ సంస్థ ఎస్.ఎస్. రాణా అండ్ కో ను,నియమించింది ఈ న్యాయ సంస్థ, కేటీ అండ్ జీ కలిసి ఢిల్లీ ఎన్ సి ఆర్ ప్రాంతంలో అక్రమంగా ఎస్సే సిగరెట్లు విక్రయిస్తున్న వ్యాపారులు, వ్యక్తులపై ఇప్పటివరకు 130 కి పైగా లీగల్ నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ నెల నుంచే కేటీ అండ్ జీ సంస్థ కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, తెలంగాణ లోని హైదరాబాద్, తో పాటు వివిధ రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా కఠిన చర్యలు ప్రారంభించనుంది అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వినియోగించే సిగరెట్లలో సుమారు 11.6% అక్రమమైనవే కాగా, దీని వలన ప్రభుత్వాలకు సుమారు 40.5 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం నష్టమవుతోంది. భారతదేశంలో పరిస్థితి మరింత తీవ్రమైనది ఁ దేశంలో సుమారు ఐదవ వంతు సిగరెట్లు అక్రమాలు లేదా స్మగ్లింగ్ ద్వారా వస్తున్నాయి అన్నారు.కేటీ అండ్ జీ సంస్థ, ఎస్సే బ్రాండ్ పేరు దుర్వినియోగం చేయడంపై, అక్రమ వ్యాపార మార్గాల ద్వారా వస్తువులు చొరబాటుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని వారు తెలియజేశారు. ఈ నకిలీ ఉత్పత్తులు ప్రభుత్వ ఆరోగ్య, భద్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండవు, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి అని వారు వెల్లడించారు.ఈ చర్యలపై వ్యాఖ్యానిస్తూ, కేటీ అండ్ జీ హెడ్క్వార్టర్స్ ఐపీ డివిజన్ డైరెక్టర్ మి. యంగ్-హున్ కిమ్ చెప్పారు.అక్రమ మరియు నకిలీ సిగరెట్లు భారత్ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల ఆరోగ్యానికి, వినియోగదారుల విశ్వాసానికి పెద్ద ప్రమాదంలో ఉందని అన్నారు. 2022 నాటికి భారతదేశంలో అక్రమ సిగరెట్ల పరిమాణం 30.2 బిలియన్ స్టిక్స్కు చేరుకుంది, దీని వలన ప్రభుత్వానికి రూ.13,331 కోట్ల ఆదాయ నష్టం జరిగిందని అన్నారు. చైనా, బ్రెజిల్ తరువాత అక్రమ సిగరెట్ల వినియోగంలో భారత్ మూడవ స్థానంలో ఉంది. కేటీ, జీ ఎస్సే బ్రాండ్ దుర్వినియోగం నిరోధించడంలో , వినియోగదారులకు భద్రతా ప్రమాణాలకు

అనుగుణంగా ఉన్న ఉత్పత్తులు మాత్రమే అందించడంలో కట్టుబడి ఉందని.ఆయన తెలిపారు. భారతదేశంలో అసలైన ఎస్సే ఉత్పత్తులపై సమాచారం కావాలనుకునే వారు కేటీ , జీ అధికారిక డిస్ట్రిబ్యూటర్ కేదారా ట్రేడింగ్ ఎల్ఎల్పీ ల ను మాత్రమే సంప్రదించాలి.

ఇది భారతదేశంలో ఎస్సే ఉత్పత్తులను విక్రయించడానికి అనుమతించబడిన ఏకైక అధికృత చానల్.కేదారా ట్రేడింగ్ ఎల్ఎల్పీ ప్రతినిధి మాట్లాడుతూ

అక్రమ మరియు నకిలీ సిగరెట్లు భారత ఆర్థిక వ్యవస్థకు, చట్ట అమలు వ్యవస్థలకు, ప్రజారోగ్యానికి తీవ్రమైన ప్రమాదం. వీటి విక్రయం ప్రభుత్వ ఆదాయాన్ని మాత్రమే కాదు, భారతీయ పొగాకు రైతుల ఆదాయాన్ని కూడా ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే వీటిలో స్మగ్లింగ్ ద్వారా దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలను వాడుతారు. కేటీ , జీ అత్యంత నైతిక ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారుల మరియు ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించేందుకు కృషి చేస్తోందని అన్నారు.ఈ చర్యల్లో భాగంగా, కేటీ , జీ సంస్థ, ఈ అక్రమకార్యకలాపా లలో పాల్గొన్న ఏ తయారీదారు, డిస్ట్రిబ్యూటర్, హోల్సేలర్ లేదా రిటైలర్పై కఠిన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అదేవిధంగా, స్మగ్లింగ్ నెట్వర్క్లపై నిఘా ఉంచడానికి, 2025 ఫైనాన్స్ చట్టంలోని ట్రాక్-అండ్-ట్రేస్ సిస్టమ్కి అనుగుణంగా పర్యవేక్షణ చేయడానికి, వినియోగదారులకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వ ఏజెన్సీలతో కలిసి పనిచేస్తుందని అన్నారు.కేటీ అండ్ జీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తెలిపిందని అన్నారు. వినియోగదారులు కేవలం అధికృత, ధృవీకరించబడిన చానల్ల ద్వారా మాత్రమే ఎస్సే ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. అక్రమ ఉత్పత్తులు ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం తయారు చేయబడవు , ప్రాణాపాయానికి దారితీసే ప్రమాదం ఉంది.

ఇలాంటి ఉత్పత్తులు తప్పనిసరి హెచ్చరిక లేబుల్లు లేకుండా తక్కువ ధరలకు విక్రయించబడుతూ, వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తున్నాయి అన్నారు.కేటీ , జీ ఒక ప్రముఖ కొరియన్ సంస్థ, ప్రపంచవ్యాప్తంగా ఎస్సే బ్రాండ్ను తయారు చేసే కంపెనీ. 2024 నాటికి, కేటీ అండ్ జీ సంస్థ 148 దేశాల్లో 870 విభిన్న బ్రాండ్లను విక్రయిస్తోందని వారు వెల్లడించారు.

# మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయండి

సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో లక్షలాదిగా తరలి రండి

– సుప్రీంకోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కల తో సరియైన ఇంపారికల్ డేటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలి

– మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలి

– ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలి

– చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా అనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలి





లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 10:వికారాబాద్ అంబేద్కర్ భవన్ లో మీడియా సమావేశంలోని మాలల రణభేరి మహాసభ చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు లు అన్నారు.మాల మహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 23 వ తేదీన సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్లో జరప తలపెట్టిన మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయుటకు మాలలంతా తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ మహాసభలో మాలలకు ఎస్సీ వర్గీకరణ అనంతరం జరిగిన రోస్టర్ పాయింట్ల కేటాయింపు లో 5% కేటాయించిన గ్రూప్ 3 లోని మాలలకు 1% ఉన్న గ్రూప్ 1 లోని కులాల కంటే విద్యా, ఉద్యోగాలలో తక్కువ అవకాశాలు వస్తున్నాయని మనకు జరిగిన ఈ అన్యాయంపై ప్రశ్నించడంతో పాటు ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతాన్ని పెంచడం ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరి చేయడం తో పాటు మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్ల నిధుల కేటాయింపు డిమాండ్ తో పాటు మాలల సామాజిక భవనం ఏర్పాటు తదితర డిమాండ్ల సాధనకై ప్రభుత్వాన్ని ప్రశ్నించ నున్నట్లు వారు పేర్కొన్నారు ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రేమ్ కుమార్ మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు కడిచెర్ల రత్నం గార్లు మాట్లాడిన అనంతరం కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది వారు మాట్లాడుతూ మండలాల వారీగా తిరిగి మాలలను చైతన్యం చేసి అధిక సంఖ్యలో మాలల రణభేరి మహాసభకు జిల్లానుంచి తరలి వస్తామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ , యాదయ్య, అశోక్, నర్సింహులు, ప్రశాంత్, నరేందర్, నవీన్ కుమార్ రాములు, అడ్వకేట్ లు మల్లయ్య,సంజీవ్, నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్య ల పరిష్కారించడంలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి-కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు మరింత శ్రద్ధ కనబరచాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (29) ఫిర్యాదులు అందాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ13 , ఇతర శాఖలు 16, మొత్తం 29 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ హాస్టల్ నందు, గురుకులాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా, ఇబ్బందులు కలగకుండా చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారంలో ఎక్కడ రాజీపడకుండా నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలను అరికట్టాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పత్తి కొనుగోలు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయకుండా ఉండకూడదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బాల్య వివాహాలను ఆపండి అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి రిలిజీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అందె శ్రీ తెలంగాణ కవి బిడ్డ నిన్ను మరువలేదు ఈ గడ్డ

### బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు



జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండలం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు మాట్లాడుతూ తెలంగాణ మలి దశ ఉద్యమాన్నీ మలుపు తిప్పిన గేయం జయ జయహెూ తెలంగాణ గీత రచయిత అందెశ్రీ మరణం పట్ల అందె శ్రీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఎందరో మహానుభావులు పుడుతుంటారు కానీ కవిత్వం రచించే మేధాశక్తి కొందరికి వస్తుంది అందెశ్రీ మన తెలంగాణ గడ్డపై పుట్టి తెలంగాణ రాష్ట్ర గేయాన్ని రచించడం ఆయనకు దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నా ఆయన తెలంగాణ కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ తొలి దశ తెలంగాణ ఉద్యమం ముగిసిన కొంతకాలానికి మలిదశ ఉద్యమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు ఉద్యమ బాటలో అత్యంత సన్నిహితంగా ఉండేవారు తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ ఒక మైలురాయిగా గుర్తుండిపోతారు జయ జయహెూ తెలంగాణ పాటతో మలిదశ ఉద్యమాన్ని చిగురింప చేశారు ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన అందెశ్రీకి ప్రభుత్వం తోడ్పడాలని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదరించాలని గిరిబాబు కోరారు.

## భరతనాట్యంలో మొదటి బహుమతి సాధించిన నిధిశ్రీ నందనను అభినందించిన

# హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం



ఖమ్మం: లోకల్ గైడ్ :భద్రశైల డ్యాన్స్ కాంపిటీషన్ -2025 ను పాల్వంచ పట్టణం కేటీపీఎస్ కాలనీలోని సీతారామ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది తరలివచ్చి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. కైరాలి నాట్య నిలయం అశోక్ కుమార్ శిష్యురాలు ఖమ్మం హార్వెస్ట్ టెండర్ రూట్ స్కూల్ చెందిన చిన్నారి నిధి శ్రీ నందన నిర్వహించిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు భరతనాట్యం కేటగిరిలో ఫస్ట్ ప్రైజ్ గెలుచుకుంది. నిర్వహకులు రాందేవ్ రామ్ నిధిశ్రీనందన కు ప్రశంసాపత్రంతో పాటు మెమోంటో ను బహుకరించారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ స్కూల్ యాజమాన్యం రవిమారుతి, పార్వతిరెడ్డి చిన్నారి నిధిశ్రీ నందన ను అభినందించారు. తెలంగాణలోని హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు, విజయవాడ, శ్రీకాకుళం, రాజమండ్రి తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన కళాకారులు పోటీలలో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. మన ఖమ్మం జిల్లా చిన్నారి ప్రధమ బహుమతి పొందడం విశేషం.

# చుక్కల్లోకి ఎక్కి నాడు చక్క నోడు మహాకవి అందె శ్రీకి ఘన నివాళ్ళు

### జయ జయహెూ తెలంగాణ పాట తెలంగాణ ఉద్యమ బాట.

### వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్



జూలూరుపాడు : లోకల్ గైడ్ :నాటి ఉద్యమకారు డే నేటి రాష్ట్రీయ గీత రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ రాష్ట్ర ప్రజల కలిసి వేసింది అనటంలో ఎలాంటి సందేహం లేదు. అని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో ఎందరో పాలుపంచుకున్నారు కానీ ఉద్యమాన్ని తార స్థాయి లోకి తీసుకు పోయిన వారిలో అందెశ్రీ మహాకవి ఒకరు ఆయన రాసిన పాట ఉద్యమ కెరటమై లేసి ఉద్యమాలకు ఉగ్గు పోసి జయ జయహెూ తెలంగాణ పాట ఉద్యమ బాట గా మనసుకు తెలంగాణ సాయుధ పోరాటం లో ముందుకు నడిచారు. ఆ పాట రాష్ట్రీయ గీతం కావడం పట్ల సంతోషం వ్యక్త పరుస్తూ అందెశ్రీ కుటుంబానికి అండగా ఉంటాము మహా కవులను రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభ్యులు గా నా వంతుగా సహాయానికై కృషి చేస్తానని అందె శ్రీ కి వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారు మనసుకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని నియోజకవర్గ శాసనసభ్యులు రామదాసు నాయక్ తెలిపారు.

# ఆయిల్ పామ్ లాభసాటి పంట.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం: లోకల్ గైడ్ :ఆయిల్ పామ్ పంట సాగుపై సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లకలెక్టర్ఆయిల్ పామ్ సాగు లాభసాటి పంట అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సహకార సంఘాల డైరెక్టర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆధునికీకరణ, మారుతున్న సాంకేతిక ను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయాన్ని దృఢంగా, లాభదాయకంగా మార్చే అవగాహన రైతులకు కల్పించాలన్నారు. రైతులు వరి, వరి నుండి పత్తి, మిర్చి, కూరగాయలు సాగు చేస్తున్నట్లు, ప్రకృతి వైపరిత్యాలు, ఆకాలవర్షాలు, కోతులు, చీడపీడల సమస్యలతో నష్టాల పాలు అవుతున్నారని అన్నారు. వైవిధ్య పంటల వైపు రైతులు మళ్లడానికి చాలా ఆలోచన చేస్తారన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ దిగుబడి ఎక్కువగా వస్తుందని, మార్కెట్ లో డిమాండ్ ఉండి, మంచి రేటు వస్తుందని, సమస్యలు తక్కువగా వుంటాయని, లేబర్ ఖర్చు తక్కువని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సవత్సరాల పాటు కల్పతరువులా దిగుబడి ఇస్తుందని అన్నారు. దేశంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ఆయిల్ పామ్ ఆవశ్యకత ఉంటే, ప్రస్తుతం 2 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల సాగు మాత్రమే జరుగుతుందన్నారు. ఇతర దేశాల నుండి ఆయిల్ పామ్ దిగుమతికి ఏటా 70 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అదే పంట డిమాండ్ ను బట్టి మన దగ్గరే సాగుచేస్తే, దేశం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అన్నారు. రాను రాను ఆయిల్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుందని, డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు వైరా నియోజకవర్గంలో చాలా మంది రైతులు ముందుకు వస్తున్నారని, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల్లో కొంత వెనుకబడి ఉందని తెలిపారు. వరి నుండి ఆయిల్ పామ్ సాగుకు వెళ్లే విధంగా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ ఇస్తుందని, డ్రిప్, ఏడాదిపాటు నిర్వహణకు సహకరిస్తుందని కలెక్టర్ అన్నారు. దిగుబడి 4వ సంవత్సరం నుండి వస్తుందని, అప్పటి వరకు అంతరపంటల ద్వారా ఆదాయం పొందవచ్చని అన్నారు. సాగులో సమస్యలు పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.జిల్లాకు ఈ సంవత్సరం 14500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రభుత్వం ఇచ్చిందని, ఇప్పటికే 7 వేల పైచిలుకు లక్ష్యం సాధించినట్లు అన్నారు. ప్రతి సహకార సంఘ డైరెక్టర్ 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా రైతులకు అవగాహన కల్పించాలని, రైతులను చైతన్య పరచి, లాభసాటి ఆయిల్ పామ్ పంట వేసేలా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆయిల్ పామ్ సాగు విశిష్టతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, వ్యవసాయ సహకార సంఘాల డైరెక్టర్లు, ఉద్యానవన, సహకార శాఖల అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నార



## మాంట్ ఫోర్ట్ హై స్కూల్ ఖమ్మం విజేతలుగా నిలిచినా విద్యార్థునులు అభినందించిన ప్రిన్సిపల్ బ్రదర్ జాన్ పాల్




ఖమ్మం : మాంట్ ఫోర్ట్ విద్యాసంస్థల మాలికల్ ఫెస్ట్ 2025 ను నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు . ఈ నిర్వహణలో పూణే ప్రావిన్స్ మరియు హైదరాబాద్ ప్రావిన్స్ లో గల 28 స్కూల్స్ పాల్గొనగా వివిధ విభాగాల పోటీలలో పాల్గొన్న మా మాంట్ ఫోర్ట్ హై స్కూల్ ఖమ్మం విద్యార్థునులు తమ ప్రతిభను ప్రదర్శించి , విశేష విజయాలు సాధించారు . తెలుగు వ్యాస రచన పోటీ విభాగంలో రెండవ స్థానం , వాద వివాదము మరియు చర్చ పోటీ విభాగంలో నాలుగువ స్థానం . పోస్టర్ తయారీ పోటీ విభాగంలో నాలుగువ స్థానంలో నిలిచారు . విజేతలుగా నిలిచినా విద్యార్థునులు అభినందిస్తూ ఈ విజయాలు మా విద్యార్థునులు కృషి ఉపాధ్యాయునిల సమర్థ మార్గదర్శకత వారి ప్రోత్సాహానికి ప్రతిఫలంగా నిలిచాయి . మా విద్యార్థునులు ప్రతిభతో పాఠశాలకు గౌరవం తెచ్చారు . భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తునాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ తెలిపారు .

## పరిగిలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



పరిగి, నవంబర్ (లోకల్ గైడ్ ప్రతినిధి): డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గం స్కూల్ ఆవరణలో బీసీ కులాల, బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ప్రధాన బీసీ నాయకులు, సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు భవిష్య ప్రణాళికలు, పరిగి నియోజకవర్గంలో జేఏసీ ఏర్పాటు, గ్రామస్థాయి నుంచి పెద్ద సమావేశం ఏర్పాటు, బీసీ అధికార సాధనపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బీసీ నాయకులు 50 శాతం రిజర్వేషన్ సాధన, విద్య, ఉద్యోగ, వైద్యం, సామాజిక న్యాయం కోసం ఉద్యమం చేయాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పరిగి నియోజకవర్గంలోని వివిధ కుల సంఘాల నాయకులు, పెద్దలు, ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వనవాసీయులకు రైతు నల్లూరి కృష్ణార్జున్ రావు బియ్యం వితరణ



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ : వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయంకు బెస్త కొత్తూరు గ్రామానికి చెందిన రైతు నల్లూరి కృష్ణార్జున్ రావు 50 కేజీల బియ్యం వితరణగా అందచేసి దాతృత్వం చాటుకున్నారు. సోమవారం కొమరం భీం విద్యార్ధి నిలయంలో జరిగిన కార్యక్రమంలో నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్ లకు బియ్యం అందచేసారు. ఈ సందర్భంగా కృష్ణార్జున్ రావు మాట్లాడుతూ పేద విద్యార్దుల చదువులకు ఇటువంటి వితరణలను అందచేయడం సంతృప్తి నిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల చదువులతో పాటు క్రమశిక్షణ తనను ఎంతగానో ఆకట్టుకుందని అన్నారు. ఇటువంటి అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు జీవితంలో స్దిరపడాలని అన్నారు. చదువులపై దృష్టి సారించి తల్లిదండ్రులు, దాతల కళలకు సాకారం చేయాలని విజ్ఞప్తి చేసారు. నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్దుల అభ్యున్నతికి తాము మరింత ఉత్సాహంగా పని చేస్తున్నామని, దాతల దాతృత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు చర్లకు చెందిన రైతు కొత్తపల్లి సుభాష్ చంద్రబోస్ - నాగమణి దంపతులు కార్తీక సోమవారం సందర్భంగా విద్యార్థులకు సోమవారం రాత్రి భోజనం, పండ్లను ఏర్పాట్లు చేసారు. కార్యక్రమంలో నిలయ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, ముదిగొండ సతీష్ పాల్గొన్నారు.

## మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతోంది.



మంచిర్యాల్ 'నవంబర్: 10 ,(లోకల్ గైడ్)సికింద్రాబాద్‌బల్లార్షా రైలు మార్గంలో, కాజీపేట వైపు ఎలక్ట్రిక్ పోల్ నంబర్ 261/12 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.ప్రజల ఈ అభ్యర్థనను గుర్తించిన లిపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లి, వెంటనే స్పందించి రైల్వే అధికారిణి అశ్విని వైష్ణవ్ గారికి మరియు దక్షిణ మధ్య రైల్వే జిఎం లేఖ పంపారు.దీని మేరకు రైల్వే శాఖ అధికారులు లొకేషన్‌ను పరిశీలించి, ఆ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అనుమతి (సాంక్షన్) మంజూరు చేశారు.ఈ ఎఫ్ఓబీ నిర్మాణం పూర్తయితే హమాలివాడ, సూర్యనగర్, తిలక్‌నగర్, రాజీవ్‌నగర్, గోపాలవాడ, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్డు, వేముల బస్తీ, దొరగారి పల్లె ప్రాంత ప్రజలకు రాకపోకలు ఎంతో సులభతరం కానున్నాయి.ఈ పనులు వచ్చే ఏడాది డిసెంబర్ లోపే పూర్తవుతాయని ఎంపీ గారు తెలిపారు.ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం మంచిర్యాల పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు అవుతుందని అన్నారు."ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలనిఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు... రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్



పెద్దపల్లి, నవంబర్ -10: (లోకల్ గైడ్)2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు.లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్,జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## పురాతన ఆలయం పరిరక్షణకు నోచుకోలేదు

### ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చిన మరమ్మత్తులు చేయని అధికారులు

### శివరాత్రి రోజు జరిగే నాటికి ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటున్న అధికారులు



బూర్గంపాడు : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామపంచాయతీలో అలనాటి ఆలయం మోతిగట్టువీరన్న ఆనాటి ఆలయం మోతే గడ్డ వీరభద్రునికి అవస్థలు వస్తున్నా పట్టింపు లేని పరిస్థితి ఏర్పడింది. పూర్వకాలపు ఆలయముగా చుట్టూ గోదావరి మధ్యన వీరభద్ర స్వామి ఆలయం ఉండటం, ఎంతో పేరు ప్రఖ్యాతులు పొందిన ఈ ఆలయాన్ని మాత్రం అభివృద్ధి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేవలం శివరాత్రి రోజు జరిగే జాతర కళ్యాణా కార్యక్రమానికి తాత్కాలిక ఏర్పాటు చేసి చేతులు దులిపేసుకుంటూ, ఆలయం అభివృద్ధికి మాత్రం ముందుకు అడుగు వేయని పరిస్థితి నెలకొన్నది. గత సంవత్సరంలో ఈ ఆలయా చుట్టూ మట్టి తోలుచుకుపోతూ ఎక్కడకక్కడ పగుల్లు వస్తూ ఉన్నాయని, అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యవేక్షించి మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ అధికారులు ఇప్పటివరకు ఎటువంటి మరమత్తులు చేయలేదు. ఆలయం ప్రాంతంలో ఎక్కడెక్కడ పగుళ్లు ఏర్పడుతూ ధ్వజస్తంభం ప్రాంతంలో కూడా పగుళ్లు ఏర్పడడంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదేశాలను అధికారులు ఎందుకు బేకాతరు చేస్తున్నారనే ప్రశ్నలు భక్తుల ద్వారా వినిపిస్తున్నాయి. కేవలం శివరాత్రి రోజు జరిగే కళ్యాణానికి ఏర్పాటు చేసి భక్తులు ఇచ్చే విరాళాలను మాత్రం తీసుకుంటూ ఈ ఆలయాన్ని అభివృద్ధి చేయడంలో అధికారులు విఫలం చెందారని భక్తులు భావిస్తూ ఉన్నారు. ఇప్పుడు మోతే ఆలయ చైర్మన్ కృష్ణ ఆలయాన్ని సందర్శించారు. ఆలయ మరమ్మతులు సంబంధిత అధికారులు వెంటనే చేయాలని ఆయన కోరారు. స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మోతగడ్డ వీరన్న ఆలయాన్ని ఇకనైనా అభివృద్ధి చేస్తూ ఆలయ ప్రాంతంలో ఏర్పడిన పగులను తొలగించి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే ఆదేశాలను వెంటనే అమలు చేయాలని భక్తులు కోరుతున్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
మంగళవారం -11- నవంబర్,- 2025

# వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### – రైతులెవ్వరు అధైర్య పడవద్దు, రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
### – రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
### – వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వరంగల్ ( లోకల్గైడ్ ) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య తెలిపారు. సోమవారం రోజున వర్ధన్నపేట మండలంలోని రాందాన్ తండ గ్రామంలో వర్ధన్నపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా ఆందోళన చెంది దళారులకు వరి ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని తెలిపారు.రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా మద్దతు ధరతో పాటు వరి సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతులెవరూ అధైర్యం పడవద్దని రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతును రాజుగా చూడడం, వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా తాలు లేకుండా తేమశాతం 17 ఉండేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. నిర్వహకులు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, మహిళా రైతులకు తాత్కాలిక టాయిలెట్లు, టార్పిన్లు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా కాంటాలు అయిన ధాన్యాన్ని వెంట వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శిరీష,గడ్డం సమ్మయ్య,గోగులోత్ కిషన్ నాయక్, మాజీ సర్పంచ్ గోగులోత్ గోపాల్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న మహిళ లకు చీరలు పంపిణీ...?



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు శుభవార్త చెప్పింది, ఈనెల 19న మహిళలకు చీరలు పంపిణీ చెయ్యనున్నట్లు తెలిపింది, దసరా ముందు నుండి మహిళలకు చీరలను పంపిణీ చేస్తామని ప్రకటించిన సంగతి పాఠకులకు తెలిసిందే. దసరా పండుగ నుంచి ఈ చీరల పంపిణీపై అనేక వార్తలు వస్తున్నాయి. బతుకమ్మ పండుగకే చీరల పంపిణీ చేస్తామని ప్రకటించారు. అయితే అప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే ఈ చీరలను పంపిణీ చేశారు. చాలా మందికి చీరలు పంపిణీ చేయలేదు. ఈక్రమంలో మంత్రి సీతక్కతో సహా పలువురు అధికారులు కూడా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై అనేక పర్యాయాలు ప్రకటన చేశారు. ఈక్రమంలో తాజాగా రాజన్న సిరిసిల్లా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులందరికీ పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని ఆమె ప్రకటించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీకి రంగం సిద్ధమై నట్లు తెలుస్తోంది..

# మహాకవి అందెశ్రీ మరణానికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సంతాపం



కొత్తగూడెం : లోకల్ గైడ్ :మహాకవి అందెశ్రీ మరణం పట్ల కొత్తగూడెం బార్ అసోసియేషన్ సోమవారం మధ్యాహ్నం సంతాపం ప్రకటించి నివాళులర్పించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ తన మాటలు, పాటలు, కవితా సంపుటాల ద్వారా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పి స్వరాష్ట్ర సాధన వైపు నడిపించిన మహానుభావుడు అందెశ్రీ ఆయన సేవలు, కవిత్వం, తెలంగాణ పట్ల ఉన్న ప్రేమను ఈ సమాజం ఎప్పటికీ మరువలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జే గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, ఉప్పు వరుణ్, కే చిన్నకృష్ణ, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్ పలువురు సీనియర్ సీనియర్ న్యాయవాదులు వారిని కొనియాడారు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈ నెల15న ప్రత్యేక లోక్ అదాలత్ లో వేగవంతమైన న్యాయం పొందేందుకు కక్షిదారులు ముందుకు రావాలని మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కాలం,ధనాన్ని వృథా చేసుకోవడం కంటే,సామరస్యంగా రాజీ మార్గమే రాజమార్గం అని ప్రజలకు పిలుపునిచ్చారు.లోక్ అదాలత్ కేసుల పరిష్కారానికి ఒక అద్భుతమైన వేదిక అని,క్షణికావేశంలో నమోదు చేసుకున్న చిన్న చిన్న కేసులు,కుటుంబ కలహాలు,ఆస్తి వివాదాలు,చెక్ బౌన్స్,చిన్నపాటి సివిల్ తగాదాలు వంటి కేసులలో రాజీ పడడానికి అవకాశం ఉన్న కేసులను న్యాయస్థానం పరిధిలో స్వచ్ఛందంగా రాజీ కుదుర్చుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కరించుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రక్రియ ద్వారా న్యాయం తక్కువ సమయంలో లభించడమే కాకుండా,ఇరు పక్షాల మధ్య సయోధ్య కుదిరి,సంబంధాలు శాశ్వతంగా మెరుగుపడతాయని,న్యాయం కోసం కోర్టుల చుట్టు తిరిగే శ్రమ,ఖర్చు పూర్తిగా ఆదా అవుతుందని,ఈ మహత్తర అవకాశాన్ని మందమర్రి సర్కిల్ పరిధిలోని మందమర్రి,రామకృష్ణాపూర్,కాసిపేట,దేవపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని కక్షీదారులు వినియోగించుకోవాలని సిఐ కోరారు.

# అందేశ్రీ ఆలోచనలు తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి

### మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రముఖ రచయిత అందెశ్రీ మరణం పై మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయ హే తెలంగాణ" రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణ వార్త ఎంతో బాధాకరం. తెలంగాణ సాహితీ లోకానికి ఇది తీరని లోటు. మలిదశ




తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన గీతం ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, అందరినీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చింది. ఆయన సాహితీ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర గీతంగా "జయ జయ హే తెలంగాణ" ప్రకటించిన రోజున అందెశ్రీ కళ్లలో కనిపించిన ఆనందం, ఉద్విగ్నత నేటికీ తారసపడుతోంది. సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ ఈ రోజు మనందరిదీ. అందెశ్రీ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను.

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కి, హక్కులు కాలరాస్తున్న బిజెపి సర్కార్ పై పోరాటానికి సిద్ధం కావాలి- సిఐ టి యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య




### కార్మిక చట్టాలను వెంటనే అమలు చేయాలి -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): కార్మిక చట్టాలను తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని సిఐ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య అన్నారు. సోమవారం కాటేదాన్ లో సిఐ టి యూ రంగారెడ్డి జిల్లా 4 వ మహాసభ కాటేదాన్ లో గుంటి యాదయ్య ప్రాంగణంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అధ్యక్షతన ప్రారంభమైన ఈ సభ లో అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సీ ఐ టి యూ నిరంతరం పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. పరిశ్రమల్లో కార్మికులకు అందాల్సిన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సిఐ టి యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ... కార్మిక చట్టాలను అమలు చేయకుంటే యావత్తు భారతదేశం మొత్తం తమ




హక్కుల కోసం పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అందుకోసం కార్మిక చట్టం ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ వారు మాట్లాడుతూ గుంటి యాదయ్య అడ్వకేట్ వృత్తిలో ఉండి గగన్ పాడు పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల అండగా ఉంటూ కార్మికులకు హక్కుల వివరాలు తెలుపుతూ పోరాటాలకు మద్దతునిస్తూ తన చివరి ప్రాణం వరకు కార్మికుల పక్షపాతిగా ఉండి ఈ మధ్యకాలంలోనే అమరులయ్యారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా పారిశ్రామిక క్లస్టర్ ఉన్నాయి అందులో పని చేస్తున్నటువంటి కార్మిక వర్గాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికులతో శ్రమదోపిడి చేసుకుంటూ కార్మిక హక్కులను కాలరాస్తున్నాయన్నారు. పరిశ్రమలలో కార్మికుల చట్టాల ఆధారంగా కార్మికులకు వేతనాలు ఇతర బెనిఫిట్స్ కల్పించాలి. తెలంగాణలో హైదరాబాదు సెంటర్ గా ఉంటున్న దేశంలోనే పేరుగాంచిన హైదరాబాద్కు అనేకమంది వలస కార్మికులు వచ్చి ఇక్కడ తమ కుటుంబాల పోషణ కోసం పనిచేసుకుంటున్నారు వలస కార్మిక చట్టాలని, వలస కార్మికులకు 1979 అంతర్రాష్ట్ర వలస కార్మిక చట్టాన్ని అమలు కానివ్వట్లేదు వలస కార్మికుల జీవితాలు మారాలంటే వారందరికీ వలస కార్మిక చట్టాలు ఆధారంగా అమలు చేయాలి అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలని కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలనే రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడి ధరలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతుంది ఆ లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలి మున్సిపాలిటీ కార్మికులు రోజువారి పనులు చేస్తూ ప్రభుత్వాలు మారిన వారి వేతనం పెంచకుండా కాలయాపన చేస్తూ వాళ్ళు అనేక రోగాల బారిన పడిన వారికి ఎలాంటి ఇన్సూరెన్స్ లేకపోవడం దుర్మార్గం వారందరికీ ఇన్సూరెన్స్ మరియు పర్మనెంట్ 10 లక్షలు.కనీస వేతనం 26,000 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలి ట్రాన్స్పోర్ట్ కార్మికులు. హమాలీ గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ జీవోను రద్దు చేసి కార్మికులందరికీ కనీస వేతనం కార్మికులు. అత్యధికంగా పనిచేస్తున్న సందర్భంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల తీవ్ర ఇబ్బంది గురి అయ్యి ఆటోలు నడవక ట్రాలీ, ఆటోలు గిరాకులు లేక డీసీఎంలు గూడ్స్ వెహికల్స్ వీరందరికీ తెలంగాణ రాష్ట్రం టి యు యాప్ తీసుకువచ్చి ప్రైవేట్ యాప్ లను రద్దు చేసి వారందరికీ ఆన్లైన్ విధానం ద్వారా వసతి కల్పిస్తూ రవాణా కార్మికులకు 12 వేల రూపాయలు చెల్లిస్తూ వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షలు కల్పించాలి. స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్,ఆయాలు మధ్యాహ్న భోజన కార్మికులు. స్కీం వర్కర్స్ పేరుతో పని చేసిన కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలి పెరిగిన ధరల కనుగుణంగా వాళ్ళవి కోరికలన్ని పరిష్కరించాలి. భవన నిర్మాణ కార్మికులందరికీ అడ్డాల దగ్గరికి వచ్చి లేబర్ అధికారులు ఇన్సూరెన్స్ సౌకర్యం కార్డు చేయించాలి. చిన్న అడ్డలకు రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ గారు. కోశాధికారి జి కవిత. ఉపాధ్యక్షులు. జాజాల రుద్ర కుమార్. అల్లి దేవేందర్. కీసరి నర్సిరెడ్డి.జగదీష్. కిషన్. బిసా సాయిబాబు, సహాయ కార్యదర్శిలు. బ్రహ్మయ్య. ఎస్ రామ్మోహన్ రావు. స్వప్న. వీరయ్య. సునీత. . జిల్లా కమిటీ సభ్యులు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సభానంతరం కాటేదాన్ చౌరస్తా నుండి పరిశ్రమల మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిరాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్నటువంటి ఐదు డివిజన్ల కన్వీనర్లు వి.సి.కే భాస్కర్. చుక్క మోహన్. బచ్చలకూర స్వామి. కాలే రాజు. బి వెంకటయ్య ఐదు మంది కన్వీనర్లు పాల్గొన్నారు. ఈ బహిరంగ సభ ర్యాలీలో జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రాంతాల నుండి కార్మికులు హాజరయ్యారు.

# తేగడ ఇసుక ర్యాంపుకు చేపట్టిన తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలి



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :తేగడ సొసైటీ ఇసుక ర్యాంపుకు చేపట్టిన తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు డిమాండ్ చేసారు. సోమవారం తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక ర్యాంపు లారీల కోసం నిర్మించే రోడ్డు వల్ల భవిష్యత్తులో తాలిపేరు నది గతితప్పే ప్రమాదముందని దీని వల్ల అనేక గ్రామాలు ముంపునకు గురియ్యే పరిస్థితి ఉందని, ముందు చూపు లేకుండా ఇరిగేషన్ అధికారులు రోడ్డు నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం సరికాదని మండిపడ్డారు. తక్షణమే ఇరిగేషన్ అధికారులు అనుమతులన పునః పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాక నర్సింహారావు, పాయల కన్నారావు, సోడి ముద్దరాజు, కణితి రామకృష్ణ, ఇరప రవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోరబండలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఎంపీ మల్లు రవి



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం వేగం పుంజుకుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం పార్టీ నాయకులు ప్రాణం పెట్టి కృషి చేస్తున్నారు.ఈ క్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి పాల్గొని స్థానిక ప్రజలను కలుసుకుని, నవీన్ యాదవ్ కి ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలకు నిజమైన అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రజల మధ్య పెరిగిన యువ నాయకుడు. ఆయన గెలుపు ప్రజల గెలుపు అవుతుంది. కాంగ్రెస్ పార్టీ మాత్రమే సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించగలదు, అని అన్నారు.ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఆ అభివృద్ధి కొనసాగాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలవాలి. నవీన్ యాదవ్ సచ్ఛమైన ప్రజా సేవకుడు, అని తెలిపారు.ప్రచారంలో మహిళలు, యువత, స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గల్లీ గల్లీకి తిరిగి చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతూ కాంగ్రెస్ నాయకులు నినాదాలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పారు.కార్యక్రమంలో బోరబండ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# ఈనెల 14న బహిరంగ వేలం



పాలకుర్తి (లోకల్ గైడ్)జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఈనెల 14న (శుక్రవారం) ఉదయం 11గంటలకు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకునే హక్కు కోసం (అభిషేకం, వాహన పూజ సామగ్రి మినహాయించి), తల నీలాలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహిస్తు న్నట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. పాల్గొనేవారు ఈనెల 13న సాయంత్రం 5 గంటల లోపు బుకింగ్ కార్యాలయంలో రూ.1000 చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలని కోరారు..

# యాదవ సంఘం అధ్యక్షుడిగా గజ్జి దర్గయ్య విజయం

### భారీ మెజారిటీతో గెలుపు ౹ గ్రామంలో విజయోత్సవాలు



తొర్రూరు :(లోకల్ గైడ్) తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్ష ఎన్నికల్లో గజ్జి దర్గయ్య ఘన విజయం సాధించారు. భారీ మెజారిటీతో గెలుపొందిన దర్గయ్య విజయం గ్రామంలో ఆనందోత్సాహాల వాతావరణం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సవ్యంగా పూర్తయింది. ఫలితాలు వెలువడగానే గ్రామంలోని యువత, నాయకులు, సంఘ పెద్దలు మేళతాళాలతో విజయోత్సవాలు నిర్వహించారు. పూలమాలలతో దర్గయ్య ని ఘనంగా సత్కరించారు. తదనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన నాయకులు, దర్గయ్య రి నిష్పక్షపాత సేవా ధోరణి, సంఘాభివృద్ధిపట్ల అంకితభావం, యువతకు ఇచ్చిన ప్రాధాన్యత ఈ విజయానికి మూలకారణమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గజ్జి దర్గయ్య మాట్లాడుతూ...సంఘాభివృద్ధి, యువత ప్రోత్సాహం, గ్రామ ఐక్యత ఇవే నా ప్రాధాన్యతలు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తాను అన్నారు.దర్గయ్య విజయంతో చర్లపాలెం గ్రామం ఉత్సాహభరితంగా మారింది.

# జూలూరుపాడు కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



జూలూరుపాడు : లోకల్ గైడ్ :సోమవారం జూలూరుపాడు లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో ఆయన విద్యార్థినులతో ఆత్మీయంగా మాట్లాడి, వారి విద్యా స్థాయి, వసతి, భోజనం రోజువారీ జీవన విధానం గురించి వివరాలు తెలుసుకున్నారు.కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేకంగా వంటగదిలో వంట కోసం ఉపయోగించే సామాగ్రిని, వంట పాత్రలను, పదార్థాల నిల్వ పద్ధతులను, ఆహార తయారీ సమయంలో పాటిస్తున్న పరిశుభ్రతా ప్రమాణాలను వివరంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన నాణ్యతను స్వయంగా తనిఖీ చేసి, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భాగంగా కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రశాంతమైన, భద్రమైన వాతావరణంలో చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధ, పట్టుదలతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థానాలను సాధించాలని



ప్రోత్సహించారు. విద్యార్థుల అభ్యాసంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి, వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, మౌలిక సదుపాయాల పరంగా ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట బోధన బోధ నేతల సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి హాట్ స్పాట్స్ ను తరచుగా తనిఖీ చేయాలి
# సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**పాల్వంచ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్**



పాల్వంచ : లోకల్ గైడ్ :జిల్లా ఎస్ పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్వంచ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్లను నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది



ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని, వృత్తిపరమైన వ్యక్తిగత సమస్యలను ఎలాంటివి తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు సుమన్, జీవన్ కుమార్, కళ్యాణి సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన రెగ్యులర్ గా డీ ఎం హెచ్ వో తుకారం రాథోడ్



కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన రెగ్యులర్ డిఎంహెచ్ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ రాథోడ్ తుకారంని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ పి హెచ్ డి ఏ డాక్టర్స్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీ పి హెచ్ డి ఏ డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శివకుమార్, ట్రెజరర్ డాక్టర్ మురళి, డాక్టర్లు ప్రసాద్, చైతన్య, పుల్లారెడ్డి, తేజశ్రీ, రాకేష్, ప్రియాంక, వెంకటేష్, హరీష్ పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజుల మొత్తాన్ని చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### తన వేతన డబ్బులు నుండి

### రూ.1,41,025 లు చెల్లించిన బండి సంజయ్...!





సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నవంబర్ 10 లోకల్ గైడ్:-"మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని గతంలో ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తను ఇచ్చిన మాట ప్రకారం సిద్దిపేట జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.1,41,025 మొత్తాన్ని చెల్లించారు. ఈ మేరకుసోమవారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్ధిపేట బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు భూక్యా సంపత్ నాయక్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నీలం దినేష్,సాయికిరణ్ లు జిల్లా కలెక్టర్ హైమావతిని కలిసి పరీక్షా ఫీజులకు సంబంధించిన డబ్బులను చెక్కు రూపేణా అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయ కులు మాట్లాడుతూ... కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా విద్యార్థులకు తన వేతన డబ్బులు నుండి పరీక్ష ఫీజు నిమిత్తం మొత్తం రూ.1,41,025 ల మొత్తం చెల్లించారని తెలిపారు.

# నేలకొరిగిన సాహితీ శిఖరం

### కవి అందే శ్రీ కు ఘనంగా నివాళులర్పించిన షాద్ నగర్ తాలూకా జేఏసీ నాయకులు

( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్ నగర్ తాలూకా నియోజకవర్గం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ గారి మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేశారు.తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల టీజేఏసీ చైర్మన్ ఎం జనార్దన్ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీ.కరుణాకర్,గ్రంథాలయ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా టీపీఎఫ్ అధ్యక్షులు అర్జునప్ప, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రవీంద్రనాథ్,జె వి వి మందారం నరసింహులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాదేపల్లి సిద్ధార్థ,జేఏసీ సభ్యులు రాము గోర్ల సంతాపం వ్యక్తం చేశారు.

# జై స్వరాజ్ పార్టీ కమిటీలను త్వరలో ప్రకటిస్తాం" పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ



హైదరాబాద్ నవంబర్ 10 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జై స్వరాజ్ పార్టీ వివిధ కమిటీలను త్వరలో ప్రకటిస్తామని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. 2026, ఫిబ్రవరి 1 నాటికి జై స్వరాజ్ పార్టీ ఆవిర్భావించి ఎనిమిది ఏళ్లు అవుతాయని, ఈ లోగా పార్టీ కేంద్ర కమిటీ, ఆయా రాష్ట్రాల కమిటీలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో జిల్లా, మండల తదితర కమిటీలను పూర్తి చేస్తామని సోమవారం ఒక ప్రకటనలో కేఎస్ఆర్ గౌడ తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయని, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, న్యూఢిల్లీ, అస్సాం తదితర రాష్ట్రాల్లో విస్తరించే కార్యాచరణ చేపట్టామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందని, అదే క్రమంలో పాత కమిటీల స్థానంలో కొత్త కమిటీల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందని ఆయన అన్నారు. పరివర్తన రాజకీయాలు కోరుకునే వారికి ఇదే మా ఆహ్వానం పేదలు లేని సమాజ నిర్మాణం, వివక్ష రహిత లోకం, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి, ఆవాసం, గ్రామ స్వరాజ్యం తదితర ఉత్తమ ఆలోచనలతో జై స్వరాజ్ పార్టీ పని చేస్తోందని, సభ్యత, నైతికత, విలువలు పునాదిగా రాజకీయాల్లో మార్పు రావాలని, అలాంటి పరివర్తన రాజకీయాలు కోరుకునే కొత్త తరానికి జై స్వరాజ్ పార్టీ ఆహ్వానం పలుకుతోందని జై స్వరాజ్ పార్టీ అధినేత కేఎస్ఆర్ గౌడ ఆ ప్రకటనలో కోరారు.



# రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలి.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి ,రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి,స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి ,వారి నుండి ఇండెమినెట్ బాండును




తప్పనిసరిగా తీసుకోవాలి, ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి , ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్మవడం జరిగింది, ఈ విషయంపై ఇరిగేషన్,నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు .మర్రి గూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు.జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలని,చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ ,వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు.జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టిసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ఆర్టీసీ కార్మికుల పని భారం తగ్గించాలి. కండక్టర్ రిక్రూట్మెంట్ చేయాలి

నల్లగొండ ( లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి). ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులు జేబీఎం వచ్చిన తర్వాత కార్మికులకు పని భారం పెరిగిందని ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య రాష్ట్ర కోశాధికారి కె ఎస్ రెడ్డి అన్నారు.సోమవారం దొడ్డి కొమరయ్య భవన్ లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు జేబీఎం వాహనాలు రావడం ద్వారా విపరీతమైన కిలోమీటర్లు పెంచి పనిగంటలు పెంచుతూ కార్మికులను మానసిక శారీరక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పని గంటలు పెరిగినవి డ్రైవర్లకు టికెట్ మిషన్లు ఇచ్చి పని చేయడం ద్వారా ఒత్తిడికి గురై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు కండక్టర్ల సంఖ్య తక్కువగా ఉన్నందువలన డబల్ డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు ఈ పరిస్థితుల్లో ఆర్టీసీలో కొత్తగా కండక్టర్ పోస్టులు నియమించాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారికి వెంటనే ఏ డి సి గా పదోన్నతులు కల్పించాలని, గతంలో కండక్టర్లకు జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ల కోసం ఎగ్జామ్ నిర్వహించి క్వాలిఫై చేసి పెండింగ్ లో పెట్టారు క్వాలిఫై అయిన వారందరికీ జూనియర్ అసిస్టెంట్ గా పోస్టింగ్ కల్పించాలని కోరారు డిపో కార్యాలయాల్లో సరియైన సిబ్బంది లేకపోవడం వలన కార్మికులకు రావలసిన ఇతర సదుపాయాలు కల్పించడంలో ఆలస్యం జరుగుతుందని కాబట్టి డిపో కార్యాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజన్ అధ్యక్షులు కందుల నరసింహ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో కార్యదర్శి ఎస్.కె గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉత్సాహం చివరి రోజు సందర్భంగా భారీ ర్యాలీ



పాలకుర్తి (లోకల్ గైడ్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో చివరి రోజు కాంగ్రెస్ పార్టీ శక్తిని ఆవిష్కరించింది. ప్రచార యుద్ధంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించి ఉత్సాహవంతమైన ప్రచార వాతావరణాన్ని సృష్టించారు.పార్టీ ఆదేశానుసారం గత 20 రోజులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బోరబండ ప్రాంతాన్ని తన సొంత నియోజకవర్గంలా భావించి, ప్రతిరోజూ ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నిరంతరం కృషి చేశారు.పగలు రాత్రి తేడా లేకుండా ప్రజల మధ్య తిరిగి, పార్టీ బూత్ స్థాయిలో సన్నద్ధతను సమీక్షించి నాయకులకు దిశానిర్దేశం చేశారు.20 రోజులు నన్ను సొంత బిడ్డల చూసుకున్నారు.నేను ఏ ఇంటికి వెళ్లిన నన్ను ఆప్యాయంగా పలకరించారు.మన బోరబండ లో నవీన్ అన్న కి అత్యధిక మెజారిటీ అందిస్తే మీ తరఫున నేను కొట్లాడుతా గత ఇరవై రోజులుగా నేను బోరబండ ప్రాంతంలో ఉన్నాను. ఇక్కడి ప్రజలు కాంగ్రెస్ పట్ల చూపుతున్న విశ్వాసం మాకు నూతనోత్సాహం ఇచ్చింది. జూబ్లీహిల్స్ ప్రజలు నవీన్ యాదవ్ ని ఘనవిజయం సాధింపజేయడానికి సిద్ధంగా ఉన్నారు. నవీన్ అన్న గెలుపును ఇక ఎవరూ ఆపలేరు, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజేత అవుతారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కొనసాగాలంటే కాంగ్రెస్కు ఓటు వేయాలి, అని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువజన నాయకులు పాల్గొన్నారు. నినాదాలతో బోరబండ వీధులు మారుమోగాయి. ప్రచార చివరి రోజున జరిగిన ఈ ర్యాలీ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ బలాన్ని మరోసారి ప్రదర్శించింది.



# విద్యార్థులకు షూ, టై, బెల్ట్ అందజేసిన వాసవి క్లబ్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్.



తొర్రూరు (లోకల్ గైడ్) మండలంలోని జీకే తండా ప్రైమరీ పాఠశాలలో తొర్రూర్ వాసవి క్లబ్ వారు విద్యార్థులకు టై, బెల్ట్,షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చిదిరాల నవీన్ మాట్లాడుతూ అమ్మపురం గ్రామం మాజీ సర్పంచ్ తమ్మెర విశ్వేశ్వరరావు జన్మదిన సందర్భంగా నిరుపేదలైన విద్యార్థులకు అవసరమయ్యే బెల్ట్, షూస్,అందిస్తున్నామని, ప్రవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కూడా చూడాలని ఉద్దేశంతో ఇది అందజేసినట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అమ్మపురం మాజీ సర్పంచ్ తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు ఇష్టపడి చదవాలని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత చదువులు చదవాలని అభిలాషించారు. వాసవి క్లబ్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐ పి ఈ గోపాలపు రామా ఉపేందర్, క్లబ్బు ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు,కోశాధికారి గోపాలపల్లి నిరంజన్,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అందెశ్రీ మృతి తెలుగు సాహిత్యానికి లోటు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**పార్టీ కార్యాలయంలో అందెశ్రీకి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రసిద్ధ రచయిత కవి అందెశ్రీ మృతి తెలుగు సాహిత్య నికి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఈ రోజు షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అందెశ్రీ తన రచనలతో పదాల, మాధుర్యంతో తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాటలతో సమాజాన్ని మేలుకొల్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, నాయకులు వెంకట్ రెడ్డి, రవి యాదవ్, జూపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధిత అధికారులతో కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణకై వీడియో కాన్ఫరెన్స్



కొత్తగూడెం : లోకల్ గైడ్ :సోమవారం హైద్రాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారులతో ధాన్యం, కాటన్, సోయా, కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ అదనపు కలెక్టర్ డీ వేణుగోపాల్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, వాతావరణ పరిస్థితులను రైతులకు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉంచాలని, కేంద్రాలలో ప్యాడీ క్లీనర్స్, మాచర్ మిషన్, మిషనరీస్, గన్ని సంచులు, తార్పాలిన్లు, లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు. వచ్చే 3, 4 వారాలలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, అంశాలపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పూర్తి స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేసే ధాన్యం సేకరణ కొనుగోళ్ల విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రైతులకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్ డీ వో విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సహకార శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎం సివిల్ సప్లై , మార్కెటింగ్ అధికారి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అందెశ్రీ కౌశ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పె తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలి

**మట్టి పరిమళాల అక్షరాలను వెలిగించిన అక్షర జ్యోతి అందెశ్రీ**

**తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అందెశ్రీకి ఘన నివాళి**




కొత్తగూడెం : లోకల్ గైడ్ :మూగ పోయిందా విప్లవ గీతం,ఆగిపోయిందా తెలంగాణ రణ నినాదం, ప్రజల కొరకే గానమంటూ, ప్రజల కొరకే ప్రాణమంటూ, ప్రజా చైతన్య బహుట ఎగరవేస్తూ తెలంగాణ ఉద్యమానికి తన పాటల ద్వారా మాటల ద్వారా చైతన్యాయం అందిస్తూ,ప్రజల కొరకు పుట్టి ప్రజల మధ్యప్రతికి ప్రజాభిప్లవ శంఖం పూరించిన విప్లవ సేన అని కామ్రేడ్ అందెశ్రీ, అక్షరాలు నేర్పని సరస్వతీపుత్రుడు, అక్షరాలను ఆయుధాలుగా మలిచి యుద్ధం చేసిన యోధుడు, మనుషుల్లో మానవత్వం పరిమళింప చేయడం కోసం మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు మనిషిని మనిషిలా బ్రతికించడం కోసం మనుషుల్లో మానవత్వాన్ని పరిమళింప చేసిన మహోన్నతుడు అందెశ్రీ, మనిషిని మానవత్వం వైపు మరణించిన ఆ మహోన్నతమైన మనిషి మాయమైపోవడం బాధాకరం, అందెశ్రీ భౌతికంగా మనకు దూరమైన ఆయన అక్షర జ్ఞానం ప్రజా హృదయాలలో చిరస్థాయిగా ఉంటుంది. తెలంగాణ జాతికి చెయ్యి చెయ్యిహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ తెలంగాణానికి గానం అందించిన ఘనుడు అందెశ్రీ, కళాకారుడిగా అందశ్రీ నుండి ఎన్నో విలువైన జ్ఞాపకాలు మా మదిలో దాగి ఉన్నాయి, కవులకు కళాకారులకు పుట్టినిల్లు అయినా తెలంగాణ అభివృద్ధిగా ప్రపంచ ఖ్యాతిని పొందడం ఆయన త్యాగనిరతి చైతన్య స్ఫూర్తికి నిదర్శనం, అక్షరం బ్రతికి ఉన్నంతవరకు అందెశ్రీ బ్రతికి ఉంటాడంటూ, ప్రజా కళా చైతన్య మూర్తికి ఘన నివాళి అర్పించారు తెలంగాణ రాష్ట్ర మన సేవా సంఘం గౌరవ సలహాదారులు మానవతావాది నడిగోట్టు సంతోష్ కుమార్, అభ్యుదయ కవి, రచయిత, తూముల శ్రీనివాస్ ఉన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ

మంగళవారం -11- నవంబర్-2025

# పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### షాద్ నగర్ రాంనగర్ కాలనిలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం

### ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### లబ్ధిదారులకు గృహప్రవేశం సందర్భంగా సంప్రదాయపరంగా బట్టలు పెట్టిన ఎమ్మెల్యే



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పేదల కళ్ళలో సొంత ఇంటి కల నెరవేరిన ఆనందాన్ని చూస్తుంటే ఎంతో ముచ్చట వేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వ విజయంగా భావిస్తున్నామని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ 4వ వార్డులోని రాంనగర్ కాలనీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర స్థానిక నాయకులు ఆయన వెంట హాజరయ్యారు. డి.రమణ దేవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పట్టణ నాయకులతో కలిసి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ రిబ్బన్ కట్ చేసి లాంచనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలు సంప్రదాయపద్ధంగా పెట్టారు. స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలోని షాద్ నగర్. మున్సిపాలిటీ 4వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో చేసిన పులిహోరను ఎమ్మెల్యే ఆరగించారు. పచ్చగా పది కాలాలపాటు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నాయకులు అగ్గనూర్ బస్వ%శే%, చెంది తిరుపతి రెడ్డి, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,రవి కుమార్ ముదిరాజ్, శ్రీను నాయక్, బలరాజ్ గౌడ్,మాధవలు యాదవ్, మురళీమోహన్ (అప్పి), శేఖర్ గౌడ్,రమేష్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, మహేందర్, దిలీప్, సందీప్ గౌడ్, సున్నం రాజు, ముబారక్ అలీ ఖాన్, షఫీయోద్దిన్, గోదా మాధవులు తదితరులు పాల్గొన్నారు..



## ప్రశాంత్ నగర్ శ్రీ అభయాంజస్వామికి విశిష్ట హోమ కార్యక్రమం...

### అధ్యక్షుడు కొండ్ర నర్సింహారావు... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):కాజీపేట ప్రశాంత్ నగర్ లోని శ్రీ అభయాంజస్వామి 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆంజనేయ స్వామికి ఉత్సవ విగ్రహం పుణ్యా వచనం,విశిష్ట హోమం,అభిషేకాలు,ప్రత్యేకపూజ కార్యక్రమాలు సోమవారం నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కొండ్ర నర్సింహారావు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొండ్ర నర్సింహారావు మాట్లాడుతూ సెప్టెంబర్ 2023 లో కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహన్ని వేదాంత పండితులు,ప్రవచన కర్త బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే ప్రతిష్ట ఉత్సవాలను నిర్వహించామని తెలిపారు.ఈ విగ్రహాన్ని రాతితో 12 ఫీట్ల ఎత్తులో నిర్మించినట్లు తెలిపారు. కార్తీకమాసం పురస్కరించుకుని సోమవారం పునర్వాస నక్షత్రం సందర్భంగా ఉత్సవ విగ్రహానికి పూజలు హోమం కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షుడు కొండ్ర నర్సింహారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బాసాని నర్సింహారావు,కళావతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి సోమిరెడ్డి,జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్,గొట్టే పుల్లయ్య,ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోష్ కుమారాచార్యులు,ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవంబర్ 23 న సరూర్ నగర్ స్టేడియం లో జరిగే మాలల రణభేరి మహాసభ ను జయప్రదం చేయండి

### వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల సవరణ కోసం నవంబర్ 23 న సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో జరిగే మాలల రణభేరి మహాసభ మన బిడ్డల భవిషత్తు కోసం అని దీనికి మాలలందరూ తరలివచ్చి రణబేరి మోగించండి మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మహేష్ మాల పిలుపు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) నవంబర్ 23 న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ లో జరిగే మాలల రణభేరి మహాసభ విజయవంతం కోసం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత జనాభా లెక్కలు లేకుండా, ఎలాంటి ఎంపరికల్ డేటా తీసుకోకుండా సుప్రీం కోర్టు సూచనలను పాటించకుండా 2011 జనాభా లెక్కల తో వర్గీకరణ చేసిందని, రోస్టర్ పాయింట్ల కేటాయింపు లోను మాలలకు తీవ్ర నష్టం జరిగేలా సబ్ కమిటీ సభ్యులు కుట్రపూరితంగా చేశారని, 5% కేటాయించిన గ్రూప్ 3 లోని మాలలకు, అన్యాయం జరుగుతుంది తెలంగాణ రాష్ట్ర లో 30 లక్షల మంది మాలలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయం చేస్తున్నాయి వచ్చే సర్పంచి ఎంపిటిసి ఎన్నికల్లో మారాల సత్తా ఏంటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృషి చూపిస్తాం సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్లో జరిగే మాలల రణ బేరి సభకు షాద్ నగర్ ఆరు మండలాల మాల మహానాడు నాయకులు మాల మహానాడు మండల అధ్యక్షులు మేధావులు మాల కళాకారులు మాల ఉద్యోగులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి

## అందెశ్రీ కాంశ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలి

### మట్టి పరిమళాల అక్షరాలను వెలిగించిన అక్షర జ్యోతి అందెశ్రీ

### తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అందెశ్రీకి ఘన నివాళి



కొత్తగూడెం : లోకల్ గైడ్ :మూగ పోయిందా విప్లవ గీతం,ఆగిపోయిందా తెలంగాణ రణ నినాదం, ప్రజల కొరకే గానమంటూ, ప్రజల కొరకే ప్రాణమంటూ, ప్రజా చైతన్య బహుట ఎగరవేస్తూ తెలంగాణ ఉద్యమానికి తన పాటల ద్వారా మాటల ద్వారా చైతన్యాయం అందిస్తూ,ప్రజల కొరకు పుట్టి ప్రజల మధ్యప్రతికి ప్రజాభిప్లవ శంఖం పూరించిన విప్లవ సేన అని కామ్రేడ్ అందెశ్రీ, అక్షరాలు నేర్పని సరస్వతీపుత్రుడు, అక్షరాలను ఆయుధాలుగా మలిచి యుద్ధం చేసిన యోధుడు, మనుషుల్లో మానవత్వం పరిమళింప చేయడం కోసం మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు మనిషిని మనిషిలా బ్రతికించడం కోసం మనుషుల్లో మానవత్వాన్ని పరిమళింప చేసిన మహోన్నతుడు అందెశ్రీ, మనిషిని మానవత్వం వైపు మరణించిన ఆ మహోన్నతమైన మనిషి మాయమైపోవడం బాధాకరం, అందెశ్రీ భౌతికంగా మనకు దూరమైన ఆయన అక్షర జ్ఞానం ప్రజా హృదయాలలో చిరస్థాయిగా ఉంటుంది. తెలంగాణ జాతికి చెయ్య చెయ్యహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ తెలంగాణానికి గానం అందించిన ఘనుడు అందెశ్రీ, కళాకారుడిగా అందశ్రీ నుండి ఎన్నో విలువైన జ్ఞాపకాలు మా మదిలో దాగి ఉన్నాయి, కవులకు కళాకారులకు పుట్టినిల్లు అయినా తెలంగాణ అభివృద్ధిగా ప్రపంచ ఖ్యాతిని పొందడం ఆయన త్యాగనిరతి చైతన్య స్ఫూర్తికి నిదర్శనం, అక్షరం బ్రతికి ఉన్నంతవరకు అందెశ్రీ బ్రతికి ఉంటాడంటూ, ప్రజా కళా చైతన్య మూర్తికి ఘన నివాళి అర్పించారు తెలంగాణ రాష్ట్ర మన సేవా సంఘం గౌరవ సలహాదారులు మానవతావాది నడిగోట్టు సంతోష్ కుమార్, అభ్యుదయ కవి, రచయిత, తూముల శ్రీనివాస్ ఉన్నారు.

# అందెశ్రీకి హనుమకొండ బార్ ఘనంగా నివాళి

### అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు....పులి సత్యనారాయణ

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):మానవీయ విలువల సమాజ నిర్మాణం తో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పద్మశ్రీ డాక్టర్ అందెశ్రీ మరణం తెలంగాణ తో పాటు దేశంలోని పీడిత ప్రజలకు తీరని లోటని హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. అందెశ్రీ అకాల మరణంతో సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కోర్టుల విధులు బహిష్కరించి సర్దార్ వల్లభాయి పటేల్ హాల్ లో హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నివాళి సభలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిముషాలు మౌనం వహించి నివాళులు అర్పించి మాట్లాడారు. కనీస అక్షర జ్ఞానం లేకున్నప్పటికీ ప్రజల సమస్యలపై నిత్యం స్పందిస్తూ సామాజిక స్పృహతో పీడిత ప్రజల కష్టాలపై, పాలకుల దోపిడీపై, తెలంగాణ అణచివేతపై ఎన్నో ఉత్తేజపూరిత పాటలు వ్రాసి, పాడిన మహా కవి అందెశ్రీ బాటలో తెలంగాణ సమాజం పయనించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, బైరపాక జయాకర్, మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర రెడ్డి, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కొత్త రవి, ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్, సీనియర్ న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, గుడిమల్ల రవి, తీగల జీవన్ గౌడ్, నబి, సత్యపాల్, నల్ల మహాత్మా, బత్తిని రమేష్ గౌడ్, గంధం శివ, వేముల రమేష్ లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన ఆయన మాట, పాట తూటాల్లాగా పని చేశాయని, అందెశ్రీ రచించి పాడిన జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం తెలంగాణ రాష్ట్ర గీతంగా కొనసాగడం అందెశ్రీకి గర్వకారణమని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంత తపించి పాడాడో అంతకన్నా ఎక్కువగా తెలంగాణలో కెసిఆర్ దుష్ట పాలన అంతం కోసం శ్రమించాడని వారన్నారు. మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు అని పాడి మానవీయ విలువల సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాటం చేశాడని అన్నారు. అందెశ్రీ లాంటి మహనీయుల పోరాటం, త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణలో లబ్ధి పొందుతున్న వారు తెలంగాణ సమాజ అభివృద్ధికి కోసం పాటుపడాలని, ఆయన చూపిన బాటలో పయనించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళని అన్నారు. నివాళి సభ అనంతరం కోర్టు హాల్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్థూపం వద్ద అమర్ రహే అందెశ్రీ అని నినదించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆనంద్ మోహన్, ఇజ్జగిరి సురేష్, పశుపతి ఈశ్వర్ నాథ్, రామగోని నర్సింగరావు, యాకస్వామి, వోడపల్లి శ్యామ్ కృష్ణ, సునీల్ కుమార్, కానూరు రంజిత్ గౌడ్, కుమార్, శ్రీధర్, జి ఆర్ శ్రీనివాస్, పూసపల్లి శ్రీనివాస్, ఎగ్గడి సుందర్ రామ్, చిరంజీవి, వలిఉల్లా ఖాద్రీ, ఇజ్జగిరి చంద్రశేఖర్, తాళ్ళపెలి మధూకర్, తండమల్ల శ్రీనివాస్, రాహుల్, కొండయ్య, స్వర్ణలత, అంజలి, వేణు పటేల్ తదితరులు పాల్గొన్నారు.







## సెక్రటేరియట్ లో బాధ్యతలు స్వీకరించిన-మహమ్మద్ అజారుద్దీన్



హైదరాబాద్, నవంబర్ 10 : ( లోకల్ గైడ్ ప్రతినిధి )సోమవారం నాడు సెక్రటేరియట్లో రాష్ట్ర మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ పదవి బాధ్యతలు స్వీకరించాడు. ఆయనకు కేటా ఇచ్చినటువంటి శాఖలు మైనారిటీస్ వెల్ఫేర్ డెవలప్మెంట్ మినిస్టర్ , పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖలను స్వీకరిస్తూ నవంబర్ 10 సోమవారం నాడు చార్జి తీసుకున్నారు. శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రులు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు ఆయనకు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కుల సంఘాల నేతలు మంత్రి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు



## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు...

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు.పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,. నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ,పీడీ డిఆర్డీఓ మేన శ్రీను, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండి వాజిద్ అలీ , వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు



## సెయింట్ జూడ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతంలో అపరిశుభ్రత



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జూడ్స్ హై స్కూల్ చెత్త చెదారం స్కూల్ ప్రాంగణం వెలుపల, పరిసర ప్రాంతాల్లో పడేస్తుండటంతో స్థానికులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. అంతేకాకుండా స్కూల్ కాంపౌండ్ వాల్ చుట్టూ అవసరానికి మించి గేట్లు ఏర్పాటు చేసినందుకు చుట్టుపక్కల కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన కాలనీవాసులు స్కూల్‌కు వెళ్లి ప్రిన్సిపల్‌ను ప్రశ్నించగా,"మా స్కూల్%ౌ% మా ఇష్టం%ౌ% మీరు ఎవరు ప్రశ్నించడానికి?" అంటూ తీరుబడి మాట్లాడారంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్త కారణంగా దుర్వాసన, దోమలు పెరిగిపోతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీకి బరిగేల సోనాక్షి ఎంపిక



మిడ్జిల్ నంబర్ 10(లోకల్ గైడ్):మండల కేంద్రంలోని సెయింట్ మేరీ హైస్కూల్లో 8వ తరగతి చదువుకుంటున్న బరిగెల సోనాక్షి ఖోఖో పోటీలలో మండల స్థాయిలో ఎంపిక కాగా ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖోఖో పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ జోసెఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన సోనాక్షికి జడ్చర్ల మార్కెట్ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, బరిగెల వెంకటయ్య, సాయిలు, సంపత్ కుమార్, నరేందర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి ,శంకర్ హర్షం జహీర్, హుస్మాన్ లు హార్షం వ్యక్తం చేశారు. గ్రామానికి, మండలానికి, జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు."

## ప్రజాకవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ సమాజానికి తీరని లోటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .



నల్లగొండ (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి).తన కలంతో తెలంగాణ ప్రజానీకాన్ని జాగృతం చేస్తూ ఉద్యమాన్ని ఉధృతలూపించి, తెలంగాణ గొప్పతనాన్ని తన జయ జయహే తెలంగాణ గేయం ద్వారా భవిష్యత్ తరాలకు అందించి, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అంటూ ప్రస్తుత సమాజంలో మనిషి వైఖరిని తన పాట రూపంలో చెప్పిన ప్రజా కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ సమాజానికి తీరని లోటని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో మేము ఒకవైపు పార్లమెంట్ లో కొట్లాడుతుంటే మరో వైపు క్షేత్ర స్థాయి లో తన పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపి తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపైకి తీసు కురావడంలో ఆయన కలం కీలక పాత్ర పోషించిందన్నారు.. తెలంగాణ యాసను తెలంగాణ భాషను వక్రీకరించి హేళన చేస్తున్న సందర్భంలో తెలంగాణ ప్రాంత గొప్ప తనాన్ని తెలంగాణ మట్టి పరిమళాలను తన రచనలతో సమాజానికి చాటి చెప్పిన గొప్ప కవి అందెశ్రీ అని అన్నారు.అందెశ్రీ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ, అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు.

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు,హనుమకొండ : ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియా 10 డబ్ల్యు ఎఫ్ ఎస్ కే యుకరాటే పోటీలలో ప్రతిభ చాటిన త్రివేణి విద్యార్థులు.,



ఖమ్మం,, లోకల్ గైడ్:9వ తారీఖు వరంగల్ నగరంలో ని కీర్తి గార్డెన్స్ లో జరిగిన సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కే ఓకరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన కీర్తన కట ఈవెంట్ లో మొదటి స్థానం, స్టాలిన్ కుమితే ఈవెంట్ లో మొదటి స్థానం మరియు కట ఈవెంట్ లో ద్వితీయ స్థానం, చరిత్ జోయల్ కటా ఈవెంట్లో ద్వితీయ స్థానం సాధించారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్యులర్ మరియు కోకర్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## : త్రివేణి లో ప్రముఖ రచయిత అందెశ్రీకి నివాళులు



లోకల్ గైడ్: తెల్లవారుజామున మరణించిన ప్రముఖ రచయిత అందెశ్రీకి త్రివేణి యాజమాన్యం విద్యార్థులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి తెలియజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఖమ్మం: లోకల్ గైడ్, త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ అందెశ్రీ అసలు పేరు అంద ఎల్లయ్య. ఆయన 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేబర్తిలో జన్మించారు. గొర్రెల కాపరిగా జీవన ప్రస్థానం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 'మాయమైపోతున్నడమ్మా' గీతంతో మంచి పేరు తెచ్చుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ



డాక్టరేట్ అందుకున్నారు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ'ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రగీతంగా గుర్తించిన విషయం తెలిసిందే. ఆయనకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి పురస్కారం అందించింది అని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ , మాట్లాడుతూ ఆశు కవిత్వం చెప్పడంలో అందెశ్రీ దిట్ట. 2006లో గంగ సినిమాకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2014లో అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్ వరించింది. 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం అందుకున్నారు. 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం లభించింది. అందెశ్రీ లోకానాయక్ పురస్కారాన్ని అందుకున్నారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు ,సి ఆర్ ఓ మురళీకృష్ణ , వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలి....?

### డీసీఐవీ జెండా ఆవిష్కరణ

### దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్....వెల్లడి



జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ అన్నారు. వరంగల్ పోచమ్మ మైదాన్ లో కెమిస్ట్రీ భవన్ లో సోమవారం దళిత క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబు ల్ సమావేశాన్ని నిర్వహించారు. దళిత క్రైస్తవ హక్కుల నగారా మోగిద్దాం.. అనే పాటను లింగాల ఇమ్మా నియేల్ పాడి పాటల సీడి నీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈర్ల కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాశాడు.అందులో భారతీయులందరికీ మత స్వేచ్ఛ కల్పించారు.అందువల్ల భారతీయులు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు. ఓసీ,బీసీ,ఎస్ టీ లు క్రైస్తవ మతం లోకి మారితే వారి కులాలు మారవు కానీ దళితులు క్రైస్తవ మతం లోకి మారితే మాత్రం ఎస్సీ రిజ ర్వేషన్ కోల్పోయి,బీసీ (సీ) రిజర్వేషన్ ఎందుకు మారు తున్నదని అన్నారు. ఎన్నో దశాబ్దాలు గడిచిన ప్పటికి దళిత క్రైస్తవులకు చాలా అన్యాయం జరిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దళిత



క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని డిమాండ్ చేశారు. 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ ప్రత్యేకంగా వచ్చి దళిత క్రైస్తవ యొక్క హక్కుల కోసం పోరాటంలో నా వంతుగా నేను అండగుండి ఎస్సీలు క్రైస్తవ మతంలోకి పోతే బీసీసీ అని ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని తప్పకుండా మీ పోరాట న్యాయమైంది కచ్చితంగా మా బీసీ పక్షాన కాంగ్రెస్ పార్టీ పక్షాన తప్పకుండా మీ ఉద్యమానికి అండగా ఉంటామని సందర్భంగా తెలిపినారు.ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవుల ఐక్య వేదిక నాయకులు దైవ సేవకులు కాకిలేటి అబ్రహం,సుక్క రాజు, ఇసంపెల్లి అబ్రహం, ఎర్ర ఏలీయా,కనకం కర్ణాకర్, జన్ను ప్రభాకర్,ఫ్రాంక్లిన్ సుధాకర్, మదాసి బిక్ష పతి, లింగాల ఇమ్మానియేల్, సందేల లాజర్,సింగారపు సునీల్, కొడవటి రవి,మాతంగి రాజు, ఇమ్మడి సంజీవ్,పొలపాక సీతయ్య, సిలువేరు చిన్న, కోంద్ర రాజు,మరుపట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాత భవనాలపై కొత్త కట్టడాలు ప్రభుత్వ ఆదాయానికి పంగనామాలు

అల్వాల్ నవంబర్ 10 లోకల్ గైడ్ :-అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం కృష్ణానగర్, బొల్లారం, భూదేవి నగర్, వెంకటాపురం, చంద్ర నగర్, కౌవుకూర్, లలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతు లకు మించి అదనపు ఫోర్లతో నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ మోద్దు నిద్రలో ఉంటూ అధికారులు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదు. దీంతో పాటు నిర్మాణదారు లు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. ఇదే అదనుగా అధికారులు, అక్రమ నిర్మాణదారుల నుంచి అందిన కాడికి







దండుకుంటూ రెండు చేతులా సంపాదిస్తూ తమ జేబులు నింపుకుంటున్నా రని బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జిహెచ్ఎంసి ఆదాయానికి పంగనామాలు. అధికారులు, ఉన్నతా ధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి.నిర్మాణదారులు ఎలాంటి సెట్ బ్యాక్ లు, డివియేషన్స్ లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి బిల్డర్ సొమ్ము చేసుకుంటున్నా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం,ఎటువంటి అక్రమ చర్యలు తీసుకోవడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎప్పుడైనా ఏదైనా పత్రికలలో లేదా మీడియాలో అక్రమ నిర్మాణాలపై కథనాలు వెలువడితేనే అల్వాల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్అధికారులు, తూ తూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తారని, అమ్యామ్యాలువసూలు చేసుకొని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తుం టారని వీరిపై ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సర్కిల్ పై దృష్టి సారించి అక్రమ నిర్మాణాల ను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.ఎక్కడా చూసినా అక్రమ నిర్మాణాలే ఎవరైనా కంప్లైంట్ ఇస్తే, నాకు పై అధికారులు పని చెప్పారంటూ చెప్పుకుంటూ,అధికారులకు చెప్పకుండా తన ఇష్టానుసారంగా బ్రోకర్లు చెప్పిన మాటలు వింటూ, ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన అక్కడ వెంటనే వాలిపోతరు . అయినా వారి తీరు మారలేదని కాలనీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమ నిర్మాణాలలో సవతి తల్లి ప్రేమ చూపుతారన , అమ్యామ్యాలు రాకుంటే నోటీసులు జారీ చేయిస్తారని తర్వాత అధికారులు ఎవరూ అక్రమ నిర్మాణాలు వంక కన్నెత్తికూడా చూడకుండా న్యాక్స్యాక్ ఇంజనీర్ జాగ్రత్తలు తీసుకుంటాం రాని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ ఇది అంతా వాళ్ళ చేతుల మీదులుగా నడుస్తున్నదని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ వివరణఅక్రమ నిర్మాణాలపై తమకు ఫిర్యాదు అందితే పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ హనుమకొండలో ప్రారంభం

### జేఎన్ఎస్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ:డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై మరియు డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది అన్నారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్, వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు.ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై



హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్,ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు.సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్, మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు.ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు, ఇతర గణ్యులు హాజరయ్యారు.సమగ్ర ఏర్పాట్లుజిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ర్యాలీ సాఫీగా సాగేందుకు జేఎన్ఎస్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి అన్నారు.ఒక ఫైర్ ఇంజిన్ సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్లో ఉంచారు. అత్యవసర వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు, 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్ల వారీగా విధుల్లో పాల్గొన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ( జి డబ్ల్యు ఎం సి) నిరంతర శు భ్రతను నిర్ధారించింది. మార్షలింగ్ ఏరియా, హ్యాండ్బాల్ కోర్ట్, బాస్కెట్బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు.వేదిక మొత్తం లైటింగ్, జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడింది అన్నారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.సైన్య సిబ్బందికి ఇండోర్ స్టేడియం, యూత్ హాస్టల్ వద్ద వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి అన్నారు. అభ్యర్థుల కోసం తాగునీరు, టెంట్ సదుపాయాలు కల్పించారు.వేదిక ప్రధాన ద్వారం, పరిసర ప్రాంతాల్లో పోలీసు భద్రత అమలు చేశారు. ఆర్మీ జారీ చేసిన ఐడీ కార్డులు కలిగిన వారికే ప్రవేశం అనుమతిస్తున్నారు.మార్షలింగ్ ఏరియాలో నుంచిప్రారంభమయ్యే ప్రక్రియఅభ్యర్థుల రిక్రూట్మెంట్ ప్రక్రియ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్షలింగ్ ఏరియాలో ప్రారంభమవుతుంది అన్నారు. అభ్యర్థులను రాత్రి 10 గంటల సమయంలో ఈ ప్రాంతంలోకి అనుమతించి, వారి సర్టిఫికెట్లు, ప్రవేశ పత్రాలుపరిశీలించారువెరిఫికేషన్ అనంతరం , బార్కోడ్, రన్ బ్యాచ్ ఏరియా,ప్రమాణపత్రాల పరిశీలన అనంతరం అభ్యర్థులను అర్ధరాత్రి (12 గంటలకు) హ్యాండ్బాల్ కోర్ట్లో ఏర్పాటు చేసిన బార్కోడ్ ఏరియాకు తరలిస్తారు. అక్కడినుంచి రన్ బ్యాచ్ వెయిటింగ్ ఏరియాకు పంపించి, ఆ తర్వాత సింథటిక్ ట్రాక్లో రన్నింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.ప్రతి బ్యాచ్లో 100 మంది అభ్యర్థులు పాల్గొని 1600 మీటర్ల (నాలుగు రౌండ్లు) దూరం పరిగెడతారు.ప్రదర్శన ఆధారంగా వర్గీకరణ:బ్యాచ్ 1: 5 నిమిషాలు 30 సెకన్లలోపు 60 మార్కులు,బ్యాచ్ 2: 5:31%5:45 నిమిషాలు 48 మార్కులు,బ్యాచ్ 3: 5:466:00 నిమిషాలు 36 మార్కులు,బ్యాచ్ 4: 6:016:15 నిమిషాలు 24 మార్కులు,అర్హత సాధించిన అభ్యర్థులు యూరిన్ డోపింగ్ టెస్ట్ తర్వాత ఫిజికల్ ఫిట్నెస్ టెస్టులు జిగ్జాగ్ రన్, చిన్-అప్స్, 9 అడుగుల డిచ్ జంప్ అవుతారు.హైట్, వెయిట్, ఛెస్ట్ కొలతలు స్క్రీనింగ్ టీమ్ ఏ. (రెజ్లింగ్ హాల్) స్క్రీనింగ్ టీమ్ బి. వద్ద తీసుకుంటారు. ఇవన్నీ పూర్తైన తర్వాత అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి బాస్కెట్బాల్ కోర్ట్ వద్ద మెడికల్ పరీక్షలు ఎదుర్కొంటారు.అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి, విజేతలకు ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేస్తారు.జిల్లా వారీ షెడ్యూల్

**తేదీ జిల్లాలు అభ్యర్థులు**

నవంబర్ 10 ఆదిలాబాద్, వనపర్తి 794 (624 హాజరయ్యారు),నవంబర్ 11 నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి 800,నవంబర్ 12 కుమురం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్నగర్94,నవంబర్ 13 జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట 786,నవంబర్ 14జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, ములుగు, నారాయణపేట, ఖమ్మం 791,నవంబర్ 16వికారాబాద్, మెద్చల్-మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ 793,నవంబర్ 17 నిర్మల్, రాజన్న సిరిసిల్ల 800,నవంబర్ 18 మంచిర్యాల, పెద్దపల్లి, హైదరాబాద్ 781,నవంబర్ 19 సిద్ధిపేట, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్ 817,నవంబర్ 20 జగిత్యాల, నల్గొండ, వరంగల్, హనుమకొండ 800,ప్రతి రోజూ రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, మెడికల్ టెస్టులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆర్మీ అధికారులు తెలిపారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి-

### రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి, వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పత్తి, వరి కొనుగోలు ప్రక్రియ రాష్ట్రంలో సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని, సరిహద్దుల వద్ద అక్రమ రవాణాను అరికట్టాలని తెలిపారు. 2025%-%26 ఖరీఫ్ సీజన్ పంటలైన వరి, మక్కజొన్న, పత్తి కొనుగోలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతుల వివరాలు స్పష్టంగా ట్యాబ్ లలో నమోదు చేసి చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో 8 వేల 450 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో 6 వేల 838 కేంద్రాలు ఇప్పటికే ప్రారంభించామని, ఇంకా 1 వేయి 614 కేంద్రాలు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. అధికారుల సూచనల ప్రకారం నవంబర్ 3, 4 వారాలు కీలక సమయంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ముందుగా పంటల కొనుగోలుకు సంబంధించి నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అధికారులు వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ, కొనుగోలు ప్రక్రియ వేగంగా చేయాలని, రైతులకు చెల్లింపులు త్వరితంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కూలీల లభ్యత, రవాణా సమస్యలు, చెక్పోస్టుల వద్ద తనిఖీలు, తేమ శాతం నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, పంటలను సమయానికి కొనుగోలు చేయడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటుందని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, కౌలుదారు రైతుల సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజాత, డిఎంఓ హరీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉష, మార్కెటింగ్ శాఖ అధికారి రియాజోద్దిన్, పిడి డిఆర్డీఏ శ్రీలత, డిసిసిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ
మంగళవారం - 11 - నవంబర్ - 2025

# అక్రమ ఎర్ర మట్టి రవాణా.

- అనుమతులు లేకుండా యదేచ్ఛగా మట్టి తరలింపు.



- పట్టించుకోని అధికారులు.

లోకల్ గైడ్/ తాండూర్: మట్టి మాఫియాకు ఎదురులేకుండా పోయిందని పట్టణవాసులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు నుంచి అక్రమ ఎర్రమట్టి జోరుగా తరలిస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఓ ప్రైవేట్ స్థలానికి టిప్పర్ సాయంతో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలించారు. టిప్పర్ నంబర్ (టీఎస్ 09యుబి7270). తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వాహనాన్ని సీజ్ చేయాలని పలువురు అధికారులను డిమాండ్ చేశారు.

# శాంతి, అభివృద్ధి లక్ష్యంగా నిట్ లో ప్రపంచ సైన్స్ దినోత్సవ వేడుకలు

వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి.... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ నిట్ లో ప్రపంచ సైన్స్ దినోత్సవ వేడుకలు (శాంతి, అభివృద్ధి కై),సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ, వరంగల్ నిట్ థర్మోఫిషర్ సైంటిఫిక్, కీసైట్ టెక్నాలజీస్, నెట్‌వెబ్ టెక్నాలజీస్‌తో కలిసి ప్రపంచ సైన్స్ దినోత్సవం ఫర్ పీస్ అండ్ డెవలప్‌మెంట్ జ్ఞాపకార్థం "యాక్సెసిబుల్ అనలిటికల్ టెక్నాలజీ పై అవగాహన" అనే ఒక-రోజు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వరంగల్ నిట్ క్యాంపస్‌లో ఒక గొప్ప సాంకేతిక ప్రదర్శనను నిర్వహించారు.శాస్త్రీయ పరికరాల రంగంలో ప్రముఖ కంపెనీలు – థర్మో ఫిషర్ సైంటిఫిక్, కీసైట్ టెక్నాలజీస్, నెట్‌వెబ్ టెక్నాలజీస్ – ఈ కార్యక్రమంలో పాల్గొని అత్యాధునిక విశ్లేషణాత్మక పరికరాలను ప్రదర్శించాయి. పరిశ్రమల నుండి నిపుణులు శాస్త్రీయ, విశ్లేషణాత్మక సాంకేతికతలలో తాజా పురోగతులను ప్రదర్శించారు. ఈ సాంకేతికతలు పరిశోధన ఉత్పత్తి, ఆవిష్కరణ, పారిశ్రామిక సహకారాన్ని ఎలా మెరుగుపరుస్తాయనే దానిపై దృష్టి సారించి, వారు పరిశోధన-ఆధారిత ప్రదర్శనలను కూడా పాల్గొనేవారికి అందించారు.వరంగల్ నిట్, సమీపంలోని కళాశాలల వివిధ విభాగాల నుండి అధ్యాపకులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు సహా 150 మందికి పైగా ఈ కార్యక్రమానికి హాజరై, ప్రత్యక్ష ప్రదర్శనల సమయంలో నిపుణులతో చురుకుగా సంభాషించారు.ఈ కార్యక్రమాన్ని వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుధి లాంఛనంగా ప్రారంభించారు, ఆయన సమావేశంలో మాట్లాడుతూ అధిక-నాణ్యత పరిశోధనలను ప్రోత్సహించడంలో, సామాజిక అభివృద్ధికి ఆవిష్కరణలను పెంపొందించడంలో అధునాతన విశ్లేషణాత్మక సాధనాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమానికి సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ హెడ్ ప్రొఫెసర్ వీరేష్ బాబు, వివిధ విభాగాల నుండి ప్రొఫెసర్లు హాజరయ్యారు. వారు పరిశ్రమ నిపుణులతో చర్చలలో చురుకుగా పాల్గొన్నారు. భవిష్యత్ సహకారం, శిక్షణ, సాంకేతిక స్వీకరణ కోసం అవకాశాలను అన్వేషించారు.ఈ కార్యక్రమాన్ని కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ కాశీనాథ్, ఈ సి విభాగం ప్రొఫెసర్ ఆంజనేయులు, సాంకేతిక అధికారులు గొల్లపల్లి శ్రీరామ సంజీవిని, సుధాకర్ సమర్ధవంతంగా సమన్వయం చేశారు.యాక్సెసిబుల్ అనలిటికల్ టెక్నాలజీ ఎక్స్‌పో జ్ఞాన మార్పిడికి ఒక డైనమిక్ వేదికగా, శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధికి మద్దతు ఇచ్చే అత్యాధునిక విశ్లేషణాత్మక పరిష్కారాలపై అంతర్దృష్టులను పొందేందుకు వీలు కల్పించింది.

# మెట్టు గుట్ట పై రుద్రాభిషేకం, సర్వాంగాభిషేకం

ఆలయ కార్య నిర్వహణాధికారులు ఆర్. సునీత, ఎస్.సత్యనారాయణ...వెల్లడి





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 10(లోకల్ గైడ్ న్యూస్):కాజిపేట,దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టుగుట్ట దేవస్థానములలో కార్తీక మాసోత్సవాలలో భాగంగా కార్తీకమాసం మూడవ సోమ వారం సందర్భంగా ఉదయం రామ లింగేశ్వర స్వామికి ప్రాతః కాల రుద్రాభిషేకం, హారతి, ప్రదోషకాలంలో కల్వపూలతో పుష్పార్చన నిర్వహించారు. రామాలయంలో శ్రీ రామచంద్ర స్వామి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా శ్రీ సీతా రామచంద్ర స్వామికి ఫలపంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. అనంతరం మూల మంత్ర హెూమం, తదుపరి ప్రదోష కాలంలో ఆకాశ దీపోత్సవం, రుద్రాభిషేకం, నీరాజన మంత్ర పుష్పం, నక్షత్ర హారతి, చతుర్వేద స్వస్తి, రాజోపచార పూజలు, పవళింపు సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణాధికారులు ఆర్. సునీత, ఎస్. సత్యనారాయణ ల ఆధ్వర్యంలో అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణు వర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ లచే నిర్వహించగా ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు శనివారం 15 వ తేదిన ఏకాదశి సందర్భంగా రామకోటి స్థూపానికి అభిషేకం చేసి, రామకోటి రాసిన పత్రాలను స్థూపంలో నిక్షిప్తం చేయబడును. తదుపరి ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగలరని కార్య నిర్వహణాధికారి ఒక ప్రకటన లో తెలిపారు

# త్యాగరాయగాన సభలో నిర్వహించిన' 'శ్రీ కృష్ణ రాయబారం" పద్యనాటక ప్రదర్శన

-ఘనవిజయం, హర్షధ్వనాలతో ప్రేక్షకులు నినాదాలు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ నారాయణ గూడ లోని త్యాగరాగాన సభ లో రాష్ట్ర స్థాయి శ్రీమిత్ర కళా నాట్య మండలి, మహబూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "శ్రీ కృష్ణ రాయబారం" పౌరాణిక నాటక ప్రదర్శన విజయవంతంగా ముగిసింది.2025 నవంబర్ 10న త్యాగరాయ గాన సభా హాల్, మెయిన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమం ప్రతీ ప్రేక్షకుడినీ మంత్రముగ్ధులను చేసింది. నాటకంలో నటన, సంగీతం, దృశ్యకళల సమన్వయం ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకున్నది. ప్రదర్శన ముగిసిన తర్వాత, ప్రేక్షకులు హర్షోద్వాహంతో 'వన్స్ మోర్' అని నినాదాలు చేస్తూ కళాకారుల ప్రతిభను ప్రశంసించారు. నిర్వాహకులు, కళాకారులు ప్రదర్శన విజయాన్ని అభిమానుల ప్రేమకు రుణపడి పేర్కొన్నారు.ఈ కార్యక్రమం పౌరాణిక నాటకానికి కొత్త ప్రాణం పోసింది, కళారంగానికి అందించిన మద్దతు గుర్తింపు పొందింది. ఈ శ్రీకృష్ణ రాయబారం పద్య నాటకంలో పాత్రలు, పాత్రధారులు ప్రధాన కార్యదర్శి, ఒకటో కృష్ణుడు వి.నారాయణ చారి ఏంఏ నంది అవార్డు గ్రహీత, రెండవ



కృష్ణుడు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పాండురంగా చారి, అర్జునుడు, ఏ ప్రభాకర్ చారి బిఏ, దుర్యోధనుడు వివి రామ్ రెడ్డి రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత, ధర్మరాజు బి కృష్ణయ్య, భీముడు కె.భక్తవత్సలం బిఏ, ధృతరాష్ట్రుడు ఎన్.నర్సింలు, ద్రోణుడు ఎస్.అశోక్ కుమార్ బిఏ, భీష్ముడు కె.ఆంజనేయులు గౌడ్, వికర్ణుడు పుండరీకం, అశ్వద్ధామ ఆచారి, ద్రౌపది అంజలీదేవి, సాకేతుడు ఎస్.తిరుపతయ్య, కర్ణుడు గాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జగదీష్, మేనేజర్ వివి రాంరెడ్డి, దుస్తులు, మేకప్ బి.వెంకటేశ్వరరావు హైదరాబాద్, సమన్వయకర్త ఏ ప్రభాకర చారి. ప్రేక్షకులు బి.నారాయణ విశ్రాంత అగ్నిమాపక శాఖ అధికారి వారి సతీమణి బి.అంజనమ్మ, మనవడు బి.నంద కుమార్, కె.చెన్నారెడ్డి విశ్రాంత ప్రభుత్వ డెయిరీ అధికారి, జి.దామోదర గుప్తా ప్రముఖ వ్యాపారవేత్త వారి సతీమణి, జి.అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడప క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి అఫ్రీన్

అవంతిపురం ధాన్యం కొనుగోలు కేంద్ర ఇంచార్జ్ కె .సైదులు లను విధుల నుండి సస్పెండ్.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ (లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) ధాన్యం సేకరణ నియమాలను ఉల్లంఘించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కాకుండా రైతుల పొలం వద్దనే కొనుగోలు చేసి నేరుగా మిల్లులకు పంపించినందుకు గాను నల్గొండ జిల్లా, మిర్యాలగూడ ,ఆలగడప క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి కుమారి అఫ్రీన్ ను, అలాగే అవంతిపురం ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి, ఆలగడప వ్యవసాయ మార్కెట్ ఇంచార్జ్ సి ఈ ఓ కే. సైదులు ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు.సన్న రకం ధ్యాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయకుండా నేరుగా మిల్లులకు పంపించినట్లు వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించి ఈ విషయంపై విచారణ నిర్వహించాలని జిల్లా సహకార అధికారిని ఆదేశించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ఈనెల 9 న అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డు దాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి పూర్తి విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసీట రికార్డులను పరిశీలించగా, అవంతిపురం -1 ధాన్యం కొనుగోలు కేంద్రానికి 14 మంది రైతులు దాన్యం తీసుకురాగా, బి .అన్నారం గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు సైదిరెడ్డి ,సుశీల్ నాయక్ లు వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని తమ పొలం నుండే నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్చార్జి కే. సైదులును కోరారని,ఇందుకు ఆలగడప క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కుమారి ఆఫ్రిన్ తో నిర్ధారణ చేసుకున్న అనంతరం అవంతిపురం కొనుగోలు కేంద్రం నుండి ఆ ఇద్దరు రైతులకు సంబంధించిన (750) బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ సీట్ ఇవ్వడం జరిగిందని, రైతుల పొలాల నుండే నేరుగా ధాన్యం కొనుగోలు చేసి మిర్యాలగూడలోని శ్రీ శివ సాయి రైస్ ఇండస్ట్రీస్ కు పంపించినట్లు తన నివేదికలో పేర్కొన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తన మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్ దింపుకోవడమే కాకుండా, దింపుకున్నట్లు అనుమతి సీట్ జారీ చేయడంతో ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయిందని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం రైతులు పండించిన ధాన్యం ముందుగా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన తర్వాత అక్కడ అన్ని అంశాలు పరిశీలించిన మీదట ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాల్సి ఉండగా, ఈ ప్రక్రియ నిబంధనలను ఉల్లంఘించి క్షేత్రస్థాయి నుండే ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ట్రక్ సీటు జారీ చేసినందుకుగాను విచారణ నివేదిక ,రికార్డుల ఆధారంగాఆళ్లగడప వ్యవసాయ విస్తరణ అధికారి అఫ్రీన్ ను,అలాగే అవంతిపురం ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్ ఇన్చార్జి కే. సైదులు ఇద్దరిని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. సస్పెన్షన్ ఉత్తర్వులు అమలులో ఉన్నంతవరకు ముందస్తు అనుమతి లేకుండా కార్య స్థానం వదిలి వెళ్ళకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం సేకరణలో ఇలాంటివి మళ్లీ చేస్తే ప్రభుత్వ సర్వీస్ నుండి తొలగించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై జిల్లా కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాదు: లోకల్ గైడ్: ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై జిల్లా కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , పౌర సరఫరాల శాఖా మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,, సీఎస్ శ్రీ రామక్రిష్ణారావు సమీక్ష చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో జరిగిన ఈ సమీక్షలో పత్తి, మొక్కజొన్న, సోయా చిక్కుడు కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలు తెలుసుకున్నారు. మొక్కజొన్న



కొనుగోలులో ఎకరాకు 18.5 క్వింటాళ్ల నుంచి 25 క్వింటాళ్ల వరకు పరిమితి పెంచడం వల్ల రైతులు సంతోషంగా ఉన్నారని జిల్లా కలెక్టర్లు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకు తెలిపారు. పత్తి కొనుగోలులో ఎల్1 ఎల్2 నిబంధనల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్లు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుకు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలనే సీసీఐ నిబంధన ఎత్తివేసి, 12 క్వింటాళ్ళు కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తుందని మంత్రి తెలిపారు. వర్షాల వల్ల రంగుమారిన సోయా చిక్కుడు కొనుగోలు చేయాలని కేంద్రానికి ప్రతిపాదన పంపినట్లు జిల్లా కలెక్టర్లకు మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంటల సేకరణకు ఈ నవంబర్ నెల కీలకమని జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు

# ఢిల్లీలో ఘోర పేలుడు - దేశవ్యాప్తంగా హై అలర్ట్



దేశ రాజధాని ఢిల్లీ(మరోసారి భయాందోళనలో మునిగిపోయింది. ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ గేట్-1 పార్కింగ్ ప్రాంతంలో జరిగిన భారీ పేలుడు తీవ్ర కలకలం రేపింది.సాయంత్రం 6.52 గంటలకు కదులుతున్న కారులో బ్లాస్ట్ జరిగి, చుట్టుపక్కల ప్రాంతమంతా క్షణాల్లో వణికిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయి, కనీసం 20 మంది గాయపడ్డారు. చాందినీ చౌక్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది 10 నిమిషాల్లో ఘటనాస్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే మంటలు తీవ్రంగా వ్యాపించాయి. కనీసం 22 వాహనాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఢిల్లీ పోలీసులు, క్లూస్ టీమ్, ప్రత్యేక దర్యాప్తు బృందం సంయుక్తంగా ఈ ఘటనపై పరిశీలన ప్రారంభించాయి. పేలుడు శక్తివంతమైన రసాయనాల కారణంగా జరిగి ఉండొచ్చని ప్రాథమిక అంచనా.

## దేశవ్యాప్తంగా హై అలర్ట్ - భద్రతా బలగాల కదలిక

ఢిల్లీ బ్లాస్ట్ తర్వాత దేశంలోని ప్రధాన నగరాలు హై అలర్ట్ స్థితిలోకి వెళ్లాయి. ముంబై, హైదరాబాద్, కోల్‌కతా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, డెహ్రాడూన్‌లలో పోలీసులు గస్తీని పెంచారు. ముఖ్యంగా ముంబైలో ప్రజా రవాణా కేంద్రాలు, రైల్వే స్టేషన్లు, మాల్స్ వద్ద అదనపు సిబ్బందిని నియమించారు. %దీూఖీ% దళాలు ఇండో-నేపాల్ సరిహద్దు వద్ద భద్రతా చర్యలను బలోపేతం చేశాయి. ప్రతి వాహనం, వ్యక్తిని నిశితంగా పరిశీలిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతాల్లో కూడా పోలీసులు గస్తీ బలగాలను పెంచారు. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## పేలుడు వెనుక కుట్ర ఉందా?

పేలుడు తీవ్రత, ప్రదేశం ఎంపికను పరిశీలిస్తే ఇది ఒక సవ్యపరచిన కుట్రగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు ఈ ఘటనను భద్రతా దృష్ట్యా అత్యంత సున్నితంగా తీసుకుంటున్నారు. దర్యాప్తు బృందాలు సీసీటీవీ ఫుటేజీలు, వాహన అవశేషాలను పరిశీలిస్తున్నాయి. 13 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ఇంత భారీ పేలుడు జరగడం ప్రజలను భయపెట్టింది. రెడ్ ఫోర్ట్ ప్రాంతం ఇప్పుడు సైనిక మరియు పోలీసు సంరక్షణలోకి వెళ్లిపోయింది. నగరమంతా టెన్షన్ వాతావరణం నెలకొంది.

## ఢిల్లీలో పేలుడు ఎక్కడ జరిగింది?

ఎర్రకోట సమీపంలోని మెట్రో స్టేషన్ గేట్-1 పార్కింగ్ ఏరియాలో పేలుడు జరిగింది.ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు?8 మంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారు.

# జైప్రకాశ్ అసోసియేట్స్ కొనుగోలు రేసులో ముందంజ అదానీ గ్రూప్..!!



జైప్రకాష్ అసోసియేట్స్ రుణ పరిష్కార ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఈ ప్రక్రియలో అగ్రస్థానంలో నిలిచింది, రెండు సంవత్సరాలలోపు రుణదాతలకు చెల్లింపులు చేస్తానని హామీ ఇచ్చింది.త్వరలో రుణదాతల కమిటీ ఈ ప్రణాళికపై ఓటు వేయనుంది. ఇది వాటాదారులకు, భారతదేశంలో రుణ పరిష్కార విధానానికి కీలక పరిణామం కానుంది.రుణ భారంతో ఉన్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ కోసం రుణదాతల కమిటీ, రాబోయే రెండు వారాల్లో ఒక పరిష్కార ప్రణాళికపై ఓటు వేయనుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ అత్యధిక స్కోరు సాధించిన బిడ్డర్‌గా అవతరించింది. ఇది కంపెనీని కొనుగోలు చేసే పోటీలో వేదాంత లిమిటెడ్‌ను అధిగమించే అవకాశం ఉంది.అదానీ ఎంటర్‌ప్రైజెస్ జైప్రకాష్ అసోసియేట్స్ పరిష్కార ప్రక్రియలో ముందంజలో ఉంది. రుణదాతలకు రెండు సంవత్సరాలలోపు చెల్లింపులు చేస్తానని అదానీ ప్రతిపాదించడం దీనికి ప్రధాన కారణం. రుణదాతల కమిటీ త్వరలో ఈ ప్రణాళికపై ఓటు వేయడానికి సిద్ధంగా ఉంది.వేదాంత ఐదేళ్ల చెల్లింపు షెడ్యూల్‌ను ప్రతిపాదించగా, అదానీ ప్రతిపాదన రెండు సంవత్సరాలలోపే రుణదాతలకు చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ తక్కువ కాలపరిమితి, కోసిసి ఉపయోగించే మూల్యాంకన మెట్రిక్స్‌లో అదానీ స్థానాన్ని బలోపేతం చేసింది.గత సెప్టెంబర్‌లో, వేదాంత సుమారు ?12,505 కోట్ల నికర ప్రస్తుత విలువ తో అత్యధిక బిడ్డర్‌గా ప్రకటించబడింది. ఆ తర్వాత, అదానీ ఎంటర్‌ప్రైజెస్, వేదాంత, దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్, జిందాల్ పవర్ లిమిటెడ్, మరియు పీఎన్‌సి ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ అనే ఐదు బిడ్డర్లు సీలు చేసిన కవరులలో పరిష్కార ప్రణాళికలను సమర్పించారు. వీటిని రుణదాతలు ఆచరణీయత, చెల్లింపు సమయాలు మరియు మొత్తం సాధ్యాసాధ్యాల ఆధారంగా అంచనా వేశారు.తాజా అంచనాలలో, అదానీ ప్రణాళిక అత్యధిక స్కోరు సాధించింది. ఆ తర్వాత దాల్మియా సిమెంట్, ఆపై వేదాంత నిలిచాయి. జైపీ గ్రూప్‌లో భాగమైన జైప్రకాష్ అసోసియేట్స్ జూన్ 3, 2024న పెద్ద రుణ చెల్లింపులలో డిఫాల్ట్ అయిన తర్వాత, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ , అలహాబాద్ బెంచ్ ద్వారా కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ లోకి స్వీకరించబడింది. సుమారు ?60,000 కోట్ల ఆర్థిక రుణదాతల క్లెయిమ్‌లు పరిష్కార నిపుణుడిచే ఆమోదించబడ్డాయి.జైప్రకాష్ అసోసియేట్స్ విస్తృతమైన ఆస్తులను కలిగి ఉంది. వాటిలో నోయిడాలోని జేపీ గ్రీన్స్, విష్‌టౌన్ వంటి ప్రధాన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులుబీ రాబోయే జెవార్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జేపీ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఉన్నాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముస్సోరీ మరియు ఆగ్రాలో ఐదు హెూటల్ ఆస్తులు, మధ్యప్రదేశ్ మరియు ఉత్తరప్రదేశ్‌లో నాలుగు సిమెంట్ ప్లాంట్లు (ప్రస్తుతం పనిచేయడం లేదు), అలాగే సున్నపురాయి మైనింగ్, విద్యుత్ మరియు మౌలిక సదుపాయాలకు సంబంధించిన అనుబంధ సంస్థలు మరియు లీజులు కూడా ఇందులో ఉన్నాయి.రుణదాతల కమిటీ రాబోయే రెండు వారాల్లో అధికారికంగా ఓటు వేయాలని భావిస్తున్నారు. ఆమోదం పొందిన తర్వాత, ఈ ప్రణాళిక - బహుశా అదానీది - అంతిమ నిర్ధారణ కోసం %చీజూ%కి పంపబడుతుంది. గృహ కొనుగోలుదారులు, విక్రేతలు మరియు రుణదాతలు ఈ ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ ఫలితం భారతదేశంలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న రుణ పరిష్కార కేసులలో ఒకదానికి స్పష్టతను ఇస్తుంది.ఈ పరిణామం రుణదాతలకు, వాటాదారులకు మరియు భారతదేశ రుణ పరిష్కార వ్యవస్థకు అనేక ప్రభావాలను చూపుతుంది. అదానీ తక్కువ చెల్లింపు షెడ్యూల్ రుణదాతలకు త్వరగా రికవరీని వాగ్దానం చేస్తుంది. ఒక బలమైన పరిష్కార ప్రణాళిక ఆమోదం నిలిచిపోయిన గృహనిర్మాణ మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను పునరుద్ధరించగలదు. ఈ కేసు పెద్ద ఎత్తున కార్పొరేట్ పరిష్కారాలకు ఒక నమూనాగా నిలుస్తుంది, పెద్ద పారిశ్రామిక బిడ్డర్లను ఆకర్షిస్తుంది.

# యూఎస్ షట్‌డౌన్‌కు తెర..

## ప్రభుత్వ నిధులపై డెమోక్రాట్‌లు, రిపబ్లికన్‌ల కీలక ఒప్పందం



అమెరికా చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన 40 రోజుల ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదలకు ముగింపు పలికే దిశగా యూఎస్ సెనేట్‌లో కీలక ఒప్పందం కుదిరింది. ఉభయపక్షాలకు చెందిన సెనేటర్ల బృందం..ప్రభుత్వాన్ని జనవరి 30వ తేదీ వరకు నిధులు సమకూర్చేందుకు వీలు కల్పించే ఒక ఒప్పందాన్ని చేసుకుంది. ఈ ఒప్పందాన్ని ఆమోదించడానికి సెనేట్ ఆదివారం రాత్రి ఓటింగ్‌కు సిద్ధమైంది.

## ఒప్పందంలో కీలక అంశాలు..

సెనేటర్లు ఆంగస్ కింగ్, జీన్ షాహీన్, మాగీ హస్సన్ సహా పలువురు రిపబ్లికన్ సెనేటర్లు సంయుక్తంగా ఈ డీల్‌ను రూపొందించారు. ఈ ప్రణాళికను ఆమోదించడానికి సెనేట్ డెమోక్రాటిక్ కాకస్‌లో తగినంత మందికి మించి సభ్యులు సిద్ధంగా ఉన్నారని ఈ విషయం తెలిసిన వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందం ద్వారా.. హౌస్ ఆమోదించిన స్టాప్‌గ్యాప్ ఫండింగ్ (తాత్కాలిక నిధుల) చర్య ముందుకు సాగనుంది. ఈ డీల్ ప్రకారం కీలకు విభాగాలకు సంబంధించిన అంటే వ్యవసాయ శాఖ, ఆహార, ఔషధ పరిపాలన వెటరన్స్ వ్యవహారాల శాఖ, సైనిక నిర్మాణ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటన్నింటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన కాలానికి పూర్తిగా నిధులు పొందుతాయి. అయితే మిగిలిన అన్ని ఫెడరల్ ఏజెన్సీలకు జనవరి 30వ తేదీ వరకు నిధులు సమకూరుతాయి.ఈ డీల్‌లో భాగంగా షట్‌డౌన్ సమయంలో ఫర్లో (నిర్బంధ సెలవు)పై వెళ్లిన ఫెడరల్ ఉద్యోగులు అందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవడం, వారికి కార్యకలాపాలు పునఃప్రారంభమైన వెంటనే వెనుకటి జీతం చెల్లించాల్సి ఉంటుంది. రాజకీయంగా ఈ ఒప్పందంలో డెమోక్రాట్‌లకు అనుకూలమైన ఒక కీలక హామీ దక్కింది. సెనేట్ మెజారిటీ నాయకుడు జాన్ థూన్.. ఈ ఏడాది చివరిలో గడువు ముగియనున్న అఫర్డబుల్ కేర్ యాక్ట్ సబ్సిడీలను పొడిగించడానికి వీలుగా డిసెంబర్‌లో డెమోక్రాట్‌లకు అనుకూలంగా ఒక బిల్లుపై ఓటు వేస్తామని హామీ ఇచ్చారు.ఈ పరిణామంపై స్పందించిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల ముగింపు దశకు చేరుకుందని సానుకూలంగా ప్రకటించారు. "షట్‌డౌన్ ముగింపుకు దగ్గరగా వస్తున్నట్లు కనిపిస్తోంది. త్వరలోనే మీకు తెలుస్తుంది" అని ఆయన వైట్‌హౌస్‌కు తిరిగి వస్తూ విలేకరులతో అన్నారు. ఈ ఓటింగ్ యూఎస్ చరిత్రలో సుదీర్ఘమైన షట్‌డౌన్‌ను పరిష్కరించడానికి తీసుకున్న అత్యంత ముఖ్యమైన అడుగుగా అంతా భావిస్తున్నారు.

# వేగంగా ‘వృద్ధ’ మేఘాలు!

## ముందుగానే ముదిమి ఛాయలు
## ఒత్తిడి, ఒబేసిటీ ప్రధాన కారణాలు
## జీవనశైలి మారకుంటే ఇబ్బందే
## ‘న్యూ సైంటిస్ట్’లో తాజా డేటా



ప్రపంచవ్యాప్తంగా వృద్ధాప్య ఛాయలు తమ సహజ గమనంతో కాకుండా, ఇంకాస్త వేగంగా కమ్ముకొస్తున్నాయని వైద్య పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడి, వేడిమి, ఊబకాయం, హృద్రోగాలు, కేన్సర్ వంటివి మనుషుల సహజమైన వయసు (బయోలాజికల్ ఏజ్) పై ప్రభావం చూపి, లేనిపోని వయోభారాన్ని మోపుతున్నాయని అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా గతంలో కంటే వేగంగా వృద్ధాప్యం తరుముకొస్తోందని తాజా అధ్యయనం వెల్లడించింది. అయితే ఈ వేగాన్ని నెమ్మదింప జేసేందుకు మార్గాలు లేకపోలేదని శాస్త్రవేత్తలు భరోసా ఇస్తున్నారు. 1965 తర్వాత జన్మించినవారు, అంతకు దశాబ్దం క్రితం జన్మించిన వారి కంటే వేగంగా వార్ధక్యానికి చేరువవుతున్నారని, ఒకప్పుడు వృద్ధులకు శాపంగా పరిణమించిన వ్యాధులు ఇప్పుడు నడి వయసుకు ముందే వచ్చి వాలిపోతున్నాయని వాషింగ్టన్ విశ్వ విద్యాలయంలో తాజాగా జరిగిన అధ్యయనం తెలిపింది.



### ఊబకాయం ఊతమిస్తోంది!

మనుషుల్లో వృద్ధాప్యం వేగవంతం అవుతున్న విషయాన్ని తొలిసారి 2016లో ఊబకాయంపై అధ్యయనం చేస్తున్న స్పెయిన్ వైద్య పరిశోధకుల బృందం గుర్తించింది. ఊబకాయ జీవ సంబంధమైన ప్రభావాలు వృద్ధాప్యాన్ని ముందే తెస్తున్నాయని పేర్కొన్నారు. ఊబకాయం వల్ల కొవ్వు కణాలు కరిగే సామర్థ్యం క్షీణించటం, జీవక్రియల్లో చురుకుదనం తగ్గటం, వాతం మూలంగా మూత్రపిండాలు, ఎముకలు, గుండె నాళాల వ్యవస్థ సహా శరీరంలోని అనేక అవయవాల పనితీరు సన్నగిల్లటం ఇందుకు కారణమని పరిశోధకులు అంటున్నారు.

### 17% ఎక్కువ వేగం

గత ఏడాది, వాషింగ్టన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు శీఘ్ర వృద్ధాప్య సంకేతాలను గమనించేందుకు యూకే బయోబ్యాంక్‌లో నిల్వ ఉన్న 1,50,000 మంది రక్త నమూనాలను విశ్లేషించారు. ఆ నమూనాలన్నీ 37 నుంచి 54 ఏళ్ల వారివి. ఆ పరిశోధనలో.. 1965 తర్వాత జన్మించిన వారిలో వృద్ధాప్య ఛాయలు 17 శాతం ఎక్కువ వేగంతో ఉన్నట్లు తేలింది. అంతేకాదు, వారిలో ముందుగానే ఊపిరితిత్తులు, జీర్ణావయవ, గర్భాశయ, పేగు క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం ఉన్నట్టు కూడా కనుగొన్నారు.

### మార్పులతో మెరుగవోచ్చు

నడి వయస్కులు వేగంగా వృద్ధాప్యానికి చేరువవుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ఊబకాయమే అంటున్నారు పరిశోధకులు. ‘వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్’ డేటా ప్రకారం 5-19 ఏళ్ల వారిలో ఊబకాయం రేట్లు 1975 - 2022 మధ్య సుమారు 1000 శాతం వరకు పెరిగాయి. జీవనశైలిలో మార్పులు చేసుకోవటం ద్వారా ఊబకాయాన్ని, వృద్ధాప్య వేగాన్ని తగ్గించుకోవచ్చని అధ్యయనవేత్తలు సూచిస్తున్నారు.

### ‘వేడికీ’ వయసు పైబడుతోంది!

ముందస్తు వార్ధక్యానికి కేవలం ఊబకాయం, ఒత్తిడి, కాలుష్యాలే కాదు.. వాతావరణ మార్పులూ దోహదపడుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో.. 56 ఏళ్లు పైబడిన 3,686 మంది వివరాలను పరిశోధకులు విశ్లేషించారు. వాతావరణంలోని అధిక ఉష్ణోగ్రతలకు గురైన వ్యక్తులు మరింత వేగంగా వృద్ధాప్యానికి చేరువవుతున్నారని, ఉష్ణోగ్రతలో ప్రతి 10 శాతం పెరుగుదల వారి వయసును 1.4 నెలలు పెంచుతోందని కనుగొన్నారు. గత ఆగస్టులో హాంకాంగ్ విశ్వవిద్యాలయంలో జరిగిన మరో అధ్యయనంలో 25,000 మంది వయోజనుల డేటా విశ్లేషించి.. అందులోనూ వేడి గాలుల ప్రభావాన్ని గుర్తించారు.

### వయోవేగాన్ని ఇలా కొలుస్తారు

ఎవరైనా ఎంత వేగంగా వృద్ధులవుతున్నారో తెలుసుకునేందుకు ‘ఎపిజెనెటిక్’ పరీక్ష చేస్తారు. దానిద్వారా ఆ వ్యక్తి డీఎన్ఏలో మార్పులను విశ్లేషించి వారి వృద్ధాప్య వేగాన్ని అంచనా వేస్తారు.

### పరిశోధన ముఖ్యాంశాలు

1965కి ముందు జన్మించిన వ్యక్తులలో.. ఇటీవలి దశాబ్దాలలో పుట్టినవారిలో కంటే నిదానంగా వృద్ధాప్యపు ఛాయలు కనిపిస్తున్నాయి. కొందరు వారి వాస్తవ వయసు కంటే 10 ఏళ్లు ఎక్కువగా లేదా 10 ఏళ్లు తక్కువగా (జీవనశైలి వల్ల) కనిపిస్తున్నారు. ఊబకాయం ఉన్నవారి జీవ గడియారాలు వేగంగా తిరుగుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, లేదా బరువు తగ్గించే మందుల ద్వారా ఊబకాయాన్ని నివారించటం ద్వారా వయసు మీద పడే వేగాన్ని తగ్గించవచ్చు. వృద్ధాప్య వేగాన్ని వ్యాయామం ద్వారా గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# సింపుల్ గా జాబ్ మారుతున్నారు!

## ఏడాదిలోనే కంపెనీని వదిలేస్తున్నారు
## వేతనమే జెన్ - జీ తరం తొలి ప్రాధాన్యత
## తర్వాతే.. పని సౌలభ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్

అసలే కుర్రకారు. వారి ఆలోచనలూ ఉడుకు రక్తంలా పరుగెడుతుంటాయి. ఉద్యోగం విషయంలోనూ అంతే. ఏళ్లకేళ్లు ఒకే కంపెనీలో ఉద్యోగం చేస్తూ కూర్చోవడానికి తాము ఒకప్పటి తరం కాదని తేల్చిచెబుతోంది జనరేషన్ -జీ. మంచి వేతనం దొరికితే ఏడాదిలోపే జంప్ చేస్తామని నిర్మొహమాటంగా కుండబద్దలు కొడుతున్నారీ తరం. విశ్వసనీయత, ఉద్యోగ స్థిరత్వం, కెరీర్ వృద్ధి.. ఇదంతా గతం. జీతం, పని సౌలభ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌ఈ అంశాలే జెన్ -జీ తరానికి ఇప్పుడు కీలకంగా మారాయని రాండ్‌స్టాడ్ ఇండియా తాజా నివేదిక చెబుతోంది. పనికి తగ్గ వేతనం జెన్ -జీ నిపుణులకు ఒక ప్రాథమిక డిమాండ్‌గా ఉన్నప్పటికీ.. ఎప్పుడు, ఎక్కడ, ఎలా పని చేయాలన్న అంశాలకూ విలువ ఇస్తున్నారని ‘ద జెన్ - జీ వర్క్‌ప్లేస్ బ్లూప్రింట్’ పేరుతో రూపొందిన ఈ నివేదిక తెలిపింది. 1997-2007 మధ్య జన్మించిన జెన్ -జీ బ్యాచ్‌లో 35 కోట్ల మందికిపైగా ఉన్నారు. భారత జనాభాలో వీరి వాటా దాదాపు 27%.




### వృద్ధిని కోరుకుంటున్నారు

అదనపు సెలవు, పదవీ విరమణ ప్రయోజనాలు వంటి సంప్రదాయ ప్రోత్సాహకాలు జెన్ జీని పెద్దగా ఆకర్షించడం లేదు. వీటికి బదులుగా అర్థవంతమైన పని, అభ్యాస అవకాశాలను ఈ తరం కోరుకుంటోంది. చాలామంది ప్రయాణ అవకాశాలు, రిమోట్ గా పని చేసే సౌకర్యాలు ఉన్న కంపెనీల్లో కొనసాగేందుకు మొగ్గు చూపుతున్నారు. తరచూ కంపెనీలు మారడం తప్పుకాదనీ, సుదీ ర్ఘ ప్రయాణంలో భాగంగా వారు వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిని మాత్రమే కోరుకుంటున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఎదగడానికి అవకాశాల కోసం చూస్తున్నందున తరచూ ఉద్యోగం మారుతున్నారని తెలిపింది.

### మారాల్సింది కంపెనీలే!

కంపెనీలు ఈ మార్పులకు అనుగుణంగా మారాలని నివేదిక సూచించింది. ఉద్యోగుల పనితీరు మెరుగుపరిచే అవకాశాలు కల్పించడం, మార్గదర్శకత్వం, వారితో మమేకం కావడం, సౌకర్యవంతమైన పని వాతావరణం వంటివి అమలు చేసే కంపెనీలు జెన్-జీ ప్రతిభను ఆకర్షించడమే కాకుండా.. దీర్ఘకాలం పాటు వీరిని తమ సంస్థల్లో ఉద్యోగులుగా నిలుపుకోగలుగుతాయని వివరించింది. అవకాశాలు బోలెడున్నాయని వారు దృఢ నిశ్చయంతో ఉన్నారని నివేదిక తెలిపింది. ఈ తరుణంలో ఉద్యోగావకాశాలు, అభివృద్ధి మార్గాలను ఈ జనరేషన్ కోసం ఎలా రూపొందించాలో కంపెనీలు పునరాలోచించుకోవాలని సూచించింది.

### బేరీజు వేసుకుని మరీ..

మెరుగైన అవకాశాలపై దృష్టి సారించినప్పటికీ తమ ఉద్యోగం / పాత్రలో తాము సమర్థులుగా భావిస్తున్నామని 81% మంది చెబుతున్నారు. 93% మిలీనియల్స్, 89% జెన్ -ఎక్స్‌తో పోలిస్తే 82% జెన్ -జీ తరం మాత్రమే తమ కంపెనీలో తమకు విలువ ఉందని భావిస్తున్నారు. 94% కంటే ఎక్కువ మంది కొత్త కంపెనీని ఎంచుకునే ముందు తమ దీర్ఘకాలిక ఆకాంక్షలకు తగ్గట్టుగా నూతన ఉద్యోగం ఉందా లేదా అని బేరీజు వేసుకుంటున్నారట. ప్రపంచవ్యాప్తంగా జెన్ -జీ తరంలో ఇలా ఆలోచించేవారి శాతం సగటు 79%.

# గుండె చెదిరే కాంతి!

## రాత్రిళ్లూ పట్టపగల్లవుతున్న నగరాలు
## ఇళ్లలోనూ లైట్లు, స్క్రీన్‌ల వెలుగులు
## కృత్రిమ కాంతులతో గుండెజబ్బులు
## అమెరికన్ హార్ట్ అసోసియేషన్ స్టడీ



స్పెషల్‌డెస్క్: రాత్రి పూట కళ్లు చెదిరే కాంతిలో ఉండటం వల్ల మెదడుపై ఒత్తిడి పెరిగి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని ‘అమెరికన్ హార్ట్ అసోసియేషన్’ (ఎ.హెచ్.ఎ.) ప్రాథమిక అధ్యయ నంలో వెల్లడైంది. కాంతి తీవ్రత మెదడుపై ఒత్తిడిని కలిగించటమే కాక, ధమనుల వాపునకూ కారణమై పలు రకాల హృద్రోగాలకు దారితీస్తున్నట్లు అధ్యయనవేత్తలు గుర్తించారు. రాత్రిపూట ఉండే కృత్రిమ కాంతిని కూడా ‘కాలు ష్యమే’ అంటున్నారు శాస్త్రవేత్తలు. అది ఎంత ఎక్కు వ ఉంటే అంత ఎక్కువ కాలుష్యం అన్నమాట. ఇలా రాత్రిపూట కృత్రిమ కాంతికి, గుండెజబ్బులకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకునేందుకు ‘అమెరికన్ హార్ట్ అసోసియేషన్’ (ఎ.హెచ్.ఎ.) పరిశోధకులు.. ప్రధానంగా మెదడు స్కాన్‌లను పరిశీలించారు. వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం వంటి పర్యా వరణ కారకాల ఒత్తిడి మన నరాలు, రక్తనాళాలను ప్రభావితం చేయటం ద్వారా గుండె జబ్బులకు దారితీస్తాయన్నది తెలిసిందే. అయితే ఇప్పుడు తీవ్రస్థాయి కాంతి కాలుష్యం కూడా అందుకు ఏ మాత్రం తీసిపోలేదని ఎ.హెచ్.ఎ. గుర్తించింది.

### గుండెపోటు అవకాశాలు ఎక్కువ

రాత్రిపూట అధిక స్థాయి కృత్రిమ కాంతికి గురవు తున్న వ్యక్తుల మెదడుపై ఒత్తిడి ఎక్కువగా ఉంటోంది. అది రక్తనాళాల వాపునకు కారణం అవుతోంది. మెదడు ఒత్తిడిని గ్రహించినప్పుడు అది రోగ నిరోధక ప్రతిస్పందనను ప్రేరేపించటం వల్ల రక్తనాళాల్లో వాపు మొదలౌతోంది. క్రమేణా ఈ వాపు... ధమనులు గట్టి పడటానికి దోహ దం చేసి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతోంది. రాత్రిపూట ఎక్కువగా కాంతి అధికంగా పడిన వారిలో గుండెపోటు వచ్చే అవకాశం 47 శాతం ఎక్కువగా ఉంది. కృత్రిమ కాంతి ప్రభావం.. నిద్రించే వ్యవధి, శారీరక శ్రమ, సామాజిక ఆర్థిక స్థితిగతులు, పొరుగింటి చప్పుళ్ల వంటి అంశాలతో సంబంధం లేకుండా అందరిపైనా ఒకేలా ఉంటోంది. శరీరంపై కృత్రిమ కాంతి ఎక్కువగా పడటం వల్ల దేహధర్మాల సహజత్వానికి అంతరాయం ఏర్పడు తోంది. ఫలితంగా జీర్ణక్రియ మందగిస్తోంది. హార్మోన్ల సమతౌల్యం దెబ్బతింటోంది. తద్వారా అధిక రక్త పోటు, ఊబకాయం, మధుమేహం మొదలౌతున్నాయి. మెదడులో నాళాలు చిట్లటమూ జరుగుతోంది.

### ఇలా తగ్గించుకోవచ్చు

ఇండోర్ లైట్‌లను మసకబార్చటం, వెలుతురును తగ్గించే బ్లాక్ అవుట్ కర్టెన్‌లను ఉపయోగించటం, నిద్రకు ఉపక్రమించే ముందు స్క్రీన్ వర్క్ (స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ వంటివి) ఆపేయటం వంటివి మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తాయి.

### 35 శాతం అధికం

అమెరికా, యూకే వంటి దేశాల్లో జరిగిన పలు అధ్యయనాల ప్రకారం.. 5 ఏళ్ల పాటు రాత్రిపూట అధిక కృత్రిమ కాంతి ప్రభావం వల్ల హృద్రోగాల ప్రమాదం దాదాపు 35% వరకు ఎక్కువగా ఉందని తేలింది. గుండెకు ఆక్సిజన్, రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు సంకోచించే అవకాశాలూ (కరొనరీ ఆర్టెరీ డిసీజ్ సీఏడీ) ఎక్కువగా ఉన్నాయట.

# గూగుల్ ప్లే స్టోర్‌లో హానికర యాప్స్!

- ఇన్‌స్టాల్ చేసుకున్న కోట్లాది మంది యూజర్స్
- భారత్ లక్ష్యంగా సైబర్ నేరగాళ్ల మొబైల్ దాడులు
- ప్రపంచంలో పెరుగుతున్న ఆండ్రాయిడ్ మాల్వేర్
- వెల్లడించిన స్కేలర్ థ్రెట్‌ల్యాబ్జ్ తాజా నివేదిక




స్పెషల్ డెస్క్: టెలికం కంపెనీల దూకుడుతో దేశంలో ఇంటర్నెట్ సేవలు పల్లెలకూ చేరాయి. ఇంకేముంది టెక్నా లజీ వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. ఇదే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధమైంది. హానికరమైన సాఫ్ట్‌వేర్లతో మొబైల్, కంప్యూటర్లలోకి చొరబడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆండ్రాయిడ్ మాల్‌వేర్ పెరుగుతోంది. ఈ ముప్పు ఒక్క భారత్‌కే కాదు.. అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాకు సైతం ఇది తలనొప్పిగా పరిణమించింది.

### 239 మాల్‌వేర్ యాప్స్..

క్లౌడ్ సెక్యూరిటీ కంపెనీ స్కేలర్ థ్రెట్‌ల్యాబ్జ్ 2025 మొబైల్, ఐఓటీ, ఓటీ థ్రెట్ నివేదిక ప్రకారం 2024 జూన్ నుంచి 2025 మే మధ్య గూగుల్ ప్లే స్టోర్‌లో 239 హానికరమైన అప్లికేషన్లు (మాల్‌వేర్) వచ్చి చేరాయి. అంతర్జాతీయంగా మొత్తం 4.2 కోట్ల మంది వాటిని ఇన్‌స్టాల్ చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ఆండ్రాయిడ్ మాల్‌వేర్ దాడులు గతేడాదితో పోలిస్తే 67 శాతం పెరిగాయి. అయితే స్మార్ట్‌ఫోన్లపై దాడులకు సైబర్ నేరగాళ్లు ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌ను ఎంచుకున్నారని నివేదిక వెల్లడించింది.

### ఏమిటీ మాల్‌వేర్?

మాల్‌వేర్ అనేది హానికరమైన సాఫ్ట్‌వేర్. ఇది కంప్యూటర్ సిస్టమ్స్‌కు హాని, డేటాను దొంగిలించేందుకు.. అనధికారికంగా మొబైల్, కంప్యూటర్‌లోకి చొరబడేందుకు సైబర్ నేరస్తులు రూపొందించిన ఒక ప్రోగ్రామ్. ఇది కంప్యూటర్ పనితీరులో అంతరాయంతోపాటు ఇతర నష్టాన్ని కలిగిస్తుంది.

### మొబైల్ చెల్లింపులు లక్ష్యంగా..

గూగుల్ ప్లే స్టోర్ ప్లాట్‌ఫామ్‌లో ఉత్పాదకత, ఆటోమేషన్, టాస్క్, డేటా మేనేజ్‌మెంట్, కస్టమైజేషన్ వంటి హైబ్రిడ్, వర్క్‌ఫ్లో యాప్స్ కోసం వెతుకుతున్న వినియోగదారులే లక్ష్యంగా మాల్‌వేర్ దాడులు జరిగాయని నివేదిక వెల్లడించింది. టూల్స్ విభాగంలో చేరిన ఈ హానికరమైన యాప్స్ వినియోగదారులను ఎక్కువగా తప్పుదోవ పట్టిస్తున్నాయని వివరించింది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ పేమెంట్ల జోరు కొనసాగుతుండటంతో కార్డు-కేంద్రీకృత మోసాలకు బదులుగా సైబర్ నేరగాళ్లు మొబైల్ చెల్లింపులను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపింది. యూజర్ల కార్యకలాపాలను రహస్యంగా పర్యవేక్షించి సమాచారాన్ని దొంగిలించే స్పైవేర్, ఆర్థిక మోసాల కోసం ఉపయోగించే బ్యాంకింగ్ మాల్‌వేర్ పెరగడం వల్లే ఆండ్రాయిడ్ మాల్‌వేర్ దాడులు అధికమయ్యాయని నివేదిక వివరించింది.

### మూడు ప్రధాన ప్రాంతాల్లో..

ప్రపంచవ్యాప్తంగా మొబైల్ బెదిరింపులు మూడు ప్రధాన ప్రాంతాల్లో అధికంగా కేంద్రీకృతమై ఉన్నాయని నివేదిక వివరించింది. ఇందులో 26% వాటాతో అత్యధిక కార్యకలాపాలు భారత్‌లో జరుగుతున్నాయి. అంతక్రితం సంవత్సరంతో పోలిస్తే మొబైల్ బెదిరింపు దాడులు భారత్‌లో 38% ఎక్కువయ్యాయి. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) దాడులకు అమెరికా కేంద్రంగా ఉంది. ఐఓటీ ఆధారిత మాల్‌వేర్ కార్యకలాపాల్లో అమెరికా ఏకంగా 54% వాటా కలిగి ఉంది. 15% వాటాతో ఆ తర్వాతి స్థానంలో హాంకాంగ్ నిలిచింది.

### గిట్టుబాటయ్యే రంగాలపై..

గరిష్ట ప్రభావాన్ని అంటే అధిక ఆదాయం వచ్చే రంగాల వైపు దాడులు చేసేందుకే సైబర్ నేరస్తులు మొగ్గుచూపుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇంధన రంగంలో దాడులు ఏకంగా 387% పెరిగాయి. ఇది కీలక మౌలిక సదుపాయాలకు పెరుగుతున్న ముప్పును సూచిస్తోందని నివేదిక వివరించింది. తయారీ, రవాణా రంగాలు ఐఓటీ మాల్‌వేర్ విభాగంలో అత్యంత తరచుగా సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా పెట్టుకున్న విభాగాలుగా ఉన్నాయి. మొత్తం ఐఓటీ మాల్‌వేర్ సంఘటనల్లో 40% కంటే ఎక్కువ వాటాను ఈ రెండు విభాగాలు కలిగి ఉన్నాయి.

ఆండ్రాయిడ్ వాయిడ్ మాల్‌వేర్ 16 లక్షల ఆండ్రాయిడ్ ఆధారిత టీవీ బాక్స్‌లకు సోకింది. ప్రధానంగా భారత్, బ్రెజిల్ దీని బారినపడ్డాయి. రిమోట్ యాక్సెస్ ట్రోజన్ (ఆర్ఏటీ), ఎక్స్‌నోటీస్ మాల్వేర్స్ చమురు, సహజవాయువు పరిశ్రమలో ఉద్యోగార్థులను లక్ష్యంగా చేసుకున్నాయి.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY
EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\